TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక




ఆదివారం జనవరి 18, 2026 | సంపుటి :01 | సంచిక :04 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# పట్టాలెక్కిన తొలి వందేభారత్ స్లీపర్ రైలు..

## జెండా ఊపిన ప్రధాని మోదీ



●ప్రారంభం: పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ అధునాతన రైలును జెండా ఊపి ప్రారంభించారు.

●మార్గం: ఈ రైలు హౌవ్‌డా (పశ్చిమ బెంగాల్) - గువాహటి/కామాఖ్య (అస్సాం) మధ్య నడవనుంది.

●గరిష్ఠ వేగం: ఇది గంటకు 180 కి.మీ. వేగంతో ప్రయాణించగలదు.

●స్థిరత్వం: రైలు గరిష్ఠ వేగంతో వెళ్తున్నప్పుడు కూడా లోపల ఉంచిన గ్లాసులోని నీళ్లు ఏమాత్రం తొణకవు.

కోచ్‌లు: ఈ రైలులో మొత్తం 16 కోచ్‌లు ఉన్నాయి.

భారత్‌లో తొలి వందేభారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో జరిగిన కార్యక్రమంలో ఈ అధునాతన రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు స్లీపర్ రైల్లో ప్రయాణించే విద్యార్థులతో మోదీ ముచ్చటించారు. రైలు లోపలికి వెళ్లి అందులోని సౌకర్యాలను ప్రధాని పరిశీలించారు. పశ్చిమ బెంగాల్‌లోని హౌవ్‌డా- అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య ఈ రైలు రాకపోకలు సాగించనుంది.వందేభారత్ స్లీపర్ రైలు గంటకు 180 కి.మీ. గరిష్ఠ వేగాన్ని సాధించగలిగింది. రైల్వే భద్రత కమిషనర్ (సీఆర్ఎస్) సమక్షంలో కోటా (రాజస్థాన్) నుంచి నాగ్దా (మధ్యప్రదేశ్) మధ్య తుది పరీక్షలు నిర్వహించగా రైలు ఈ వేగాన్ని చేరుకుంది. గాజు గ్లాసుల్లో నీళ్లు నింపి ఒకదానిపై ఒకటిగా ఈ రైలింజిన్‌లో ఉంచినా.. రైలు గరిష్ఠ వేగాన్ని చేరుకున్నప్పుడు కూడా ఏమాత్రం నీళ్లు తొణకకపోవడాన్ని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గతంలో సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. వందే భారత్ స్లీపర్ రైలు.. ఈ ఫీచర్లు తెలుసా? ఈ రైల్లో 16 కోచ్‌లు ఉన్నాయి. వీటిలో ఆకర్షణీయమైన (ఏసీ) స్లీపర్ బెర్తులు, అధునాతన సస్పెన్షన్ వ్యవస్థ, నిప్పును గుర్తించే వ్యవస్థలు, సీసీటీవీ నిఘా వంటివి ఉంటాయి. విమానంలో ప్రయాణించిన అనుభూతిని కలిగించేలా ఇందులో సౌకర్యాలను ఏర్పాటుచేశారు. ఇందులో కనీస ఛార్జి రూ.960 నుంచి ప్రారంభమవుతుంది. ఆర్ఏసీ, వెయిటింగ్ లిస్ట్ వంటి వాటిని ఇందులో అనుమతించరు.

# రిపబ్లిక్ డే అలర్ట్..

## ఉగ్ర ముప్పుపై నిఘా వర్గాల హెచ్చరికలు



ఢిల్లీ: ఈ ఏడాది గణతంత్ర వేడుకలను లక్ష్యంగా చేసుకొని ఢిల్లీలో దాడులకు ఉగ్ర సంస్థలు ప్రణాళికలు రచిస్తున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ఖలిస్థానీ, బంగ్లాదేశ్ కేంద్రంగా ఉన్న ఉగ్ర సంస్థలు రిపబ్లిక్ డే రోజున ఢిల్లీ సహా దేశంలోని ప్రముఖ నగరాల్లో దాడులకు ప్రయత్నించవచ్చని తెలిపాయి . పేజి 2లో

### బెంగాల్‌కు చొరబాట్లే

## అసలు సవాల్




ప్రజల ఆకాంక్షలను తీర్చడంలో మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం విఫలమైందని, బెంగాల్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ప్రధాని మోదీ అన్నారు. పశ్చిమబెంగాల్ పర్యటనలో భాగంగా ప్రధాని మాట్లాడుతూ.. పేజి 2లో

## ‘లక్కీడ్రా’

### పేరుతో మోసాలు..

### ఇన్‌ఫ్లూయెన్సర్లకు సజ్జనార్ వార్నింగ్




2లో

## కర్నాటక మాజీమంత్రి ఖండ్రే మృతి

### సంతాపం తెలియ చేసిన డిప్యూటి సిఎం పవన్



కర్ణాటక మాజీ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు డాక్టర్ భీమన్న ఖండ్రే మృతి పట్ల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంతాపం తెలిపారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. పేజి 2లో

## బీఆర్ఎస్ ర్యాలీ.. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వద్ద ఉద్రిక్తత



2లో

హైదరాబాద్: సికింద్రాబాద్ కార్పొరేషన్ కోసం బీఆర్ఎస్ పోరు బాట పట్టింది. సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ..

# మారీచ, సుబాహులు ఏ రూపంలో వచ్చినా..

# ప్రజలు తరిమి కొడతారు: రేవంత్‌రెడ్డి

మహబూబ్‌నగర్: దేశంలో ఏ ప్రాజెక్టు కట్టినా.. వాటిలో పాలమూరు బిడ్డల శ్రమ ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.1,284 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు.“దేశంలోనే అత్యంత వెనుకబడిన మండలం ఈ జిల్లాలోని గట్టు మండలం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం పదేళ్లపాటు పాలమూరు జిల్లా ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది. కేసీఆర్ పదేళ్లపాటు పాలమూరు జిల్లాకు ఒక్క ప్రాజెక్ట కూడా తీసుకురాలేదు. పాలమరు-రంగారెడ్డి ప్రాజెక్టును 2013లో అప్పటి కాంగ్రెస్ నేతలు సాధించారు. ప్రాజెక్టు పేరు మీద రూ.23 కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించారు కానీ, ప్రాజెక్టు పూర్తి చేయలేదు. ఉద్దండాపూర్ జలాశయం భూ నిర్వాసితులకు నిధులు చెల్లించలేదు.

పేజి 2లో



## జీవితంలో సంగారెడ్డిలో పోటీ చేయను..

# ఇదే నా శపథం: జగ్గారెడ్డి

●పోటీ చేయను: తన జీవితంలో ఇకపై ఎన్నడూ సంగారెడ్డి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయనని జగ్గారెడ్డి శపథం చేశారు.

●రాహుల్ గాంధీ పట్ల ఆవేదన: రాహుల్ గాంధీ స్వయంగా వచ్చి తనను గెలిపించాలని కోరినా, ఇక్కడి ప్రజలు తనను ఓడించడం వల్ల రాహుల్‌ను ఇన్సల్ట్ చేసినట్లు భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

●ఓటమికి కారణం: తన ఓటమికి పేద ప్రజలు కారణం కాదని.. ఇక్కడి మేధావులు, పెద్దలే తనను ఓడించారని ఆయన వ్యాఖ్యానించారు.



సంగారెడ్డి: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని సంగారెడ్డికి పిలిచి ఇన్సల్ట్ చేశానేమోనని తాను ఫీల్ అయ్యానని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. తన కోసం రాహుల్ గాంధీ సంగారెడ్డికి వచ్చి.. తనను గెలిపించాలని ప్రచారం చేస్తే ఇక్కడి ప్రజలు ఓడించారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే సంగారెడ్డిలో తాను ఎమ్మెల్యేగా జీవితంలో పోటీ చేయనని శపథం చేశారు. ఇళ్ల జాగా లేని పేదలతో సంగారెడ్డిలోని గంజి మైదానంలో టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ తన భుజంపై చేయి వేసి జగ్గారెడ్డిని గెలిపించాలని అడిగితే.. ఇక్కడి ప్రజలు ఓడించారని ఆవేదన వ్యక్తం చేశారు.

పేజి 2లో

## అమరావతిలో పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహం: దూండి రాకేష్

●భారీ విగ్రహం: అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు.

●ప్రతీక: ఆయన ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం చేసిన 58 రోజుల నిరాహార దీక్షకు గుర్తుగా విగ్రహం ఎత్తును 58 అడుగులుగా నిర్ణయించారు.

●ముహూర్తం: ఈ విగ్రహాన్ని మార్చి 16న ఆవిష్కరించనున్నట్లు దూండి రాకేష్ తెలిపారు.



2లో

## జంట నగరాల అస్తిత్వం దెబ్బతీస్తే ఉపేక్షించం: కేటీఆర్



హైదరాబాద్: సికింద్రాబాద్ కార్పొరేషన్ కోసం బీఆర్ఎస్ ర్యాలీకి సిద్ధమైంది. సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ.. మాజీ మంత్రి తలసాని ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఎంజీ రోడ్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు భారీ శాంతి ర్యాలీకి నేతలు బయలుదేరారు. అయితే.. తమను పోలీసులు అడ్డుకున్నారని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.“జంట నగరాల అస్తిత్వం దెబ్బతీస్తే ఉపేక్షించం. ప్రజలకు నిరసన హక్కు లేకుండా చేశారు. ప్రజల దీవెనలతో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. తుగ్లక్ పనులు చేస్తోంది” అని కేటీఆర్ అన్నారు.కోర్టు నుంచి అనుమతి తీసుకుని మళ్లీ ర్యాలీ నిర్వహిస్తామని ఆ పార్టీ నేత తలసాని అన్నారు. తాము నిర్వహిస్తున్నది శాంతియుతమైన ర్యాలీ అని.. అందరినీ ఆహ్వానించినట్లు తెలిపారు. ర్యాలీని అడ్డుకోవడం ప్రభుత్వానికి మంచిది కాదని మండిపడ్డారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం జనవరి 18, 2026

# సంపాదకీయం

## మోదీ భారత్‌లో కొత్త మిథ్యవాదం

సంక్రాంతి పండుగ జరుపుకున్న ఆనందోత్సాహాలలో ఉండివుంటారు కదూ, శుభవార్తలే నివేదిస్తాను. ఎందుకంటే అవే వెల్లువెత్తుతున్నాయి మరి. రిటైల్ ద్రవ్యోల్బణం (వినియోగ వస్తువుల ధరల సూచీ ద్రవ్యోల్బణం అని కూడా అంటారు) 1.33 శాతం; 2025--26 ఆర్థిక సంవత్సరానికి స్థూల దేశీయోత్పత్తి పెరుగుదల రేటు 7.4 శాతంగా అంచనా వేశారు. భేష్. మరొక భేష్‌ను కూడా మనం జోడించి తీరాలని నేను భావిస్తున్నాను. ఎందుకు? మన సువిశాల భారతదేశంలో ఎక్కడా నిరుద్యోగమనేది లేదు. కనీసం మనకు కలవరపాటు కలిగించే లేదా కలవరం చెంది తీరాల్సిన తరహా నిరుద్యోగం లేనేలేదు!

ఉద్యోగాలు కోరుకునేవారే లేరు! సహేతుకమైన కారణాలతోనే నేను ఈ మాట అంటున్నాను. ప్రభుత్వంలోను, ప్రభుత్వ అనుబంధ సంస్థలలోను వేలాది ఉద్యోగ ఖాళీలు ఉన్నాయి. అయినా వాటిని కోరుకునేవారు లేరు. అవి ఎంతకూ భర్తీ కావడం లేదు. మంచి వేతనం (8వ వేతన సంఘం ఇంకా పెంచుతుంది), కరువు భత్యం, వార్షిక వేతన పెంపుదలలు, ప్రమోషన్లు, ఉద్యోగ భద్రత, వైద్య సదుపాయాలు, హెచ్‌ఆర్‌ఏ, ప్రయాణ రాయితీలు, వేతన లబ్ధితో సెలవులు, అడ్వాన్స్‌లు, రుణ సదుపాయాలు, యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ -- సుఖవంతమైన జీవితానికి ఇంతకు మించిన భరోసా ఏముంటుంది? అయినా యువతీయువకులు ఈ ఉద్యోగాలను తీసుకోవడానికి ముందుకు రావడం లేదు. ఉద్యోగ ఆరాటం లేని తరం కాబోలు ఇది. ప్రభుత్వం వేలాది ఉద్యోగాలను మంజూరు చేసింది. అయినా అవి ఖాళీగానే ఉంటున్నాయి. ఈ అసాధారణ పరిస్థితిని చూస్తుంటే మీకేమనిపిస్తుంది? నిరుద్యోగం లేదని, ఉద్యోగాలకు అరాటడుతున్నవారు లేరనే కాదూ?విద్యా మంత్రిత్వశాఖ సమాచారం ప్రకారం ఏప్రిల్ 1, 2024 నాటికి కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో మంజూరు అయిన, ఖాళీగా ఉన్న ఉద్యోగాల లెక్కలు ఇలా ఉన్నాయి: బోధనా సిబ్బంది-- మంజూరు అయినవి 18,940 కాగా ఖాళీగా ఉన్నవి/ భర్తీ కానివి 5,060; బోధనేతర సిబ్బంది ఉద్యోగాలు: మంజూరు అయినవి 35,640 కాగా ఖాళీగా ఉన్నవి, భర్తీ కానివి 16,719. మరింత స్పష్టంగా చెప్పాలంటే కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో 27శాతం అధ్యాపక ఉద్యోగాలు, 47శాతం బోధనేతర సిబ్బంది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. జూన్ 2025 నాటికి కేవీఎస్ (కేంద్రీయ విద్యా సంగథన్)లో 7,765 బోధనా సిబ్బంది పోస్టులు, ఎన్‌వీఎస్ (నవోదయ విద్యాసమితి)లో 4,323 ఉపాధ్యాయ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. అయినప్పటికీ విద్యారంగం ప్రవర్ధమానమవుతోందని ప్రభుత్వం నిశ్చిత స్వరంతో చెప్పుతోంది.

విద్యారంగంలోనే కాదు, ఇతర రంగాలలోనూ ఉద్యోగ ఖాళీలు పుష్కలంగా ఉన్నాయి. కేంద్ర సాయుధ పోలీసు దళాలు (సీఏపీఎఫ్)లో 25,487 కానిస్టేబుల్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. రాజస్థాన్‌లో ఎల్‌డీసీ/క్లర్క్ కేడర్--2 లో 10,664 ఉద్యోగ ఖాళీలు ఉన్నాయి. బిహార్‌లో 12,199 ఖాళీలు ఉన్నాయి. యూపీలో 60,244 కానిస్టేబుల్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. తమిళనాడులో 2,255 స్టాఫ్ నర్సు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నర్సింగ్ ఉద్యోగాలు ఆశించేవారు పాఠశాల విద్య పూర్తి చేసిన లేదా పట్టభద్రులు అయిన దిగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారయి ఉండడం కద్దు. దేశవ్యాప్తంగా 21 ఏఐఐఎమ్ఎస్ (ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ మెడికల్ సైన్సెస్)లో 3,485 మంది అధ్యాపక పోస్టులు ఉండగా 1,731 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఒడిషాలోని కేంద్రపారా జిల్లాలో 1,087 డాక్టర్లు, పారా మెడిక్స్ ఉండగా 805 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మన సమాజంలో బ్యాంకు ఉద్యోగాలు ప్రతిష్ఠాత్మకమైనవిగా ఉన్నాయి. వాటి వేతనభత్యాలే అందుకొక కారణం. 12 ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఉద్యోగాల పరిస్థితి ఇలా ఉంది: ఆఫీసర్లు 4,20,599; క్లర్కులు--2,43,817; సబ్ స్టాఫ్--84,092. ఉద్యోగ ఖాళీలు: ఆఫీసర్లు 17,500; క్లర్కులు 12,861; సబ్ స్టాఫ్ 2,206. కలత చెందవద్దు. ఆంతరంగిక భద్రత, ఆరోగ్య భద్రత, బ్యాంకింగ్ రంగాలలో అంతా సవ్యంగా ఉంది. నిర్దిష్ట విద్య, ఉద్యోగ నైపుణ్యాలు ఉన్న యువతను అగ్రశ్రేణి కంపెనీలతో అనుసంధానించేందుకు ప్రభుత్వ మద్దతు ఉన్న కార్యక్రమం ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ అక్టోబర్ 2024లో ప్రారంభించారు. కంపెనీలకు రెండు విడతలుగా చేసిన 1,65,000 ప్రతిపాదనలలో 20 శాతం మాత్రమే ఆమోదం పొందాయని డిసెంబర్ 2, 2025న ఒక జాతీయ దినపత్రిక వెల్లడించింది. వీరిలో ఐదోవంతు మంది ఇంటర్న్‌షిప్ పూర్తికాకముందే వెళ్లిపోయారని కూడా ఆ పత్రిక పేర్కొంది.

అభివృద్ధి చెందుతున్న భారత్‌లో నిరుద్యోగం ఒక సమస్య కాదని విశ్వసిస్తున్నవారు ఈ వ్యాసాన్ని ఇంతటితో చదవడం ఆపివేయవచ్చు. నిరుద్యోగం ఒక తీవ్ర సమస్యగా ఉందని భావిస్తున్నవారు వ్యాసాన్ని పూర్తిగా చదవండి. సత్యాన్ని ఒప్పుకోవాలి. ప్రభుత్వ వ్యవస్థల్లో ఉద్యోగ ఖాళీలు పెద్ద సంఖ్యలో ఉండడం, అవి భర్తీ కాకపోవడం అనేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ పాలన లోనే కాదు, అంతకు ముందు నుంచీ ఉన్నది. దశాబ్దాలుగా ఉన్నది అనేది ఒక చేదు సత్యం. అయితే బీజేపీ పాలనలో సంభవించిన రెండు సంఘటనలతో ఆ పరిస్థితి మరింతగా పెచ్చరిల్లింది.గతం పాపంలా వెంటాడుతోంది సుమా! ఆ రెండు సంఘటనల్లో మొదటిది నల్లధనంపై పోరాటం లేదా నోట్ల రద్దు (డీమానిటైజేషన్). ఇది మానవ తప్పిదమే. స్వయంగా చేసుకున్న తీవ్రగాయమిది. గతంలో నేను వ్యాఖ్యానించినట్టుగా ఈ నోట్ల రద్దు (డీమానిటైజేషన్) కచ్చితమైన అర్థంలో నోట్ల రద్దు కాదు. ఎందుకని? మోదీ సర్కార్ చేసిన నోట్ల రద్దులో ఏ కరెన్సీ నోట్లను చెల్లనివిగా చేయలేదు. అంటే రద్దు చేయలేదు. కరెన్సీ నోట్ల చెలామణి వ్యవస్థ నుంచి వాటిని తీసివేయనూ లేదు. 'పాతనోట్లను తీసుకుని కొత్త నోట్లు ఇచ్చేందుకు' ప్రతిపాదించిన పథకమది. చెలామణిలో ఉన్న కరెన్సీ మొత్తం విలువను పాత స్థాయికి పునరుద్ధరించిన పథకమది. నిజానికి పునరుద్ధరింపబడిన కరెన్సీ విలువ పాత స్థాయికి మించి ఉన్నది. నవంబర్ 4, 2016న చెలామణిలో ఉన్న కరెన్సీ మొత్తం విలువ రూ.17.97 లక్షల కోట్లు కాగా, డిసెంబర్ 2025 తుది రోజుల నాటికి చెలామణిలో ఉన్న కరెన్సీ మొత్తం విలువ రూ.39.24 లక్షల కోట్లు. అందుకు రెట్టింపు కంటే చాలా అధికంగా ఉన్నది. నోట్ల రద్దుతో వాటిల్లిన మహా దుష్ఫలితం వేలాది చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమల మూసివేత. లక్షలాది ఉద్యోగాలు ధ్వంసమయ్యాయి. ఈ వాస్తవాన్ని మోదీ ప్రభుత్వం ఈనాటికీ అంగీకరించడం లేదు అఖిల భారత వ్యాపార మండలి వెల్లడించిన వివరాల ప్రకారం 2016లో 6,25,00,000 చిన్న వ్యాపార సంస్థలు ఉండేవి. వాటిలో 48శాతం గత దశాబ్దంలో మూతపడ్డాయి.

## జీవితంలో సంగారెడ్డిలో పోటీ చేయను..
## ఇదే నా శపథం: జగ్గారెడ్డి

మొదటి పేజీ తరువాయి
తన జీవితంలో ఇది మరిచిపోలేనిదని అన్నారు. తన ఓటమికి కారణం పేద ప్రజలు కాదని.. ఇక్కడి మేధావులు.. పెద్దలు అని పేర్కొన్నారు. సంగారెడ్డిలో తన భార్య నిర్మల పోటీ చేసినా.. తాను ప్రచారానికి కూడా రానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లి ప్రచారం చేస్తా కానీ.. సంగారెడ్డిలో మాత్రం చేయనని తేల్చి చెప్పారు.

## అమరావతిలో పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహం: డూండి రాకేష్

మొదటి పేజీ తరువాయి
అమరావతి: ఈనెల 20న కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్ కోరారు. జీవో నంబర్ 15తో అమ్మవారి ఆత్మార్పణ కార్యక్రమం ప్రభుత్వ అధికారిక కార్యక్రమమైందని తెలిపారు. వైకాపా హయాంలో దేవాదాయశాఖ మంత్రిగా పనిచేసిన వెల్లంపల్లి.. వైశ్యులకు, కన్యకాపరమేశ్వరి ఆలయాలకు చేసిందేమీ లేదని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో 20న అధికారిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పొట్టిశ్రీరాములు 58 రోజుల దీక్షకు ప్రతీకగా మార్చి 16న అమరావతిలో 58 అడుగుల విగ్రహావిష్కరణ చేయనున్నట్లు డూండి రాకేష్ వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు పెద్దపీట వేస్తోందన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండను .. వాసవీ పెనుగొండగా పేరుమార్పు చేయడం ఆనందదాయకమన్నారు.

## బీఆర్ఎస్ ర్యాలీ.. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వద్ద ఉద్రిక్తత

మొదటి పేజీ తరువాయి
మాజీ మంత్రి తలసాని ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఎంజీ రోడ్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు భారీ శాంతి ర్యాలీకి పిలుపునిచ్చారు. అయితే.. ఈ ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు తెలిపారు.
సికింద్రాబాద్ జిల్లా సాధన సమితి పేరుతో ర్యాలీకి అనుమతి అడిగారని.. అయితే నగరంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. ఈ కారణంతో ర్యాలీకి అనుమతి ఇవ్వలేదని చెప్పారు. ర్యాలీలో పాల్గొనేందుకు వస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. భారీ సంఖ్యలో పోలీసులు, ప్రత్యేక బృందాలను మోహరించారు.

## మారీచ, సుబాహులు ఏ రూపంలో వచ్చినా.. ప్రజలు తరిమి కొడతారు: రేవంత్‌రెడ్డి

సంగంబండ వద్ద బండ పగుల గొట్టేందుకు కేసీఆర్ పదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.
నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారు. గతంలో పాలమూరు జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. జిల్లాలోని ప్రాజెక్టుల గురించి అడగలేదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చ పెడితే సభకు రాకుండా పారిపోయారు. భాజపా ఎంపీలు రాష్ట్రానికి ఐఐఎం సాధిస్తే.. పాలమూరు జిల్లాలోనే భూమి ఇచ్చే బాధ్యత నాది. పాలమూరు జిల్లాను వెనకబడిన జిల్లాగా ఇంకా ఎన్నాళ్లు చూపించాలి? పదేళ్లలో రూ.1.80లక్షల కోట్లు ఖర్చు చేశారు కానీ.. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటి పూర్తి చేశారు.. అది మూడేళ్లకే కుప్పకూలింది. పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే బాధ్యత నాది. ఇవాళ రాష్ట్రంలో 3.50 కోట్ల మంది పేదలకు రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇస్తున్నాం. గతంలో పదేళ్ల పాటు పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది. మారీచ, సుబాహులు ఏ రూపంలో వచ్చినా ఈ సారి ప్రజలు తరిమి కొడతారు" అని సీఎం అన్నారు.

## 19న ఏప్రిల్ నెల శ్రీవారి ఆర్జిత సేవల టికెట్ల విడుదల



తిరుమల: భక్తుల సౌకర్యార్థం 2026 ఏప్రిల్ నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవలు (సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) టికెట్లను ఈ నెల 19న ఉదయం 10 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఎలక్ట్రానిక్ లక్కీడిప్ రిజిస్ట్రేషన్ కోసం ఈ నెల 21న ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ-టికెట్లు పొందిన వారు జనవరి 21 నుంచి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లిస్తే.. టికెట్లు మంజూరవుతాయి. 22న ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవా, సాలకట్ల తెప్పోత్సవాలు, సాలకట్ల వసంతోత్సవాల టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను మధ్యాహ్నం 3 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను విడుదల చేయనున్నారు. ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శన టికెట్ల కోటా, మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. 24న ఉదయం 10 గంటలకు ప్రత్యేక ప్రవేశదర్శనం రూ.300 టికెట్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. అదే రోజు.. మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలో అద్దె గదుల బుకింగ్ కోటాను విడుదల చేస్తారు. మార్చి నెలకు సంబంధించిన శ్రీవారి సేవ, పరకామణి సేవ కోటాను ఈనెల 27న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు. భక్తులు https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్‌లో మాత్రమే టికెట్లు బుక్ చేసుకోవాలని తితిదే అధికారులు సూచించారు.

## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్

మొదటి పేజీ తరువాయి
కాలుష్యం వల్ల సముద్రంలోనూ పెను మార్పులు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు వెయ్యి కి.మీ సముద్ర తీరం ఉంది. 20 పోర్టులు ఏర్పాటు కానున్నాయి. ప్రపంచంలో ఎండ పుష్కలంగా ఉండేది మనదేశంలోనే. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ .. మన రాష్ట్రానికి వరం అని అన్నారు. మన సంస్కృతిని కాపాడుకుంటూనే టెక్నాలజీని వాడుకోవాలి. ఎంత ఎత్తుకు ఎదిగినా స్వగ్రామాన్ని మర్చిపోకూడదు. ఆలోచనలు ఆచరణలో పెట్టేవారు చాలా కొద్ది మందే ఉంటారు. వారిలో చలమలశెట్టి అనిల్ ఒకరు. చరిత్రను తిరగరాయడంలో తెలుగువాడు ముందున్నందుకు గర్వంగా ఉంది. ఆనాడు ఎన్టీఆర్ చొరవతో కాకినాడకు నాగార్జున ఫెర్టిలైజర్స్ కంపెనీ వచ్చింది. కాకినాడ గురించి భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా చర్చించుకుంటారు. ఇలాంటి పరిశ్రమలకు అనుకూలమైన పరిస్థితులన్నీ ఇక్కడ ఉన్నాయి. ప్రజలకు మేలు జరిగే ఆలోచనలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేస్తోంది. 2047 నాటికి మన రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తయారవుతుందని అన్నారు. గ్రీన్ అమ్మోనియా వల్ల వ్యవసాయ రంగానికి మేలు జరుగుతుందని అన్నారు. ప్రకృతి సేద్యం పెరగడమే అందరి ఆరోగ్యాలకు శ్రీరామ రక్ష. ఎరువులు, పురుగుమందుల వినియోగం బాగా తగ్గించాలి. గ్రీన్ అమ్మోనియాను ఏ దేశానికైనా ఎగుమతి చేసే అవకాశం ఉందని సీఎం అన్నారు. బలమైన సంకల్పం ఉంటేనే ఏదైనా సాధించగలమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తాను పుట్టి పెరిగిన కాకినాడకి అనిల్ ఎంతో చేస్తున్నారని అభినందించారు. అనేక కష్టాలను తట్టుకుని ఏఎమ్ గ్రీన్ కంపెనీ పెట్టారు. పర్యావరణాన్ని పరిరక్షించు కుంటూ ముందుకెళ్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్ దిశగా మనం వేసే అడుగులు చాలా కీలకం. క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం అన వివరించారు. కాలుష్య రహిత ఇంధన ప్రయాణంలో ఇదో మైలురాయి. రాష్ట్ర సుస్థిరాభివృద్ధిలో ఇది గేమ్ ఛేంజర్ కానుంది. ఈ ప్రాజెక్టు వల్ల వేల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతారని అన్నారు. గత ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తల ఇబ్బందులు తెలుసు. పార్టీలు మారవచ్చు.. కానీ, ప్రభుత్వ వ్యవస్థ శాశ్వతం అని పవన్ అన్నారు.

## కర్నాటక మాజీమంత్రి ఖండ్రే మృతి

మొదటి పేజీ తరువాయి
వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. 'కర్ణాటక రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి, మిత్రులు ఈశ్వర్ ఖండ్రే తండ్రి, ప్రముఖ స్వాతంత్య్ర సమరయోధులు డా.భీమన్న ఖండ్రే మృతికి చింతిస్తున్నాను. వృద్ధాప్య సంబంధిత వ్యాధుల కారణంగా ఆయన తుదిశ్వాస విడిచారని తెలిసింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. స్వాతంత్య్ర సమరంలో, హైదరాబాద్ కర్ణాటక విముక్తి, కర్ణాటక సమైక్యత ఉద్యమాల్లో డా.భీమన్న ఖండ్రే కీలక పాత్ర పోషించారు. ఈశ్వర్ ఖండ్రేకు, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను' అంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ ట్వీట్ చేశారు. కాగా.. కర్ణాటక మాజీ మంత్రి, ప్రముఖ స్వాతంత్య్ర సమరయోధుడు భీమన్న ఖండ్రే(102) కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత వ్యాధుల కారణంగా గత అర్ధరాత్రి బీదర్ జిల్లా భాల్కి పట్టణంలోని తన నివాసంలో ఖండ్రే తుది శ్వాస విడిచారు. గత కొద్దిరోజులుగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడటంతో పాటు రక్తపోటు సమస్యలతో ఆయన కొన్ని రోజులుగా ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇదిలా ఉండగా.. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రవాణా మంత్రిగా ఖండ్రే పనిచేశారు.

## రిపబ్లిక్ డే అలర్ట్..

మొదటి పేజీ తరువాయి
దేశ అంతర్గత భద్రతను దెబ్బతీసేందుకు ఖలిస్థానీ, ఇతర రాడికల్ హ్యాండ్లర్లు స్థానిక గ్యాంగ్‌స్టర్లను ఉపయోగించుకుంటున్నారని పేర్కొన్నాయి. హరియాణా, పంజాబ్, దిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్‌లలో ఉగ్రనెట్‌వర్క్‌ను విస్తరిస్తున్నట్లు సమాచారం అందినట్లు తెలిపాయి. గతేడాది దిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడు జరిగిన నేపథ్యంలో.. నిఘా వర్గాల హెచ్చరికలపై అధికారులు అప్రమత్తమయ్యారు. దిల్లీ సహా ఇతర ప్రముఖ నగరాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేశారు.

## బెంగాల్‌కు చొరబాట్లే అసలు సవాల్

మొదటి పేజీ తరువాయి
అభివృద్ధి, సంక్షమానికి ప్రాధాన్యం ఇచ్చే భాజపా ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ప్రజలు ముఖ్యంగా జెన్-జీ కూడా భాజపా అభివృద్ధి నమూనాను విశ్వసిస్తున్నారని అన్నారు. మాల్దా సభలో ప్రసంగించిన ఆయన.. బిహార్‌లో ఎన్డీయే విజయం సాధించిందని, ఇక బెంగాల్‌కు సమయం ఆసన్నమైందన్నారు. ఈ సందర్భంగా బెంగాల్‌కు అసలైన సవాల్ చొరబాట్లేనని, వీటిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.
చొరబాట్లే అసలైన సవాల్..
బెంగాల్‌కు అతిపెద్ద సవాల్ చొరబాట్లేనని.. వీటి కారణంగానే మాల్దా, ముర్షిదాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగుతున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. చొరబాట్ల ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల జనాభా వర్గీకరణలోనూ మార్పు వచ్చిందని, వీటిని అరికట్టడానికి తృణమూల్ కాంగ్రెస్ ఎటువంటి చర్యలు చేపట్టలేదని దుయ్యబట్టారు.
రాష్ట్రానికి వరద సహాయ నిధులను 40 సార్లు అందించామని, అయినా అవి అసలైన లబ్ధిదారులకు చేరలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కేంద్రం నిధులను తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం కొల్లగొడుతోందని.. ఆ పార్టీ అవినీతి, హింస, బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడే పార్టీ అని అన్నారు. టీఎంసీ అధికారం కోల్పోయి.. భాజపా అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. తూర్పు భారత్ దశాబ్దాలుగా వెనకబడి ఉందన్నారు.

## 'లక్కీడ్రా' పేరుతో మోసాలు.. ఇన్‌ఫ్లూయెన్సర్లకు సజ్జనార్ వార్నింగ్

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: బెట్టింగ్ యాప్‌ల మోసాలపై ఉక్కుపాదం మోపడంలో కీలకంగా వ్యవహరించిన హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్.. ఇప్పుడు లక్కీడ్రాలపై దృష్టి సారించారు. డ్రాల పేరుతో అమయాక ప్రజలను మోసం చేస్తే చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఇన్‌ఫ్లూయెన్సర్లను హెచ్చరించారు. ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ మేరకు ఎక్స్‌లో శనివారం పోస్ట్ పెట్టారు. కార్లు, బైకులు, డీజేలు ఇస్తామంటూ కొందరు ఇన్‌ఫ్లూయెన్సర్లు సామాజిక మాధ్యమాల్లో లక్కీడ్రా పేరుతో మోసాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సజ్జనార్ పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ల దందా బంద్ కావడంతో లక్కీ డ్రా అంటూ కొత్త వేషాలతో వీళ్లు దర్శనమిస్తున్నారని తెలిపారు. అమాయక ప్రజల ఆశను ఆసరాగా చేసుకుని మోసం చేసే ఇన్‌ఫ్లూయెన్సర్లను.. ది ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ (బ్యానింగ్) యాక్ట్, 1978 కింద కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ తరహా మోసాలకు పాల్పడే సెలబ్రిటీలైనా, సోషల్‌మీడియా స్టార్లయినా సరే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని సజ్జనార్ హెచ్చరించారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/26/A0320
ఆదివారం జనవరి 18, 2026

# కొత్త సర్పంచ్‌లకు శిక్షణ.. ఒక్కొక్కరికి రూ.5,000 ఖర్చు.. !



తెలంగాణ : రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ఈ నెల 19 నుంచి వచ్చే నెల 21 వరకు శిక్షణ తరగతులు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ (టీజీఐఆర్డీ) ఆధ్వర్యంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి జిల్లాలోని సర్పంచులను ఐదు బృందాలుగా విభజించి (ఒక్కోక బృందం లో 50 మంది) 5 రోజుల పాటు ఆయా జిల్లాల్లో తరగతులు నిర్వహిస్తారు. వారికి బస, భోజనం, శిక్షణా ఖర్చుల కోసం ఒక్కొక్కరికి రూ.5,000 వరకు వెచ్చిస్తారు. ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది.సర్పంచులకు వారి అధికారాలు, విధులు, పాలన, ఆర్థిక నిర్వహణ, నిధులు, గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించనున్నారు.

## ఈడీ సోదాలు.. రూ. 2 కోట్లు స్వాధీనం



ఒడిశాలోని గంజాం జిల్లాలో ఇసుక, నల్లరాయి వంటి ఖనిజాల అక్రమ తవ్వకాలపై ఈడీ అధికారులు భారీ సోదాలు నిర్వహించారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద 20కి పైగా ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టిన అధికారులు.. ఒక అల్మారాలో దాచిన రూ. 2 కోట్లకు పైగా నగదును గుర్తించారు. ఈ సోదాల్లో కోట్లాది రూపాయల నగదుతో పాటు మైనింగ్ లీజులకు సంబంధించిన కీలక పత్రాలను భువనేశ్వర్ జోనల్ టీమ్ స్వాధీనం చేసుకుంది.

## ‘ఓటు చోరీ’ జరిగింది: రాహుల్ గాంధీ



మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్రంగా ఆరోపించారు. ఓటర్ల వేలికి వేసే చెరగని సిరాకు బదులు మార్కర్ పెన్నులు వాడటం ద్వారా ‘ఓటు చోరీ’కి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఎన్నికల కమిషన్ తీరు వల్ల ప్రజాస్వామ్యంపై నమ్మకం పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విపక్షాలు సైతం ఈ ఉదంతంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ 227 సీట్లు సాధించింది.

## వెనిజులా అధ్యక్షుడిని నేనే.. ట్రంప్ సంచలన ప్రకటన




వెనిజులా తాత్కాలిక అధ్యక్షుడిని తానేనంటూ అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ట్రూత్ ద్వారా వెల్లడించారు. మదురో అరెస్ట్ తర్వాత వెనిజులా తాత్కాలిక ప్రెసిడెంట్గా డెల్సీ రోడ్రిగ్స్ నియమితులైన విషయం తెలిసిందే. అయితే ఆ దేశంపై పూర్తి ఆధిపత్యం కోసం చూస్తున్న ట్రంప్ ఏకంగా అధ్యక్షుడిని తానేనంటూ పై ఫొటోను పోస్ట్ చేశారు.

## ముగిసిన హరిదాసుల సందడి

**భారతీయ వెలుగు తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):** నెల రోజుల పాటు హరి నామ కీర్తనలు చేస్తూ గ్రామాల్లో పండగ వాతావరణం తీసుకొచ్చే హరిదాసుల హడావుడి సంక్రాంతితో ముగించింది. హరిదాసుల సంచారం ధనుర్మాసం నుండి ప్రారంభమై సంక్రాంతి పండుగతో ముగుస్తుంది.ఈ ఏడాది సంక్రాంతి పండుగ పూర్తి కావడంతో హరిదాసుల కీర్తనల సందడి ముగిసింది.ఈ సందర్భంగా హరిదాసులను అనపర్తి సనాతన ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షులు రెడ్డి సురేష్ శర్మ, సోదరుడు రెడ్డి సతీష్ నూతన వస్త్రాలు, స్వయంపాకం, దక్షణ తాంబూలాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం రెడ్డి సురేష్ శర్మ మాట్లాడుతూ సంక్రాంతి నెల అంతా ప్రతిరోజు తెల్లవారుజామున హరినామ కీర్తనలు చేసే హరిదాసులను ప్రతి ఒక్కరు గౌరవించాలని అన్నారు.



## షాపింగ్ మాల్‌లో చోరీ చేసి..శ్మశానవాటికలో దాచేసి...

ఏపీ:సంక్రాంతికి కొత్త వస్త్రాలు కొనడానికి గాజువాకలోని ఓ మాల్‌కు వెళ్లిన దంపతులకు చెందిన బంగారం, నగదు చోరీకి గురికాగా.. పోలీసులు 24 గంటల్లో నిందితుడిని పట్టుకున్నారు. దీనికి సంబంధించిన శుక్రవారం గాజువాక సౌత్ క్రైం సీఐ కె.శ్రీనివాసరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. హిమాచల్‌నగర్‌కు చెందిన కొండేటి రమణ, పైడిరాజు దంపతులు బుధవారం రాత్రి కొత్తగాజువాకలోని ఓ షాపింగ్ మాల్‌కు వెళ్లారు. తమవెంట తెచ్చిన 11 తులాల బంగారు ఆభరణాలు, రూ.50వేల నగదుతో కూడిన బ్యాగును అక్కడ సెక్యూరిటీ గార్డుకు ఇచ్చి టోకెన్ తీసుకున్నారు. పనిముగించుకుని బిల్లింగ్ చేయించాక చూస్తే తమ బ్యాగు కనిపించలేదు. దుకాణంలో వాకబు చేసినా లాభం లేకపోవడంతో వీరు గాజువాక క్రైం పోలీసులను ఆశ్రయించారు. క్రైం సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ హరికృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. సీసీ ఫుటేజీలను పరిశీలిస్తే ఒకవ్యక్తి బ్యాగ్ తీసి బైక్‌పై శ్రీహరిపురం వైపు వెళ్లడం కనిపించింది. బైక్ నెంబర్ ఆధారంగా విచారణ జరిపితే శ్రీహరిపురం ఇందిరాకాలనీకి చెందిన ముద్దాడ వాసు చోరీ చేసినట్లు తేలింది. నిందితుడి ఇంటికివెళ్లి విచారిస్తే.. తాను నేరం చేయలేదని మొదట బుకాయించినా పోలీసులు తమదైన స్థాయిలో విచారణ చేపట్టగా సమీప శ్మశానవాటికలో బ్యాగు దాచానంటూ చెప్పడంతో పోలీసులు అక్కడికి వెళ్లి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు వాసును అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.గాజువాక క్రైం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# సంక్రాంతి ట్రాఫిక్ రద్దీ నివారణకు హైదరాబాద్ వెళ్లే వాహనాలకు దారి మళ్లింపు

**- నల్లగొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**

సంక్రాంతి పండగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పండగ పూర్తి చేసుకొని ఒకే సారి హైదరాబాద్ నగరానికి భారీగా వాహనాలు వచ్చే నేపథ్యంలో, నేషనల్ హైవే- 65 (హైద్రాబాద్- విజయవాడ) పై చిట్యాల మరియు పెద్ద కాపర్తి వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్నందున, ట్రాఫిక్ జామ్ అయ్యేందుకు అవకాశాలు ఉన్నందున ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా మరియు ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా, ప్రయాణికులకు సురక్షితమైన మరియు సాఫీ ప్రయాణం కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక ట్రాఫిక్ దారి మళ్లింపు చర్యలు చేపట్టిందని జిల్లా ఎస్పి గారు ఒక ప్రకటనలో తెలిపారు.

దారి మళ్లింపు వివరాలులి :



**1) గుంటూరు నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు :**
గుంటూరు ? మిర్యాలగూడ ? హాలియా ? కొండమల్లేపల్లి ? చింతపల్లి - మాల్ మీదుగా హైదరాబాద్.

**2) మాచర్ల నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు :**
మాచర్ల ? నాగార్జునసాగర్ ? పెద్దవూర ? కొండపల్లేపల్లి - చింతపల్లి-మాల్ మీదుగా హైదరాబాద్.

**3) నల్లగొండ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు :**
నల్లగొండ - మార్రిగూడ బై పాస్ -మునుగోడు ? నారాయణపూర్- చౌటుప్పల్ (ఎన్.హెచ్ 65)మీదుగా హైదరాబాద్.

**4.) విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే భారి వాహనాలు..**
కోదాడ-హుజూర్నగర్-మిర్యాలగూడ-హాలియా-చింతపల్లి- మాల్ మీదుగా హైదరాబాద్.

5). ఎన్. హెచ్ 65 (విజయవాడ -హైదరాబాద్ )రహదారి పై చిట్యాల,పెద్దకాపర్తిలో ఫ్లై ఓవర్ నిర్మాణాలు జరుగుతున్నందున ట్రాఫిక్ జామ్ అయిన పక్షంలో చిట్యాల నుండి భువనగిరి గుండా హైద్రాబాద్ మళ్లించడం జరుగును .
ఈ మార్గాల ద్వారా వెళ్లడం వల్ల ప్రధాన రహదారి విజయవాడ, హైద్రాబాద్ పై (ఎన్. హెచ్ 65 )ట్రాఫిక్ ఒత్తిడి తగ్గి, ప్రయాణికులు గమ్యస్థానాలకు త్వరగా చేరుకోవచ్చని పోలీసులు తెలిపారు.

# కేటీఆర్ క్రెడిట్ గేమ్స్ -- 90 శాతం !

తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల క్రెడిట్ కోసం కేటీఆర్ గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. కేటీఆర్ వాదన ప్రకారం, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రిబ్బన్ కట్ చేస్తున్న ప్రాజెక్టుల్లో 90 శాతం గత బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితోనే సాధ్యమయ్యాయి. చనాకా-కొరాటా ప్రాజెక్టు నుంచి హైదరాబాద్‌లోని ఫ్లైఓవర్ల వరకు, అలాగే ఇటీవల భర్తీ చేసిన ఉద్యోగాల నోటిఫికేషన్ల వరకు అన్నీ కేసీఆర్ హయాంలోనే పురుడు పోసుకున్నవని, కేవలం కలిసొచ్చిన కాలం వల్ల రేవంత్ రెడ్డికి ఆ అడ్వాంటేజ్ దక్కుతోందని కేటీఆర్ చెబుతున్నారు.
సాధారణంగా ఏ ప్రభుత్వానికైనా ఐదేళ్ల కాలం అనేది ప్రాజెక్టుల రూపకల్పన, నిధుల సమీకరణ, నిర్మాణానికి సరిపోతుంది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అనేక భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, నిర్మాణ పనులను దాదాపు తుది దశకు తీసుకువచ్చింది. అయితే, ప్రజాస్వామ్యంలో అధికారం మారినప్పుడు, గత ప్రభుత్వ పనులను పూర్తి చేసి ప్రారంభించడం ప్రస్తుత ప్రభుత్వ బాధ్యత , హక్కు కూడా.



కానీ, ఇక్కడ కేటీఆర్ ఆవేదన అంతా తమ పదేళ్ల కష్టాన్ని ప్రజలు మర్చిపోతారేమోనన్న ఆరాటం చుట్టూ తిరుగుతోంది. అందుకే ఆయన ప్రతి సందర్భంలోనూ ఇది మా విజయం అని ప్రచారం చేసుకోవడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు.
రాజకీయాల్లో ప్రారంభించిన వాళ్లదే క్రెడిట్ అనే ఒక అలిఖిత సూత్రం ఉంటుంది. శంకుస్థాపన చేసిన వారు ఎంత కష్టపడినా, ఆ ఫలాలు ప్రజలకు చేరే సమయంలో అధికారంలో ఉన్నవారే ఆ ఘనతను సొంతం చేసుకుంటారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గతంలో ఆగిపోయిన పనులను వేగవంతం చేసి, తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోంది. ఇది కేటీఆర్‌కు మింగుడు పడటం లేదు. తమ హయాంలో పడిన పురిటి నొప్పులు, చేసిన వ్యూహరచనలను ప్రస్తుత ప్రభుత్వం హైజాక్ చేస్తోందనేది ఆయన బాధ.
ప్రాజెక్టును ఎవరు ప్లాన్ చేశారు.., ఎవరు నిధులు ఇచ్చారు, ఎవరు పూర్తి చేశారు అనే సాంకేతిక అంశాల కంటే.. తమకు ఆ సౌకర్యం ఎవరి హయాంలో అందుబాటులోకి వచ్చిందనే దానికే ఓటర్లు ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉంది. అందుకే ఏదైనా ప్రాజెక్టులు చేపడితే ఎన్నికలకు ముందే పూర్తి చేసి ప్రారంభించేయాలన్న సూత్రాన్ని అధికార పార్టీలు పాటించాలి.

# వెనెజువెలా తరహాలో దాడికి అమెరికా సన్నాహాలు..? ఇరాన్ వైపు అమెరికా యుద్ధనౌకలు..

వెనెజువెలా తరహాలో దాడికి అమెరికా సన్నాహాలు
మరోవైపు ఇరాన్పై ఇప్పట్లో దాడి చేయబోమని ట్రంప్ సంకేతాలు
ఇరాన్పై సైనిక చర్య తప్పదంటూ ఇటీవల వరుస హెచ్చరికలు చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ మేరకు చర్యలు ప్రారంభించినట్లు తెలుస్తోంది.
ఇరాన్లో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు ఉధృతంగా సాగుతున్న నేపథ్యంలో ఇస్లామిక్ రిపబ్లిక్ చుట్టూ తన సైనిక బలగాలను మోహరించడానికి అమెరికా సన్నాహాలు చేస్తుంది. ఈ క్రమంలో అత్యంత శక్తివంతమైన యుద్ధ నౌకను రంగంలోకి దింపుతున్నట్లు సమాచారం.
అమెరికన్ న్యూస్ వెబ్సైట్ నేషన్ కథనం ప్రకారం.. ఇరాన్ గగనతలం మూతపడిన సరిగ్గా గంట తరువాత ట్రంప్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. అత్యంత శక్తిమంతమైనదిగా భావించే అణుశక్తి సామర్థ్యమున్న యూఎస్ఎస్ అబ్రహం లింకన్ విమాన వాహక నౌక దక్షిణ చైనా సముద్రం నుంచి పశ్చిమాసియా వైపు పయనమైనట్లు సమాచారం.



ప్రస్తుతం ఈ నౌకను చైనా సైనిక కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు దక్షిణ చైనా సముద్రంలో మోహరించారు. తాజాగా.. అక్కడి నుంచి పశ్చిమాసియా వైపు బయల్దేరినట్లు కథనం పేర్కొంది. ఈ శక్తివంతమైన యుద్ధనౌక పశ్చిమాసియాను చేరుకోవడానికి దాదాపు వారం రోజులు పడుతుంది. అయితే, అమెరికా అధికారులు మాత్రం ఈ సమాచారాన్ని ధ్రువీకరించలేదు. ఇదిలాఉంటే.. వెనెజువెలాపై సైనిక దాడి జరపడానికి ముందు అమెరికా ఇదే రకమైన పంథాను ఎంచుకున్నట్లు చెబుతున్నారు.
మరోవైపు.. ఇరాన్పై సైనిక చర్య తప్పదంటూ ఇటీవల వరుస హెచ్చరికలు చేసిన డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి ఆ విషయంలో వెనక్కి తగ్గినట్లు పలు అంతర్జాతీయ మీడియాలలో కథనాలు వచ్చాయి. ట్రంప్ నిర్ణయం వెనుక ప్రధాన కారణమే ఉందట.. నిరసనకారులపై ఉక్కుపాదం మోపితే ఇరాన్ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ట్రంప్ పదేపదే హెచ్చరికలు చేసిన విషయం తెలిసిందే. ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు చేపట్టిన నిరసనకారుల అణచివేత విషయంలో టెహ్రాన్ వెనక్కు తగ్గింది. దీంతో సమీప భవిష్యత్తులో ఆ దేశంపై దాడి చేయబోన్న సంకేతాలను ట్రంప్ ఇచ్చారు.

ఇరాన్ పై దాడులకు దిగితే ఆ దేశంలో అనిశ్చితి మరింత పెరిగే ముప్పు ఉండట, ప్రాంతీయంగా తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తే అవకాశాలు ఉండటం, వాషింగ్టన్ పరిమిత స్థాయి సైనిక చర్యతో ఆగిపోకుండా దీర్ఘకాలం పాటు దాడులు కొనసాగించక తప్పని పరిస్థితులు తలెట్టొచ్చునన్న అంచనాలు.. ఇవన్నీ సైనిక చర్యపై ట్రంప్ నిర్ణయం మార్పునకు కారణమైనట్లు తెలుస్తోంది.

# రేవంత్ పదేళ్ల సీఎం నమ్మకం -- లాజిక్ సరిపోతుందా?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2034 వరకు సీఎంగా కొనసాగుతానని సందర్భం వచ్చినప్పుడల్లా చెబుతున్నారు. పార్టీ గెలుస్తుందని చెప్పడం లేదు. తాను సీఎంగా ఉంటానని చెబుతున్నారు. దీనికి ఆయన చెప్పే కారణం కూడా ఆసక్తికరంగా ఉంటుంది. సాధారణంగా ప్రజలు ఏ పార్టీకైనా పదేళ్ల పాటు అవకాశం ఇస్తారని, టీడీపీ, కాంగ్రెస్, గతంలో బీఆర్ఎస్ హయాంలను ఉదాహరణగా చూపుతూ ఆయన తన టూ-టర్మ్ లాజిక్‌ను వివరిస్తున్నారు.
2029లో ఎన్నికలు జరిగినా, ప్రజలు మరోసారి కాంగ్రెస్‌కే పట్టం కడతారని, తద్వారా పదేళ్ల పాలన పూర్తవుతుందనేది ఆయన నమ్మకం. ప్రజాస్వామ్యంలో సెంటిమెంట్లు లేదా గత చరిత్ర ఎప్పుడూ ఒకేలా పని చేయవు. ఓటర్ల తీర్పు అనేది కేవలం కాలక్రమ సమీకరణాల మీద కాకుండా, ప్రస్తుత ప్రభుత్వ పనితీరు, హామీల అమలు, క్షేత్రస్థాయిలో ప్రజల్లో ఉన్న సంతృప్తిపై ఆధారపడి ఉంటుంది. పదేళ్ల పాటు అధికారం దక్కుతుందనే ధీమా ఒక్కోసారి పాలకుల్లో అతివిశ్వాసం కలిగించే ప్రమాదం ఉంటుంది.



గతంలో బీఆర్ఎస్ కూడా ముచ్చటగా మూడోసారి గెలుస్తామని ధీమాగా ఉన్నప్పటికీ, ప్రజలు ప్రత్యామ్నాయం వైపు మొగ్గు చూపిన విషయాన్ని గుర్తు చేసుకోవచ్చు. 2034 వరకు లక్ష్యాలను నిర్దేశించుకుని ఫ్యూచర్ సిటీ వంటి భారీ ప్రాజెక్టులను ప్లాన్ చేయడం ఒక దార్శనికతగా కనిపించినప్పటికీ, అధికారం అనేది ఐదేళ్ల పరీక్ష అని మర్చిపోకూడదు. రాజకీయాల్లో ప్రతిరోజూ కొత్త సవాళ్లు ఎదురవుతాయి. సెంటిమెంట్లు ఎలా ఉన్నా, అంతిమంగా పాలన బాగుంటేనే ప్రజలు రెండోసారి అవకాశం ఇస్తారు. రేవంత్ రెడ్డి తన పదేళ్ల కలను సాకారం చేసుకోవాలంటే, ముందుగా ఈ ఐదేళ్లలో ప్రజల ఆకాంక్షలను ఏ మేరకు నెరవేరుస్తారనేదే కీలకం అవుతుందని విశ్లేషకుల భావన.

# మహారాష్ట్ర కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి కూటమి విజయం పట్ల పార్టీ శ్రేణుల సంబరాలు...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి మహారాష్ట్రలో జరిగిన కార్పొరేషన్ ఎలక్షన్స్ లో బిజెపి కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్లో బిజెపి శ్రేణులు విజయోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవరావు, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు**



**అల్లూరి రామరాజు, జిల్లా సెక్రెటరీలు మణిభూషణ్, స్రవంతి సీనియర్ నాయకులు కమలాకర్ రెడ్డి,నరసింహ చారి, రఘు. రాజు. అంజన్న రమేష్ చాంద్ నాయకులు కార్యకర్తలు కలిసి మిఠాయి పంచుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు.**

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం జనవరి 18, 2026

# త్రిశంకు స్వర్గంలో దానం నాగేందర్ !

తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత వేటు అంశం ఇప్పుడు క్లైమాక్స్ దశకు చేరుకుంది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకున్నారు. ఇంకా ముగ్గురిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. సుప్రీంకోర్టు రెండు వారాల గడువు ఇచ్చింది. ఈ ముగ్గురిలో కడియం శ్రీహరి,సంజయ్‌లు కూడా పార్టీ మారలేదని.. కాంగ్రెస్‌లో చేరలేదని తీర్పు ఇస్తారు. అయితే, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పరిస్థితి వీరందరికంటే భిన్నంగా ఉంది. ఆయన కేవలం పార్టీ కండువా కప్పుకోవడమే కాకుండా, ఏకంగా కాంగ్రెస్ తరపున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం వల్ల ఆయనపై అనర్హత వేటు వేయకుండా తప్పించుకోవడం అతిపెద్ద సవాలుగా మారింది.



కాంగ్రెస్, దానం ముందు రెండు మార్గాలు

దానం నాగేందర్ విషయంలో కాంగ్రెస్ ముందు ప్రధానంగా రెండు మార్గాలు కనిపిస్తున్నాయి. ఒకటి, ఆయన చేత ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లడం. ఇప్పటికే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుతో వచ్చిన ధీమాతో, ఖైరతాబాద్‌లో కూడా గెలవగలమనే నమ్మకంతో ప్రభుత్వం ఈ సాహసం చేయవచ్చు. దానం కూడా నేను రెడీ అని ప్రకటిస్తున్నారు. కానీ, ఫిరాయింపు ఎమ్మెల్యేతో తప్పని సరి పరిస్థితుల్లో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లడం రాజకీయంగా కొంత రిస్క్. ఏదైనా న్యాయపరమైన లూప్‌హోల్‌ను వెతకడం రెండో మార్గం. అయితే, సుప్రీంకోర్టు ఇప్పటికే ఈ విషయంలో తీవ్ర ఆగ్రహంతో ఉంది. నవంబర్‌లో స్పీకర్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు కూడా ఇచ్చింది. దానం విషయంలో నిర్ణయం నాన్చితే నేరుగా సుప్రీంకోర్టు నుంచి చీవాట్లు తినక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది.

### ఇంకా స్పీకర్‌కు సమాధానం ఇవ్వని దానం

ప్రస్తుతానికి దానం నాగేందర్ ఇంకా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయకపోవడం, స్పీకర్ సమయం ఇస్తూ ఉండటం గమనిస్తే.. ఈ వ్యవహారాన్ని వీలైనంత వరకు సాగదీసే వ్యూహం కనిపిస్తోంది. ఒకవేళ స్పీకర్ ఏవో సాంకేతిక కారణాలు చూపి దానంను కూడా అనర్హుడిగా ప్రకటించకపోతే, అది ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక వింత నిర్ణయంగా మిగిలిపోతుంది. బహిరంగంగా వేరే పార్టీ గుర్తుపై పోటీ చేసిన వ్యక్తిని కూడా పార్టీ మారలేదు అని స్పీకర్ తీర్పు ఇస్తే, అది న్యాయస్థానాల్లో నిలబడటం అసాధ్యం. ఏదో ఒక మలుపు తిప్పి దానంపై అనర్హత వేటు పడకుండా మేనేజ్ చేయాలని చూస్తే, అది స్పీకర్ పదవికి ఉన్న నైతికతను ప్రశ్నార్థకం చేస్తుంది.

### బీఆర్ఎస్ న్యాయపోరాటం కీలకం

స్పీకర్ తన నిర్ణయాన్ని ప్రకటించిన తర్వాత బంతి బీఆర్ఎస్ కోర్టులోకి వెళ్తుంది. ఇప్పటికే బీఆర్ఎస్ లీగల్ టీమ్ సిద్ధంగా ఉంది. స్పీకర్ ఇచ్చే ప్రతి క్లీన్ చిట్ పైన హైకోర్టు లేదా సుప్రీంకోర్టులో సవాలు చేసే అవకాశం ఉంది. గతంలో కర్ణాటక, మహారాష్ట్ర కేసుల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను బట్టి చూస్తే, స్పీకర్ నిర్ణయం ఫైనల్ అయినప్పటికీ అది జ్యుడీషియల్ రివ్యూ కు లోబడి ఉంటుంది. కాబట్టి, అసెంబ్లీలో దక్కని ఊరట కోర్టుల్లో దక్కుతుందా లేదా అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఒకవేళ కోర్టులు జోక్యం చేసుకుంటే, ఈ ఎమ్మెల్యేల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉంది.

# ఇండోనేషియా తీరుతో భారత్ అలర్ట్.. తెరపైకి పాక్ జేఎఫ్-17 జెట్లు

భారత్‌తో బ్రహ్మోస్ క్షిపణి ఒప్పందం చివరి దశలో ఇండోనేషియా
అదే సమయంలో పాక్ నుంచి జేఎఫ్-17 జెట్ల కొనుగోలుపై చర్చలు
ఇస్లామాబాద్‌లో ఇండోనేషియా రక్షణ మంత్రి, పాక్ ఎయిర్ ఫోర్స్ చీఫ్ భేటీ
ఇండోనేషియా తాజా వైఖరితో అప్రమత్తమైన భారత రక్షణ వర్గాలు




భారత్‌తో 450 మిలియన్ డాలర్ల విలువైన బ్రహ్మోస్ క్షిపణి ఒప్పందం తుది దశకు చేరుకున్న తరుణంలో ఇండోనేషియా మరోవైపు పాకిస్థాన్‌తో ఫైటర్ జెట్ల కొనుగోలు కోసం చర్చలు జరపడం ఢిల్లీని అప్రమత్తం చేసింది. పాకిస్థాన్-చైనా సంయుక్తంగా అభివృద్ధి చేసిన జేఎఫ్-17 థండర్ ఫైటర్ జెట్లపై జకార్తా ఆసక్తి చూపడంపై భారత రక్షణ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

ఇటీవల ఇండోనేషియా రక్షణ మంత్రి స్జాఫ్రీ స్జాంసోద్దీన్ పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో పర్యటించారు. అక్కడ పాక్ వైమానిక దళ చీఫ్, ఎయిర్ చీఫ్ మార్షల్ జహీర్ అహ్మద్ బాబర్ సిద్ధూతో సమావేశమయ్యారు. ఈ భేటీలో సుమారు 40 జేఎఫ్-17 బ్లాక్-××× ఫైటర్ జెట్లు, డ్రోన్లు, ఇతర సైనిక వ్యవస్థల కొనుగోలుపై చర్చలు జరిపినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ వార్తలతో భారత వ్యూహాత్మక వర్గాల్లో కలవరం మొదలైంది.

ఈ నేపథ్యంలో ఈ వార్తలపై ఇండోనేషియా రక్షణ శాఖ స్పందించింది. పాక్‌తో చర్చలు సాధారణ రీతిలోనే జరిగాయని, ఇరు దేశాల మధ్య రక్షణ సహకారంపై మాత్రమే మాట్లాడామని స్పష్టం చేసింది. ఎలాంటి కీలక నిర్ణయాలు తీసుకోలేదని ఇండోనేషియా రక్షణ శాఖ ప్రతినిధి, బ్రిగేడియర్ జనరల్ రికో రికార్డో సిరైత్ తెలిపారు.

భారత్‌ను ఇండోనేషియా కీలక వ్యూహాత్మక భాగస్వామిగా పరిగణిస్తున్న సమయంలోనే, పాకిస్థాన్‌తో రక్షణ ఒప్పందాలకు మొగ్గు చూపడం గమనార్హం. ఒకేసారి రెండు దేశాలతో చర్చలు జరపడం ద్వారా ఇండోనేషియా తన సైనిక అవసరాల కోసం అన్ని మార్గాలను అన్వేషిస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కొత్త పరిణామాలు భారత్-ఇండోనేషియా బ్రహ్మోస్ ఒప్పందంపై ఎలాంటి ప్రభావం చూపుతాయో వేచి చూడాలి.

# వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
124 అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్ ఆశా నగర్ హైటెన్షన్ లైన్ రోడ్డు లోని నూతనంగా నిర్మిస్తున్న వర్షపు నీటి కాలువ (బాక్స్ డ్రైన్) నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. అలాగే భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీ నిర్మాణ పనులను ముందస్తు ప్రణాళికతో పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి సమస్యగా మారిన జగన్ బ్రెయిన్ చైల్డ్!



జగన్మోహన్ రెడ్డి బ్రెయిన్ చైల్డ్ గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ. ఈ వ్యవస్థను ఎందుకు తెచ్చారన్న సంగతి పక్కన పెడితే ఇప్పుడు ఈ గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ కూటమి ప్రభుత్వానికి సరికొత్త సవాలుగా మారింది. సుమారు ప్రతి 2,000 మంది జనాభాకు ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేసి, వేలాది మంది ఉద్యోగులను నియమించిన ఈ వ్యవస్థ నిర్వహణ ప్రస్తుతం భారంగా మారుతోంది. వాళ్లకు పని ఉండదు.. ఉన్న పని చేయరు. ఎవరు కార్యాలయాలకు వస్తారో ఎవరు రారో కూడా తెలియడం లేదు.

### వాట్సాప్ గవర్నెన్స్‌తోనే అన్నీ సేవలు

ప్రస్తుత ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ మన మిత్ర ద్వారా 160కి పైగా సేవలు ప్రజల మొబైల్‌కే అందుతుండటంతో, క్షేత్రస్థాయిలో సచివాలయాల అవసరం కనిపించడం లేదు. ఏ గ్రామం, వార్డు కార్యాలయానికి వెళ్లినా ఖాళీగా కనిపిస్తోంది. సేవలు అందించేవారు ఉండటం లేదు.. తీసుకునే వారు ఉండటం లేదు. కానీ ఉద్యోగులకు పెద్ద ఎత్తున జీతాలు మాత్రం చెల్లించాల్సి వస్తోంది. గత ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం, ఓటర్లను తమ గుప్పిట్లో ఉంచుకునేందుకే వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థను సృష్టించింది. వేల కోట్ల రూపాయల వేతనాలు చెల్లిస్తున్నా, సేవలు ఆన్‌లైన్ కావడంతో ఈ ఉద్యోగులకు సరైన పని లేని పరిస్థితి ఏర్పడింది. ఈ భారీ యంత్రాంగాన్ని ఎలా వినియోగించుకోవాలో తెలియక, వారిని తొలగించలేక ప్రభుత్వం సతమతమవుతోంది. ఫలితంగా, ప్రస్తుతం ఈ వ్యవస్థను పునర్వ్యవస్థీకరిస్తూ సచివాలయాల పేర్లను స్వర్ణ వార్డు/స్వర్ణ గ్రామంగా మారుస్తూ ఆర్డినెన్స్ కూడా జారీ చేసింది.

### ఉద్యోగులకు ముఖ ఆధారిత హాజరుకు నిర్ణయం

సచివాలయ ఉద్యోగులు విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని, కార్యాలయాలు వెలవెలబోతున్నాయని వస్తున్న ఫిర్యాదులపై ప్రభుత్వం సీరియస్ అయింది. ఉద్యోగుల పనితీరును గాడిలో పెట్టేందుకు జనవరి 2026 నుంచి ముఖ ఆధారిత హాజరు విధానాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఉదయం నిర్ణీత సమయానికి హాజరు నమోదు చేయకుంటే ఆ రోజు వేతనంలో కోత విధిస్తామని ఇప్పటికే ఉత్తర్వులు జారీ అయ్యాయి. బయోమెట్రిక్ విధానంలో ఉన్న లోపాలను అరికట్టి, ఉద్యోగులు కచ్చితంగా కార్యాలయంలో ఉండేలా చూడాలని నిర్ణయించుకుంది.

### సంస్కరణల దిశగా అడుగులు

కేవలం పేర్లు మార్చడమే కాకుండా, సచివాలయ ఉద్యోగులకు కొత్త బాధ్యతలు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వాలంటీర్ల వ్యవస్థ అందుబాటులో లేకపోవడంతో, పెన్షన్ల పంపిణీ , ఇతర ప్రభుత్వ పథకాల క్షేత్రస్థాయి సర్వే బాధ్యతలను వీరికి అప్పగిస్తోంది. సాంకేతికత పెరిగిన కాలంలో ఈ భౌతిక కార్యాలయాల నిర్వహణ అవసరమా అన్న చర్చ జరుగుతున్నప్పటికీ, ప్రస్తుతానికి హాజరును కఠినతరం చేయడం ద్వారా వ్యవస్థలో జవాబుదారీతనాన్ని పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. పని చేయకుండా ఉండటానికి అలవాటు పడిన వారికి ఇది సమస్యగా ఉండవచ్చు కానీ ప్రభుత్వం మాత్రం వ్యవస్థను ప్రజలకు ఉపయోగపడేలా మార్చాలని గట్టిగా ప్రయత్నిస్తోంది.

# మేదరి మహేంద్ర సంఘం డైరీ ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**భారతీయ వెలుగు, హైదరాబాద్,జనవరి 17:**
తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం రూపొందించిన 2026 డైరీ ని శనివారం కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి కాచిగూడ లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రిగల శ్రీనివాస్, కోశాధికారి పాతకోటి ఉమ, వర్కింగ్ ప్రెసిడెంట్ కే. మురళీ కృష్ణ,ఉపాధ్యక్షులు జోర్రిగల శ్రీదర్, మంద కృష్ణ మాదిగ, పుట్ట యాదగిరి, కో ఆర్డినేటర్ కుమార్ మహేంద్ర,హైదరాబాద్ జిల్లా కోశాధికారి పాత కోటి మహేష్,రాజకీయ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బొల్లం చంద్రమౌళి, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు ప్యారసాని శ్రీనివాస్, సులువ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# “విద్య ఒక్కటే జీవితాన్ని మార్చగలదు” విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రేరణాత్మక సందేశం

లక్ష్యం ఉన్నతంగా ఉండాలని, ఆ లక్ష్యాన్ని సాధించేందుకు కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు విద్యార్థినీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. భాషా పరిజ్ఞానం, జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. నిబద్ధత, క్రమశిక్షణతో కూడిన విద్యే యువతను సమాజంలో ఉన్నతంగా నిలబెడుతుందని స్పష్టం చేశారు.
మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం చిట్టబోయినపల్లిలో ఏర్పాటు చేయనున్న రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (×××) భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి గారు భూమిపూజ చేశారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ నిర్వహించి, వారు ప్రస్తావించిన అంశాలపై స్పందిస్తూ విద్యకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. ఉజ్వలమైన భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. విద్యారంగ అభివృద్ధినే ప్రభుత్వ టాప్ ప్రాధాన్యంగా పెట్టుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ (ఝూజ) ఏర్పాటు చేస్తున్నామని, మహబూబ్‌నగర్ జిల్లాలో ఐఐఐటీతో పాటు ఇంజినీరింగ్, లా, మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. యూపీఎస్సీ (సివిల్స్) పరీక్షలకు హాజరై మెయిన్స్, ఇంటర్వ్యూలకు ఎంపికైన యువతకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. ఇవన్నీ ప్రపంచంతో పోటీ పడే స్థాయికి తెలంగాణ యువతను తీసుకెళ్లాలన్న ఉద్దేశంతోనే చేస్తున్నామని పేర్కొన్నారు.



ఎంత ఎదిగినా కన్న తల్లిదండ్రులను, పుట్టిన ఊరును మరవకూడదని సీఎం సూచించారు. 25 ఏళ్ల వయస్సు వరకు కష్టపడి చదువుకోవాలని, చదువే సమాజంలో గౌరవాన్ని తీసుకువస్తుందని చెప్పారు. దేశంలో ఎక్కడికి వెళ్లినా తెలంగాణకు గుర్తింపు, గౌరవం తీసుకురావాలన్నది యువత బాధ్యతగా పేర్కొన్నారు.
స్వాతంత్ర్యానంతరం జమీందార్లు, జాగీర్దార్ల వద్ద ఉన్న భూములను పేదలకు పంపిణీ చేసిన చరిత్రను గుర్తు చేస్తూ, ఇప్పుడు పంచేందుకు భూములు లేవని, ఇళ్ల పట్టాలు ఇవ్వడమే కష్టంగా మారిందని సీఎం తెలిపారు. ప్రభుత్వం ఇవ్వగలిగింది విద్య మాత్రమేనని, విద్య ఒక్కటే జీవితాన్ని మార్చగల శక్తి కలిగిందని అన్నారు. అభివృద్ధి చెందిన పౌరులుగా నిలదొక్కుకునేందుకు విద్యే మార్గమని స్పష్టం చేశారు.
మహబూబ్‌నగర్ జిల్లా నుంచి బూర్గుల రామకృష్ణారావు గారు హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారని గుర్తు చేసిన సీఎం, 75 ఏళ్ల తర్వాత మళ్లీ అదే జిల్లాకు ముఖ్యమంత్రి పదవి రావడం గర్వకారణమన్నారు. 2006లో జిల్లా పరిషత్ సభ్యుడిగా ప్రారంభమైన తన రాజకీయ ప్రయాణం ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీగా కొనసాగి, పెద్దల సహకారంతో ముఖ్యమంత్రిగా అవకాశం దక్కిందని వివరించారు. ఈ రోజు భూమిపూజ చేసిన ఐఐఐటీ భవన నిర్మాణాన్ని ఏడాది కాలంలో పూర్తి చేస్తామని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు ఎలాంటి తొణుకు--బెనుకు లేకుండా ధైర్యంగా మాట్లాడటం అందరినీ ఆకట్టుకుంది. రూ. 200 కోట్లతో నిర్మించనున్న ఐఐఐటీ భూమిపూజ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎంపీలు మల్లు రవి, డీకే అరుణతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్స్ చుట్టూ ఆక్రమించిన డబ్బాలను షెడ్లను తొలగించండి...

– ఉప కమిషనర్ గంగాధర్ కు వినతిపత్రం అందజేసిన కాలనీవాసులు...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
జిహెచ్ఎంసి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా శనివారం కూకట్పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి.గంగాధర్ బాలాజీ నగర్ డివిజన్ పరిధిలో ఉన్న 3వ ఫేసు రమ్య గ్రౌండ్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఆ సందర్భంగా కాలనీ నివాసితులు అక్కడికి వచ్చి ఆయనను సన్మానించి రమ్య గ్రౌండ్ చుట్టూ ఆక్రమించిన డబ్బాలను, షెడ్డులను తొలగించమని వినతి పత్రం అందజేశారు. కాలనీలోని3వ ఫేసు రమ్యా గ్రౌండ్ ముందు, రమ్య గ్రౌండ్ చుట్టూ కొంతమంది ఆక్రమించి షెడ్డులను వేసి డబ్బాలను పెట్టి వ్యాపారాలు చేసుకుంటూ ఇక్కడ నివసించే నివాసితులను, పాదచారులను, వాహన చోదకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కొంతమంది షెడ్డులు, డబ్బాలను వేసి అద్దెలకు ఇచ్చుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారనీ, సొమ్ము ఒకడిది సోకు ఒకడిది అన్నట్లుగా ఉందని ఉప కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. వాటిని తొలగించి ఇకమీదట ఎవ్వరు ఆక్రమించుకోకుండా తగిన చర్యలు తీసుకుని ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పించమని విజ్ఞప్తి చేశారు. ఇందుకుగాను డిసి గంగాధర్ సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు తీసుకుని ప్రజలకు పెరుగైన సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కట్టా నరసింగరావు, కొల్లా శంకర్, షేక్ సత్తార్, షేక్ మహబూబ్, రాచకొండ భాస్కర్, అరవింద రెడ్డి, సూర్యనారాయణ, జనగాం సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం జనవరి 18, 2026

## సర్పంచులను ఘనంగా సన్మానించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
సంగారెడ్డి జిల్లాలోని గుడితాండ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి సర్పంచ్‌గా ఎన్నికైన లకావత్ కుమార్, ఉప సర్పంచ్‌గా ఎన్నికైన రూప్ సింగ్ లు శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు సర్పంచ్, ఉప సర్పంచ్ లను శాలువాలతో సన్మానించి, ఇరువురినీ అభినందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.
ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌లు గ్రామ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా చేసుకుని పారదర్శక పాలన అందించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి ప్రతి పేదవాడికి న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరారు. గుడితాండ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా బిజెపి పార్టీ తరపున పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.

## మందు గ్లాస్ కోసం అన్న హత్య .. మూడంతస్తుల బిల్డింగ్ నుంచి తోసేసిన తమ్ముడు...



**హైదరాబాద్ నాచారం :**
నాచారంలో దారుణం జరిగింది. మందు గ్లాస్ కోసం అన్నను తమ్ముడు హత్య చేశాడు. నాచారంలో నివసిస్తున్న స్టాఫర్డ్ రోహన్ సేయర్స్(30) అతని స్టెప్ బ్రదర్ లియోనార్డ్ ఏంజెలో సేయర్స్(28) కలిసి సంక్రాంతి రోజు అర్ధరాత్రి సమయంలో తాము నివాసం ఉంటున్న మూడంతస్తుల భవనం టెర్రస్‌అబశ్రీశ్రీపై మద్యం తాగారు. ఈ క్రమంలో గ్లాస్ విషయమై ఇద్దరి మధ్య గొడవ జరిగింది.
గొడవ ఉధృతమవడంతో తమ్ముడు లియోనార్డ్ ఏంజెలో సేయర్స్ తన అన్న స్టాఫర్డ్ రోహన్ సేయర్స్‌ను బలవంతంగా టెర్రస్పై నుంచి కిందకు తోసేశాడు. తీవ్ర గాయాలపాలైన బాధితుడిని స్థానికులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు.
తల్లి మిచెల్ రోసారియో ఫిర్యాదుతో కేసు నమోదు చేసి ఐదు గంటల్లోనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అతని వద్ద నుంచి మొబైల్ ఫోన్‌అబశ్రీశ్రీను స్వాధీనం చేసుకుని రిమాండ్కు తరలించారు.

## కుమారుల మృతిని తట్టుకోలేక... 20 రోజుల్లో దంపతుల ఆత్మహత్య.



**ఖమ్మం జిల్లా మిట్టపల్లిలో విషాదం..**
తెలంగాణ ఖమ్మం జిల్లా: తొమ్మిది నెలల క్రితం గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో ఇద్దరు కవల కుమారులను కోల్పోయిన ఆ తల్లిదండ్రులు మనోవేదనతో 20 రోజుల వ్యవధిలో ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషాదకర ఘటన ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మిట్టపల్లిలో జరిగింది. కూలీలుగా పనిచేసే గుత్తికొండ వినోద్‌కుమార్ (పండు), రేవతి దంపతులకు తరుణ్, వరుణ్ కవల కుమారులు. వారు స్థానిక పాఠశాలలో రెండో తరగతి చదువుతున్నారు. గత ఏప్రిల్ 28న ఇంట్లో వంట గ్యాస్ సిలిండర్ పేలడంతో.. వినోద్‌కుమార్ అతడి కుమారులు వరుణ్, తరుణ్‌లు తీవ్రంగా గాయపడ్డారు. తండ్రి కోలుకోగా, హైదరాబాద్ నిలోఫర్, ఉస్మానియా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ ఏప్రిల్ 29న తరుణ్, 30న వరుణ్ మృతి చెందారు. కుమారుల మరణంతో వినోద్‌కుమార్, రేవతి దంపతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. రేవతి డిసెంబరు 27న ఆత్మహత్యాయత్నం చేయగా.. చికిత్స పొందుతూ ఈ నెల 1న మృతి చెందింది. భార్య, పిల్లలను కోల్పోయి, ఒంటరి తనాన్ని భరించలేక ఈ నెల 7న వినోద్‌కుమార్ (36) ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నం చేశాడు. చుట్టుపక్కల వారు ఆస్పత్రి కి తరలించగా, చికిత్స పొందుతూ గురువారం మృతి చెందా డు. ఇలా ఓ ప్రమాదం కారణంగా 9నెలల వ్యవధిలో కుటుం బం బలికావడం మిట్టపల్లిలో తీవ్ర విషాదాన్ని నింపింది.

## పండిత్ నెహ్రూ నగర్ మౌలా బాబా దర్గా సందల్ ను సందర్శించిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్...






**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని అల్లాపూర్ డివిజన్ పండిట్ నెహ్రూ నగర్ లో అబ్దుల్ సలీం ఆహ్వానం మేరకు మౌలా బాబా దర్గా సందల్ ను టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శుక్రవారం రాత్రి సందర్శించారు. దర్గా ఆర్గనైజర్ పటాన్ బర్కత్ అలీ ఖాన్ రమేష్ కి పూలమాలవేసి శాలువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా బండి రమేష్ నిర్వాహకులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వారిని అభినందించారు. అక్కడ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ షఫీ, షేక్ ఇమ్రాన్, మొహమ్మ సుల్తాన్, మొహమ్మద్ కరీం,అడ్డు భాయ్, మహమ్మద్ ఇలియాజ్, సయ్యద్ ఇమ్రాన్, మార్టిన్, హైదర్ భాయ్ మరియు మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### క్రీడ ప్రతిష్టను జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన

# 58వ జాతీయ సీనియర్ ఖోఖో పోటీలు

» జాతీయ ఖోఖో పోటీల నిర్వహణలో విజయవంతనికి కృషి చేసిన వారందరికీ ధన్యవాదాలు

» రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ సంఘ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి



**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 17**
కాజీపేట రైల్వే స్టేడియంలో ఈనెల 11 నుండి 15 వరకు జరిగిన జాతీయ ఖో ఖో పోటీల నిర్వహణ విజయవంతం అవ్వడానికి కృషిచేసిన సమిష్టి కృషి అభినందనీయమని, ప్రశంసనీయమని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ సంఘ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి అన్నారు. 58వ సీనియర్ జాతీయ ఖో ఖో పోటీలు ఐదు రోజుల పాటు చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి ఖో ఖో పోటీలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, శనివారం టేకులగూడెం లోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ సంఘ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ.. 58వ సీనియర్ జాతీయ ఖో ఖో పోటీలు నిర్వహించడంలో తమ అమూల్యమైన సహకారాన్ని అందించిన పత్రికా సాహోదరులు,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది,స్వచ్ఛంద సేవకులు, క్రీడాభిమానులు, ఇతర సంబంధిత శాఖల అధికారులకు నిర్వాహక కమిటీ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ముఖ్యంగా ప్రత్యేకంగా పోటీలకు విశేష ప్రచారం కల్పించి, క్రీడాకారుల ప్రతిభను ప్రజలకు చేరువ చేసిన పత్రికా సోదరుల పాత్ర మరువలేనిదని, అలాగే పోటీల నిర్వహణకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించి, శాంతియుత వాతావరణంలో పోటీలు జరగడానికి సహకరించిన మున్సిపల్ యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అందరి సహకారంతోనే 58వ సీనియర్ జాతీయ ఖోఖో పోటీలు ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా పూర్తయ్యాయి.భవిష్యత్తులో కూడా ఇలానే క్రీడల అభివృద్ధికి మీ అందరి సహకారం అందాలని ఆకాంక్షిస్తున్నట్లు చైర్మన్ జంగా రాఘవరెడ్డి తెలిపారు.

## హుజూరాబాద్ జిల్లా సాధన కై ఒక్కరోజు రిలే నిరాహారదీక్ష

**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 17**
హుజూరాబాద్‌ను కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ హుజూరాబాద్ జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో ఒకరోజు రిలే నిరాహారదీక్ష నిర్వహించారు. ఈ నిరాహారదీక్షలో ద్రావిడ సాంస్కృతిక కళామండలి అధ్యక్షులు రామంచ భరత్, కోరపెల్లి మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2016 నుండి హుజూరాబాద్ కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు నిరంతరం ఉద్యమాలు చేస్తూ తమ ఆకాంక్షను వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. హుజూరాబాద్‌ను జిల్లా కేంద్రంగా ప్రకటించకపోతే ఈ ప్రాంత అభివృద్ధి పూర్తిగా స్తంభించిపోయే ప్రమాదం ఉందని, అన్ని వర్గాల ప్రజలకు జీవనోపాధి అవకాశాలు కరువయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజనను శాస్త్రీయబద్ధంగా చేపడతామని ప్రకటించిన నేపథ్యంలో,




ప్రస్తుతం ఉన్న హుజూరాబాద్, జమ్మికుంట, కమలాపూర్, ఎల్కాతుర్తి, భీమదేవరపల్లి, హుస్నాబాద్, సైదాపూర్, శంకరపట్నం, వీణవంక, ఇల్లందకుంట, చిగురుమామిడి, అక్కన్నపేట మండలాలతో పాటు, కొత్తగా ఏర్పాటు చేయబోయే వావిలాల, చల్లూర్, చెల్పూర్, గొడిశాల, శనిగరం మండలాలను కలుపుకొని మొత్తం 17 మండలాలతో హుజూరాబాద్ జిల్లా ఏర్పాటు చేయడానికి అన్ని అర్హతలు కలిగి ఉందని వారు పేర్కొన్నారు.
ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఒకరోజు రిలే నిరాహారదీక్ష చేపట్టారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ జిల్లా సాధన జేఏసీ, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, డీటీఎఫ్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, పీజీహెచ్ఎం వేల్పుల రత్నం, భీమోజు సదానందం, కన్వీనర్ పొడిచెట్టి వెంకటరాజం, ముక్కెర రాజ, తునికి సమ్మయ్య, వేల్పుల ప్రభాకర్, రామ్ రాజేశ్వర్, ఆర్టీసీ రవీందర్, పులి జగన్నాథం, మాజీ ఎంపీపీ వెంకటరాజం, ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న మినీ సమ్మక్క సారలమ్మ జాతరల ఏర్పాట్లు

» నియోజకవర్గ పరిధిలోని 6 జాతరలలో హైమాస్ లైట్లు మంజూరు చేసిన ఎంపీ డా. కడియం కావ్య

» జాతరలోపు పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు

**భారతీయ వెలుగుచీఫ్ బ్యూరో, జనవరి 17**
ఈ నెల 10వ తేదీన స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని మినీ సమ్మక్క సారలమ్మ జాతరల ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో జాతర ప్రాంతాలలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులతో, జాతర కమిటీ సభ్యులతో, సర్పంచులతో చర్చించారు.


PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR (PLANNING): JANGAON DISTRICT
Present: Sri. Rizwan Basha Shaik, I.A.S.


Sd/-
District Collector (Plg)
Jangaon

జాతర ప్రాంతాలలో ఫార్మేషన్ రోడ్లు, విద్యుత్, త్రాగు నీరు, పారిశుధ్యం వంటి పనులు ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. ఈ సమీక్షలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్టేషన్ ఘనపూర్ మండలంలోని జిట్టేగూడెం, ఇప్పగూడెం మరియు చిల్పూర్ మండలం లోని గార్లగడ్డ తండ, లింగంపల్లి, శ్రీపతిపల్లి, చిల్పూర్ మినీ సమ్మక్క సారలమ్మ జాతరలలో ఎంపీ నిధుల ద్వారా హైమాస్ లైట్లు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు 6 జాతరలలో రూ. 9లక్షల రూపాయలతో 6 హైమాస్ లైట్లను మంజూరు చేయించారు. ఈ హైమాస్ లైట్లను జాతర లోపు ఏర్పాటు చేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంబంధిత అధికారులను, జాతర కమిటీలను ఆదేశించారు. 25వ తేదీలోపు అన్ని పనులు పూర్తి చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

## వార్డుల రిజర్వేషన్లపై ఉత్కంఠ ఆయా వార్డులపై నేతల్లో ఆందోళన

**– సమాచారం కోసం నేతలతో సంప్రదింపులు**

ఉమ్మడి జిల్లా మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల సందడి మొదలైంది. నిజామబాద్ జనరల్ మహిళకు రిజర్వ్ అయ్యింది. అయతే వార్డులు, ఇతర మున్సిపాలిటీల వివరాలు అందా÷-లసి ఉంది. ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు రిజర్వేషన్లపై ఆందోళన చెందుతున్నారు. గతానికి భిన్నంగా ఇప్పుడు రిజర్వేషన్లు కేటాయించే అవకాశం ఉండడంతో తమకు కలిసి వస్తుందో లేదోనని ఉత్కంఠకు గురవుతున్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా అధికారులు సోమవారం తుది ఓటరు జాబితాను ప్రకటించగా, ఇక రిజర్వేషన్ల ఖరారు మాత్రమే మిగిలి ఉండంతో అంతా ఎదురుచూశారు. ఇప్పుడు అవికూడా ఖరారు కావడంతో మెల్లగా రంగంలోకి దిగుతున్నారు. వారం రోజుల క్రితం ఓటరు జాబితా డ్రాఫ్ట్‌ను విడుదల చేసిన అధికారులు, సోమవారం ఫొటోలతో కూడిన తుది ఓటరు జాబితాను అధికారికంగా ప్రచురించారు. మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ స్టేషన్ల వివరాలు, బూత్‌లను ప్రకటించనున్నారు. ఓటర్లు, వార్డులు, పురుష, మహిళా ఓటర్ల వివరాలను ప్రకటించిన అధికారులు ఇప్పుడు రిజర్వేషన్లకు సంబంధించిన వివరాల సేకరణలో నిమగ్నమైనట్లు సమాచారం. ఉన్నతాధికారులు సమాచారం అడిగిన వెంటనే ఇవ్వడానికి వారు కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. ఆయా మున్సిపాలిటీలకు సంబంధించిన సమగ్ర సమాచారం తీసుకున్న రాష్ట్ర స్థాయి అధికారులు రాజధానిలోనే వాటిని ఖరారు చేయనున్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో అమలుచేసిన రిజర్వేషన్లు, జనాభా లెక్కల సమాచారాన్ని క్రోడీకరించి నిబంధనల ప్రకారం రిజర్వేషన్లను ఖరారు చేస్తారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను యూనిట్‌గా తీసుకొని రిజర్వేషన్లను ప్రకటిస్తారని తెలుస్తున్నది.ప్రతి మున్సిపల్‌లో వార్డులకు సంబంధించిన పూర్తి వివరాలను ఇప్పటికే సంబంధిత జిల్లా అధికారులు తీసుకున్నారు. రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు ఆయా మున్సిపాలిటీల్లో గత పాలక వర్గంలో ఉన్న రిజర్వేషన్లు, ఇప్పుడు ఉన్న ఓటర్ల వివరాల ఆధారంగా ఖరారు చేసే అవకాశం ఉన్నదని అధికారులు చెబుతున్నారు. ఆయా వార్డుల్లో పెరిగిన ఓటర్ల సంఖ్య, పెరిగిన కులాల వారీగా ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా ఇప్పటి రిజర్వేషన్లు ఉండనున్నాయి. పెరిగిన మున్సిపాలిటీల్లో వార్డుల సంఖ్య పెరుగుతుంది. దీని ఆధారంగా అక్కడ వార్డుల రిజర్వేషన్లు పూర్తిగా మారే అవకాశం ఉన్నదని అధికారులు పేర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో బీసీ, ఎస్సీ, ఎస్టీల వారీగా ఓటర్ల వివరాలను సేకరించడంలో అధికారులు బిజీగా ఉన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేళ రాష్ట్రాలకు హై అలర్ట్

**– ఉగ్రదాడుల నేపథ్యంలో కేంద్రం అప్రమత్తం**

గణతంత్ర దినోత్సవం-2026 సందర్భంగా అన్ని రాష్ట్రాలకు భద్రతా సంస్థలు హై అలర్ట్ ప్రకటించాయి. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీని లక్ష్యంగా చేసుకుని ఉగ్రదాడి జరిగే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఖలిస్థానీ, బంగ్లాదేశ్ కేంద్రంగా పనిచేసే ఉగ్ర గ్రూపులు ఢిల్లీ, హరియాణా, పంజాబ్, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్, ముంబై, హైదరాబాద్ సహా పలు ప్రధాన నగరాల్లో దాడులకు పాల్పడే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ బ్యూరో(ఐః) హెచ్చరించింది. ఆయా నగరాల్లోని రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఉగ్రమూకలు గగనతలం నుంచి డ్రోన్ల ద్వారా దాడులు జరిపే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని ముఖ్య ప్రాంతాల్లో మాక్‌డ్రిల్ నిర్వహిస్తూ నిఘా పెంచారు అధికారులు. ఇప్పటికే సుమారు 50,000 మందికి పైగా పోలీసులు, 65 కంపెనీల పారామిలిటరీ దళాలు ఢిల్లీలో మోహరించారు. గణతంత్ర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాల భద్రతా బలగాలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో పేర్కొంది.

## తిరుగు ప్రయాణంలో ఎపి ప్రజలు

**– ప్రయాణికులతో కిటకిటలాడిన బస్టాండ్లు**

సొంత గ్రామాల్లో సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్న ప్రజలు తిరిగి నగరబాట పట్టారు. ఏపీలోని వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు తిరుగు పయనం అయ్యారు. ఈ క్రమంలో రాష్ట్రంలోని ప్రధాన నగరాల బస్ స్టేషన్లు ప్రయాణికులతో నిండిపోయాయి. వివిధ ఆర్టీసీ బస్ కాంప్లెక్స్‌లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. ఇక.. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్న రూట్లలో ఏపీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. స్పెషల్ బస్సుల్లో కూడా సాధారణ ఛార్జీలే వసూళ్లు చేస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. దీంతో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించేందుకే ప్రజలు మొగ్గుచూపుతున్నారు. మరోవైపు విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ కొనసాగుతోంది. ఎన్టీఆర్ జిల్లా నందిగామ వై-జంక్షన్ వద్ద వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పాయి. సర్వీస్ రోడ్డుకు అధికారులు మరమ్మతులు చేశారు. ఆ ప్రాంతంలో తాత్కాలిక రోడ్లను వేశారు. దీంతో ఆ మార్గంలో ప్రయాణం సాఫీగా సాగుతోంది. వాహనాల సంఖ్య పెరిగినా ట్రాఫిక్ సమస్య లేకుండా ప్రయాణాలు ముందుకు సాగుతున్నాయి. అధికారులు డ్రోన్ కెమెరాలు, సీసీటీవీలతో ట్రాఫిక్ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

# కొత్తగూడెంలో సింగరేణి ఎగ్జిక్యూటివ్స్ క్రికెట్ టోర్నమెంట్ క్రిసెట్ 2025 నిర్వహణ

**మ్యాన్ ఆఫ్ ద సిరీస్,బెస్ట్ బౌలర్ గా నిలచిన ఎస్టిపిపి అధికారులను అభినందించిన ఎస్టిపిపి ఈడి. సిహెచ్. చిరంజీవి**

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 17:**
సింగరేణి ఎగ్జిక్యూటివ్స్ క్రికెట్ టోర్నమెంట్ క్రి సెట్ 2025 ను కొత్తగూడెం నందు జనవరి 9 నుండి జనవరి 11 వరకు నిర్వహించారు. ఈ టోర్నమెంట్ నందు కొత్తగూడెం ఏరియా జట్టు విజేతలుగా గెలుపొందగా, బెల్లంపల్లి ఏరియా జట్టు రన్నర్ అప్ గా నిలిచారు. గతంలో జరిగిన 2023 2024 టోర్నమెంట్స్ నందు బెల్లంపల్లి ఏరియా జట్టు



విజేతలుగా గెలుపొందారు . ప్రస్తుతం క్రి సెట్ 2025 టోర్నమెంట్ నందు బెల్లంపల్లి ఏరియా జట్టుకు సంబంధించి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ రత్నాకర్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ఎస్ టి టి పి, బెస్ట్ బౌలర్ డి. విష్ణువర్ధన్ రెడ్డి ఈ ఈ (ఈఅండ్ ఎం) ఎస్ టి పి పి, బెస్ట్ బ్యాట్స్మెన్ గా కిరణ్ డిప్యూటీ మేనేజర్ శ్రీరాంపూర్ ఏరియా, బెస్ట్ వికెట్ కీపర్ గా దావూద్ సీనియర్ సర్వే ఆఫీసర్, శ్రీరాంపూర్ ఏరియా వారు వివిధ టైటిల్స్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా జనవరి 17వ తేదీ న మన ఎస్టిపిపి కి సంబంధించిన మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అలాగే బెస్ట్ బౌలర్ టైటిల్స్ గెలుచుకున్న కె .అనంత రత్నాకర్, డి .విష్ణువర్ధన్ రెడ్డి లను ఎస్టిపిపి అధికారులకు ఎస్టిటిపి ఈడి చెన్న కేశవులు చిరంజీవి చేతుల మీద టోఫీ లు అందజేసి అభినందించారు. జట్టు తరపున ఎస్టిడిపి నుండి పాల్గొన్న అధికారులకు రన్నర్ అప్ ట్రోఫీ తీసుకువచ్చినందుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టిపిపి ఈడి సిహెచ్ .చిరంజీవి జిఎం నరసింహారావు జిఎం పిసిఎస్ అండ్ మదన్మోహన్, ఏజీఎం (ఎఫ్ అండ్ ఏ) సిహెచ్ మురళీధర్ ,ఎస్ఓ టు ఈడి కె .వెంకటయ్య, సేఫ్టీ అధికారి పులి రమేష్, ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ మురళి, ఎకౌంట్స్ ఆఫీసర్ ఎండి మోబిన్ పాల్గొన్నారు.

# చెన్నూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కు ఘనంగా సన్మానం

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిది జనవరి 17:**
మంచిర్యాల జిల్లా చెన్నూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కోటపల్లి మండలశీ, నాగంపేట గ్రామ, మాజీ సర్పచ్ నాగంపేట ముద్దుబిడ్డ,మహేష్ ప్రసాద్ తివారి ని ఘనంగా సన్మానించిన నాగంపేట కాంగ్రెస్ నాయకులు. చెన్నూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్నిక కావడంతో కోటపల్లి మండలశీ లోని కాంగ్రెస్ కార్యకర్తలు సంతోచించారు .ఈ ఎన్నిక రైతు వర్గాల్లో కొత్త అసలు రేకెత్తించాయి కాంగ్రెసు శ్రేణుల్లో ఉత్సాహం ఉప్పొంగింది. ఈ నేపథ్యంలో నాగంపేట గ్రామ సర్పచ్ విశాల్ తివారి, వార్డ్ మెంబర్స్ గాంధార్ల రజితసంతోష్, పన్నల పెద్ద మల్లేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అన్నాల సంతోష్, పర్సబోయిన అశోక్, పార్సబోయిన మల్లయ్య, బారం మల్లయ్య, పార్శబోయిన రాజన్న, బారం లింగస్వామి,.రాజన్న, గడ్డం మధునయ్య, పన్నల



సమ్మయ్య ఉడుత సంతోష్ .. లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్ ప్రసాద్ తివారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువ తో ఘనంగా సన్మానించరు, అంనంతరం ఒకరికోకరు స్వీట్స్ కేక్స్ కట్ చేసి తినిపించుకుంటూ విజయాన్ని ఉస్తహంగా జరుపుకున్నారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన మహేష్ తివారీని మా నాగంపేట గ్రామస్తుడని నాగంపేట గ్రామస్తులు ఎంతో ఆనందపడుతూ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సాధారణ అభినందన మించి, చెన్నూరు వ్యవసాయ శాఖ మార్కెట్ లో కొత్త పాలనకు నంది పలికిన ఘట్టంగా మారింది.రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత చైర్మన్ పై ఉందని అభిప్రాయపడ్డారు.సన్మానం అనంతరం మహేష్ ప్రసాద్ తివారి మాట్లాడుతూ తనపై పెట్టిన విశ్వాసాన్ని మాటల తో కాదు పని తనంలో నిరూపిస్తానని దృఢంగా ప్రకటించారు. రైతులే తన కార్యాచరణకు కేంద్రబిందువని మంచి పాలన అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. చెన్నూరు వ్యవసాయ శాఖ మార్కెట్ ను ఆదర్శ మార్కెట్ గా తీర్చిదిదేదుకు ఎలాంటి వెనుకడుగు వేయబోనని వాక్యానిచారు ఈ విజయ సంబరాలు నాగంపేట తో పాటు పరిసర గ్రామాల్లో సంబరం చేసుకున్నాయి. ఇక మార్కెట్ పాలనాలో స్పష్టమైన మార్పులు కనిపించనున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తు సంతోచించారు.

# నేడే( ఆదివారం) దివ్య భద్రాద్రిలో లోక కళ్యాణార్ధం నిర్వహిస్తున్నగోదావరి హారతి.

**భారతీయ వెలుగు న్యూస్ జనవరి 17 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ చొరవతో దివ్య క్షత్రం భద్రాచలం గోదావరి నదికి ప్రతివారం నిర్వహిస్తున్న గోదావరి హారతి జనవరి 18వ తేదీఆదివారం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.
ఆదివారం నిర్వహిస్తున్న గోదావరి హారతి మహత్కార్యం ఈ క్రింద తెలిపిన విధంగా జరుగుతుందని పురోహితులు తెలిపారు.గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభ మై.వెంటనే గోదావరి నీ టి టితో కలశపూజ, జైశ్రీ రామ్ వచ్చే విధంగా 108 ప్రమిదలతో దీపారాధన.భక్తుల చే పూజా సామాగ్రి స్పృసింప చేయుట,భక్తులచే శ్రీరామాయన మహఅంటూ 108సార్లు చెప్పి0చుట.హారతి ముగిసే ముందు శాంతి మంత్ర పటణ చేయుట.శ్రీసీతారామచంద్రస్వామి వారికి 12 సార్లు,





గోదావరి మాతకు 21సార్లు హారతి సమర్పించుట జరుగుతుంది.సాయంత్రం 5.30ని 6:30 వరకు జరిగే ఈ గోదావరి హారతి పుణ్యకార్యంలో అధిక సంఖ్యలో స్థానికులు, భక్తులు పాల్గొని రామానుగ్రహంతో గోదావరి మాత శుభాశీస్సులు పొందగలరని నిర్వాహకులు తెలిపారు. హారతి అనంతరం ప్రసాద పంపిణీ జరుగుతుంది.
ఆదివారం గోదావరి హారతి సందర్భంగాపు రోహితులు రామావఝుల రవికుమార్ పులిహార ప్రసాదం చేయిస్తున్నారు.ప్రతివారం నిర్వహిస్తున్న గోదావరి హారతి సందర్భంగా ప్రసాదం చేయించు దాతలు, ముందుగా తెలియచేయాలని పురోహితులు తెలిపారు.

# మదనపల్లి పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు సమగ్ర కార్యాచరణ అమలు చేయాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**భారతీయ వెలుగు న్యూస్, మదనపల్లి, జనవరి 17:**
మదనపల్లి పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు సమగ్ర కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.
మదనపల్లి లో పెరుగుతున్న వాహన రద్దీని నియంత్రించి ప్రజలకు సులభమైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ట్రాఫిక్ నియంత్రణపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తో కలిసి పోలీస్ మరియు ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ తో...
మదనపల్లి లో ట్రాఫిక్ సమస్య నేపథ్యంలో పట్టణంలోని ప్రధాన రహదారులు, బస్ రూట్లు, పార్కింగ్ సమస్యలు, ఎన్క్రోచ్‌మెంట్లు, వన్-వే విధానం తదితర అంశాలపై సమీక్షంచారు.



పట్టణంలోకి భారీ వాహనాలు మరియు ప్రైవేట్ బస్సులు మరియు లారీలు, ప్రవేశించడం వల్ల ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయని, దీన్ని నియంత్రించేందుకు పట్టణ శివార్ల లోనే బస్సుల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలను గుర్తించాలని, పట్టణం లోని ప్రధాన రోడ్డులు కడప --- రాయచోటి, తిరుపతి, బెంగళూరు మార్గాల నుంచి వచ్చే బస్సులకు ప్రత్యేక రూట్లు కేటాయించి, నియంత్రణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పట్టణంలోని ముఖ్య రహదారుల్లో ఎన్క్రోచ్‌మెంట్లను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో తొలగింపు, ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఎనిమిది గంటల వరకు భారీ వాహనాలపై పరిమితులు విధించడం, అవసరమైన చోట్ల తక్కువ వ్యయంతో తాత్కాలిక డివైడర్లు ఏర్పాటు చేయడం, ముఖ్యమైన కూడలిలో ట్రాఫిక్ సంకేతాలు మరియు ముఖ్యజంక్షన్ల వద్ద ఎంట్రీ--ఎగ్జిట్ నియంత్రణ మరియు మదనపల్లి నుండి విజయవాడ, హైదరాబాద్ వైపు వెళ్ళే ప్రైవేట్ బస్సు వారు ప్రధాన కూడలిలో ఎక్కువ స్టాపింగ్స్ లో నిలవకుండా తక్కువ స్టాపింగ్స్ ఏర్పాటు చేసుకొని ప్రయాణికులను ఎక్కించుకునే విధంగా ఏర్పాటు చేయడం, ప్రధాన మార్గాలలో ద్విచక్ర వాహనాల పార్కింగ్ పై నియంత్రణ, తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. ప్రైవేట్ బస్ ఆపరేటర్లు, ట్రావెల్స్ నిర్వాహకులు, డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి కొత్త ట్రాఫిక్ విధానంపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మదనపల్లి డీఎస్పీ ఎస్.మహేంద్ర, ట్రాఫిక్ సిఐ గురునాథ్, వన్ టౌన్, టూ టౌన్ సిఐలు రాజారెడ్డి, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# దేవరాపల్లిలో అంగరంగా వైభవంగా సంక్రాతి సంబరాలు

**భారతీయ వెలుగు న్యూస్ జనవరి తేది 17**
సందడి సందడి పండుగ
సంక్రాతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా,జికె వీధి మండలం,దేవరాపల్లిలో సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు ఆద్వర్యంలో సంక్రాతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి.బోగి, మకర సంక్రాతి, కనుమ మూడురోజుల పాటు గ్రామంలో మహిళలకు ముగ్గులపోటిలు, కుర్చీ ఆట, పురుషులకు విలు విద్య,పిల్లలకు డాన్స్ మరియు పరుగు పందెం పోటీలను నిర్వహించి బహుమతులు ప్రధాన చేయడం జరిగింది. ముగ్గుల పోటిలలో పాల్గొన్న మహిళలందరికి ప్రైమ్9 చానల్ వారి ఆద్వర్యంలో సిఎంఆర్ వారు చీరలు బహుమతులుగా అందించారు.ఈ కార్యక్రమంలో భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షలు మొట్టడంరాజబాబు,



వైయస్సార్సీపీ పంచాయతీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, దేవరాపల్లి మాజీ వైస్ సర్పంచ్ కుమారి,తెదేపా మండల ఉపాధ్యక్షడు పాడి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ గడుతూరి బాబురావు, బిపియం లకే లక్ష్మణరావు, ఉపాధ్యాయులు దేవరాజు రామరాజు,పాడి రమేష్, సాగిన బుజ్జిబాబు,వైయస్సార్సీపీ నాయకులు కుమ్మరి రవి, కుమ్మరి రామలింగం, కూటమి నాయకులు, మహిళలు,యువత, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వేలాల గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 17:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం లోని వేలాల గ్రామంలో గ్రామ సర్పంచ్ లిడేగ స్వప్న నగేష్,ఉప సర్పంచ్ సుందిళ్ల రాజలింగు ఆధ్వర్యంలో లిప్రతిమ హాస్పిటల్లికరీంనగర్ వారి సౌజన్యంతో శనివారం రోజున ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మందికి ఓపి చూసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే ఉచిత పరీక్షల నిమిత్తం 40 మందిని హాస్పిటల్ కి రిఫర్ చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ ,కార్యదర్శి , ప్రతిమ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్



కౌశిక్ ,మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ జనగామ నాగరాజు ,సంతోష్ ,సదానందం ,మరియు హాస్పటల్స్ డాక్టర్ల బృందం,అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ షెడ్యూల్ కులాల కమిటీ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ని సన్మానించిన పెగడపల్లి సర్పంచ్ రామగిరి రాము,

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతిని ధి జనవరి 17:**
మంచిర్యాలలో సెవెన్ హిల్స్ పాఠశాలకు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చినటువంటి ఎస్సీ కమీషన్ జాతీయ సభ్యులు రామచందర్ అన్న ని ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసిన పెగడపల్లి సర్పంచ్ రామగిరి రామన్న కార్యక్రమంలో పాల్గొన్నరు. అంబేద్కర్ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షరాలు మద్దెల భవాని, జిల్లా నాయకురాలు కామెర అనూష, బీసీ నాయకులు కృష్ణమూర్తి, ఎంఆర్పిఎస్ జైపూర్ మండల్ ప్రధాన కార్యదర్శి రామగిరి మధు,



అంబేద్కర్ సంఘం నాయకులు గంగాధరి మధు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అతిధి అధ్యాపకుల భర్తీ కై దరఖాస్తులకు ఆహ్వానం

**భారతీయ వెలుగు న్యూస్: లక్షట్టిపేట:జనవరి 17 :**
పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఇంటిగ్రేటెడ్ బి.ఎ. బి.ఎడ్. (×త్వస్త్రతీష్వం దీ:ూా దీ.జు౹. జు/వీ) భోధించుటకు అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. మహాత్మా సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీల వివరాలు పొలిటికల్ సైన్సు 01, సైకాలజీ 01. సంబంధిత సబ్జక్ట్ లో పి.జి. లో 55 శాతం మార్కులతో బి.ఎడ్., సెట్, నెట్, డాక్టరు అఫ్ ఫిలాసఫీ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుంది



అని తెలియజేశారు. ఆసక్తి కలిగినవారు దరఖాస్తులను ఈ నెల 22 తేదీలోపు సంభందిత ధ్రువపత్రాలతో కళాశాలలో ఆఫీస్ లో సమర్పించాలని సూచించారు.

# డిండి 108 అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ

**భారతీయ వెలుగు న్యూస్ జనవరి 17: డిండి :-**
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ ను నల్లగొండ జిల్లా ఎగ్జిక్యూటివ్ మేనేజర్ పల్లావుల మధు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు.వాహనంలోని పరికరాల పనితీరు,రికార్డులను పరిశీలించారు.విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ అత్యాధునిక వైద్య సౌకర్యాలు కలిగిన అంబులెన్స్ ను మండల ప్రజలు,అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారందరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది ఈఎంటి శంకర్, పైలెట్ చంటి పాల్గొన్నారు.



*పరికరాల పనితీరు,రికార్డులను తనిఖీ చేస్తున్న 108 ఎగ్జిక్యూటివ్ మేనేజర్ మధు*

# పరికరాల పనితీరు,రికార్డులను తనిఖీ చేస్తున్న 108 ఎగ్జిక్యూటివ్ మేనేజర్ మధు

## తర్నికల్ తండా హనుమాన్ దేవాలయం గోపురం నిర్మాణం కోసం 100 బస్తాల సిమెంట్




**కల్వకుర్తి భారతీయ వెలుగు న్యూస్ జనవరి 17**
మరియు దేవాలయం లోపల టైల్స్ వేయడం కోసమై వెల్దండ మండలం పోచమ్మ తండాకు చెందిన రాథ్లవత్ అజిత్ ను తానే సాయంగా వచ్చి దేవాలయాని పరిశీలించి ఆర్థిక సహాయం చేయడం జరిగింది అజిత్ నాయక్ ను తర్నికల్ తండా సర్పంచ్ లచ్చు నాయక్ ఉపసర్పంచ్ మునియా నాయక్ గుండ్య నాయక్ శ్రీను నాయక్ రవి నాయక్ సక్రు నాయక్ సన్మానించడం జరిగింది

TGTEL/26/A0320
BVBV భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం జనవరి 18, 2026

# గ్రామ సచివాలయాలు ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి-జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**పి.టి.యం మండలం, కాట్నగల్లు గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...**

**భారతీయ వెలుగు న్యూస్,మదనపల్లి, జనవరి 17:**





గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. పి.టి.యం మండలం కాట్నగల్లు గ్రామ సచివాలయాన్ని శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మిత తనిఖీ నిర్వహించారు.

ఈ తనిఖీ లో భాగంగా సచివాలయం లోని హాజరు పట్టిక, వి.ఆర్.ఓ కి సంబంధించిన రిజిస్టర్లను తనిఖీ చేశారు. సచివాలయంలోని విఆర్ఓ, సర్వేయర్ లతో జిల్లా కలెక్టర్... గ్రామంలో రెవెన్యూ శాఖ కు సంబంధించిన సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. దారి సమస్యలు, రీ సర్వే, మ్యుటేషన్ లు, తదితర రెవెన్యూ శాఖ కు సంబంధించిన సమస్యలు అన్ని గ్రామ సచివాలయం లోనే పరిష్కారం అయ్యే దిశగా పని చేయాలని, ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రం మరియు జిల్లా అధికారుల చుట్టూ తిరగకుండా వారి సమస్యలు గ్రామ స్థాయి లోనే ప్రజా పరిష్కారాల వేదిక నందు వారి సమస్యలను పరిష్కరించాలని, జిల్లా సచివాలయం నుండి అందుతున్న అర్జీల పై వెంటనే స్పందించి బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా నిర్దేశించిన సమయంలోనే పరిష్కరించే దిశగా పని చేయాలని సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. పంచాయతీ సెక్రటరీ తో మాట్లాడుతూ.... గ్రామంలో ప్రతిరోజు ఇంటింటి చెత్త సేకరణ జరుగుతోందా లేదా, మూడు నెలలకు ఒకసారి పంచాయతీ వాటర్ ట్యాంక్ ను శుభ్రం చేశారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో చెత్త సేకరించే సమయంలో ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇచ్చే విధంగా వారికి అవగాహన కల్పించి చెత్తను ప్రతి రోజు సేకరించాలని తద్వారా చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా పాటించాలని గ్రామానికి సరఫరా చేస్తున్న నీళ్ల ట్యాంకు ప్రతి మూడు నెలలకి ఒక సారి శు భ్రపరచి ప్రజలకు మంచి నీరు అందించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాల ద్వారా ఏర్పాటుచేసిన ప్రభుత్వ సేవలు అన్నిటిని ప్రజలకు సులభతరంగా అందజేయాలన్నారు. దీనితోపాటు రైతులకు తక్కువ పెట్టుబడితో లాభసాటి వ్యవసాయంనకు అవసరమైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించే విషయంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ పాత్ర కీలకమన్నారు. సచివాలయ సిబ్బంది అందరూ ఉదయం మరియు సాయంత్రం ఫేస్ అటెండెన్స్ కచ్చితంగా వేయాలని ఆదేశించారు.

# గొబ్బెమ్మ ఉత్సవాల్లో జనసేన నేతలు





**ఒంటిమిట్ట, భారతీయ వెలుగు న్యూస్, జనవరి 17:**

ఒంటిమిట్టలో సంక్రాంతి పండుగ చివరి రోజున గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే గొబ్బెమ్మ ఉత్సవాలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో జనసేన పార్టీ నాయకులు పాల్గొని పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఆవుల బాలయ్య గారి నిత్యానంద రెడ్డి, యనమదాల కిరణ్ కుమార్, మల్లేశ్వర రెడ్డి, ఆయవారయ్య, రైల్వే స్టేషన్ కుమార్ తో పాటు పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు గొబ్బెమ్మ ఉత్సవాల్లో పాల్గొని మహిళలు, యువత, గ్రామస్థులతో కలిసి పండుగను ఆనందంగా జరుపుకున్నారు. మహిళలు ఏర్పాటు చేసిన గొబ్బెమ్మలను సందర్శించి వారి ఉత్సాహాన్ని ప్రశంసించారు.

గ్రామీణ జీవనశైలికి ప్రతీకగా నిలిచే గొబ్బెమ్మ ఉత్సవాలు తరతరాలుగా కొనసాగుతున్న గొప్ప సంప్రదాయమని ఈ సందర్భంగా జనసేన నాయకులు పేర్కొన్నారు. ఆధునికత పేరుతో ఇలాంటి సంప్రదాయాలు కనుమరుగవుతున్న తరుణంలో వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.

ఈ తరహా ఉత్సవాలు గ్రామాల్లో సామాజిక ఐక్యతను పెంపొందించడమే కాకుండా, మహిళల సాంస్కృతిక ప్రతిభను వెలుగులోకి తీసుకువస్తాయని వారు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా యువత ఈ సంప్రదాయ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో జనసేన నాయకులు గ్రామ ప్రజలను ఆత్మీయంగా పలకరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# బ్రదర్ జోసఫ్ తంబి ధన్యజీవి - బిషప్ జోసఫ్ రాజారావు

**గన్నవరం భారతీయ వెలుగు ప్రతినిధి సురేష్**





ఏసుక్రీస్తును సంపూర్ణముగా అనుసరించిన బ్రదర్ జోసఫ్ తంబి ధన్యజీవి అని విజయవాడ మేత్రాసనం పీఠాధిపతులు మహాఘన జోసెఫ్ రాజారావు తెలగతోటి తెలిపారు. కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం, మానికొండ గ్రామములో బ్రదర్ జోసప్ తంబీ 81వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.విజయవాడ మేత్రానులు మహా, ఘన తెలగతోటి రాజారావు ఐణ, ావీవీ, విజయవాడ మేత్రాసన పీఠాధిపతులు దివ్య పూజా బలిని సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జోసఫ్ తంబి నిజమైన దైవ సేవకునిగా జీవించి గొప్ప ఫ్రాన్సిస్ మఠవాసిగా కీర్తి పొందారన్నారు. బ్రదర్ జోసఫ్ తంబికి మానికొండ గ్రామంతో ప్రత్యక్షముగా విడదీయరాని అనుబంధం కలిగి ఉన్నారన్నారు. మానికొండ పరిసర ప్రాంతంలో ఏసుక్రీస్తు విశేష బోధనలను విస్తృతంగా ప్రచారం చేశారన్నారు. ఆయన జీవించి ఉండగా ఎన్నో అద్భుతాలు చేసారని, కుల, మత బేధాలు లేకుండా అందరిని ఆదరించాడు, ప్రేమించాడు. సామాన్య ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారితో కలిసి,మెలసి జీవిస్తూ సమయానుకూలంగా దైవ వాక్యం బోధించేవారు అన్నారు .అందుకే నేడు ఆయనను ఒక పునీతునిగా ఆదరిస్తున్నారు. తంబి పెద్దఅవుటపల్లి విచారణలో పనిచేస్తూ పరిసర ప్రాంత గ్రామాలైన కేసరపల్లి ఉప్పులూరు మానికొండ,తుట్టగుంట, ఆనందపురం, కొయ్యగూరపాడు, వట్లూరు తన బోధనలతో సామాన్యులకు దగ్గరయ్యాడు. బ్రదర్ జోసఫ్ తంబి అద్భుత వైద్యుడు,గొప్ప సంఘ సంస్కర్త, దైవ సేవకుడు అని కొనియాడారు. 1945 జనవరి 6వ తేదీన మానికొండ వచ్చిన బ్రదర్ జోసఫ్ తంబి జ్వరంతో ఆయన చివరి రోజులు ఇక్కడే గడిపారని పేర్కొన్నారు. బ్రదర్ జోసఫ్ తంబి మరణానంతరం కూడా నేటికీ లక్షలాది మందిని దైవం వైపు మళ్లించగలుగు తున్నారు. సమాజానికి ఆయన చేసిన ఆధ్యాత్మిక సేవకు గుర్తింపుగా 2007 జూన్24న దైవ సేవకుడు బిరుదుతో వాటికన్ (తిరు సభ) సత్కరించింది. పూజలో బ్రదర్ జోసఫ్ తంబి గాయక బృందం, మానికొండ గాయక బృందం ఆధ్యాత్మిక గీతాలను ఆలపించారు. పూజానంతరం, బిషప్ తెలగ తోటి జోసెఫ్ రాజారావును కీర్తి శేషులు చింతగుంట జోజియ్య కుటుంబ సభ్యులు రెవరెండ్ ఫాదర్ సీహెచ్ సురేష్ బాబు,విచారణ గురువులురెవరెండ్ ఫాదర్ లింగతోటి రత్న కిషోర్ సంఘ పెద్దలు, మరియు దళ,సభ్యులు,గాయక బృందం ఘనంగా సత్కరించి తంబి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా గురువారం

మధ్యాహ్నము 12 గంటలకు జోసెఫ్ తంబీ దేవాలయ ప్రాంగణములో జరిగిన అన్నసంతర్పణలో 25,00 మందిభక్తులు పాల్గొన్నారు. మధ్యాహనము 3 గంటలకు పళు ఫలముల వేలంపాట అనంతరము సాయంత్రం 6 గంటలకు తేరు ప్రదక్షణ,తంబి చిత్రపటం మానికొండ పురవీధులలో వైభవంగా ఊరేగించారు.రాత్రి 9 గంటలకు బ్రదర్ జోసఫ్ తంబి నాట్యమండలి వారిచే మగ్ధలేనా మరియా అనే బైబిల్ నాటక ప్రదర్శన జరిగింది.ఈ కార్యక్రమములో ఉపదేశి ఇట్ట జోసెఫ్,మానికొండ గ్రామప్రజలు మరియదళ సభ్యులు,సంఘ పెద్దలు

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వివరాలు.

**భారతీయ వెలుగు న్యూస్ గుడివాడ ప్రతినిధి. జనవరి.17.**



గుడివాడ పట్టణం పాటిమీద జగన్నాధపురం లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ప్రతి శనివారం తలనీలాలు సమర్పించే భక్తులకు మరియు దూరప్రాంత భక్తులకు నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమమునకు శాశ్వత అన్నదాన విరాళముగా శ్రీ త్రిపురనేని పద్మావతి గారు మరియు శ్రీ వెంకటేశ్వర వరప్రసాద్ గారు 10,116/- మరియు కీర్తిశేషులు బొప్పన సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం వారి కుమారుడు స్వతంత్ర కుమార్ - స్వాతి దంపతులు రూ.11,111/- మరియు శ్రీ ద్రోణవల్లి మల్లికార్జున రావు , ద్రోణవల్లి శ్రీకాంత్ - తులసీ దంపతులు రూ.11,111/- వెరసి రూ. 32,338/- ముప్పై రెండు వేల మూడు వందల ముప్పై ఎనిమిది రూపాయల నగదు సొమ్మును ఆలయ కార్య నిర్వహణ అధికారి కందులు వేణుగోపాలరావు మరియు ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీ లింగం శివరామ ప్రసాద్ (చిట్టి బాబు) చేతుల మీదుగా ధర్మకర్తల మండలి సభ్యుల సమక్షంలో అందజేసియున్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మరియు ఉత్సవ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ దానాలలో గొప్పది అన్నదానం అని, శ్రీ స్వామి వారి దేవస్థానంలో ప్రతి శనివారం తలనీలాలు సమర్పించిన భక్తులకు మరియు దూరప్రాంత భక్తులకు ప్రథమ పాత్ర వహిస్తూ సదరు అన్నదాన కార్యక్రమము అత్యంత వైభవోపేతముగా భక్తుల సహాయ సహకారములతో నిర్వహించడం జరుగుచున్నది అని అంధులకు సహకరిస్తున్న ప్రతి ఒక్క భక్తునికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేసినారు. సదరు నగదు సొమ్మును దేవస్థాన పేరును గల బ్యాంకు నందు ఎఫ్. డి. ఆర్. గా జమ చేసి ప్రతి సంవత్సరం అందుపై వచ్చు వడ్డీ ద్వారా అన్నదాన కార్యక్రమము నిర్వహించబడుచున్నదని తెలియజేసినారు.

# ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ల దోపిడీపై ఫిర్యాదు:

**భారతీయ వెలుగు న్యూస్, మదనపల్లి, జనవరి 17:-**



అన్నమయ్య జిల్లా మదనపల్లి లోని ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లు పేద ప్రజల నుంచి నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా పేద ప్రజల రక్తాన్ని పీల్చుతున్నాయని, వీరికి కొందరు ప్రభుత్వ వైద్యులు వత్తాసు పలుకుతున్నారని బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు పునీత్ ఫిర్యాదు చేశారు. శనివారం మదనపల్లి డి ప్యూటీ డి.ఎం.హెచ్.ఓ ను కలిసి అవినీతి అక్రమాలపై వినతిపత్రం అందజేశారు. ?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

వైద్యుల కమీషన్ల దందా: మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కొందరు వైద్యులు ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ల నుండి భారీగా కమీషన్లు తీసుకుంటూ, చిన్నపాటి వ్యాధులకు కూడా సీటీ, ఎంఆఐ, గర్భ వతుల కు అనవసరంగా స్కానింగ్‌లు రాస్తున్నారని ఆరోపించారు.

మీఖ నిబంధనల ఉల్లంఘన:
ప్రభుత్వ ఆస్పత్రిలోనే ఉచితంగా లేదా తక్కువ ధరకే స్కానింగ్ సదుపాయాలు (ఒప్పందాలు) అందుబాటులో ఉన్నప్పటికీ, వాటిని రోగులకు సూచించ కుండా ఉద్దేశ పూర్వకంగా ప్రైవేట్ సెంటర్లకు పంపిస్తున్నారని మండిపడ్డారు.

అధిక ధరల వసూలు: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లలో సామాన్య, పేద ప్రజల వద్ద నుండి వేల రూపాయలు దండు కొంటూ.. అడ్డగోలుగా దోపిడీకి పాల్పడుతున్నాడని పేర్కొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం: గతంలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా, తనిఖీల పేరుతో వచ్చే కొందరు అధికారులు స్కానింగ్ సెంటర్ల యాజమాన్యాల వద్ద మామూళ్లు తీసుకుని వెను తిరుగుతున్నారే తప్ప, వారిపై ఎటువంటి కేసులు నమోదు గానీ చర్యలు తీసుకోవడం గాని లేదని విమర్శించారు.

బహుజన యువసేన డిమాండ్స్:
“పేద ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేస్తున్న స్కానింగ్ సెంటర్లతో పాటు వారితో కుమ్మక్కైన ప్రభుత్వ వైద్యులపై తక్షణమే విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలి.. లేని పక్షంలో బహుజన యువసేన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పునీత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి వై ఎస్ నాయకులు నవీన్, ఆది, శశి, వినయ్, సాయికుమార్, కర్ణ, వెంకటేష్, లోకేష్, జగదీష్,

# నాగ వెంకట జాహ్నవి రెడ్డి 8, వ పుట్టినరోజు సందర్భంగా భారీ అన్నదానం

**రైల్వే కోడూరు భారతీయ వెలుగు న్యూస్ జనవరి 17**





ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా, ఓబులవారి పల్లి మండలం, చిన్న ఓరంపాడు గ్రామ నివాసులైన ముక్కా ఆది నారాయణ రెడ్డి మరియు శ్రీమతి ముక్కా. రామ సుబ్బమ్మ గార్ల మనుమరాలు, అలాగే ఎన్.ఆర్.ఐ లండన్ నివాసులు గొప్ప దయా హృదయం గల ముక్కా. పూర్ణ చంద్ర రెడ్డి మరియు శ్రీమతి ముక్కా. శిరీష గార్ల ఏకైక ముద్దుల కుమార్తె చిన్నారి నాగ వెంకట జాహ్నవి రెడ్డి కి 8వ జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు 18/01/2026 మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్నదాన కార్యక్రమం జరిపిస్తున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి, డైరెక్టర్ లోకేష్ బాబు, వర్కింగ్ మేనేజర్ వర్కింగ్ మేనేజర్ దట్టమ్ రఘురామయ్య, వంట ఏజెన్సీ ఆర్గనైజర్ ముంతాజ్ బీబీ చాన్, జీవనజ్యోతి ఆనంద నిలయం భగవద్గీత బోధకులు విజయభారతిరెడ్డి, విశ్రాంత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మక రెడ్డి మొదలగువారు ఒక ప్రత్యేక ప్రకటనలు పత్రికారంగానికి తెలిపారు

పుట్టినరోజులకు పెళ్లిరోజులకు మరి ఎన్నో శు భకార్యాలకు అన్నదానం జరిపించదలచిన వారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ప్రత్యేకంగా తెలిపారు

# విద్యావ్యాప్తికి తమ వంతు కృషి- ఫాదర్ చింతగుంట సురేష్ ఉంగుటూరు:



**గన్నవరం భారతీయ వెలుగు ప్రతినిధి సురేష్**



పేద వర్గాల్లో విద్యా వ్యాప్తికి తమ వంతు కృషి చేస్తున్నట్లు రెవరెండ్ ఫాదర్ చింతగుంట సురేష్ అన్నారు. కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం మానికొండకు చెందిన ఏపీఎస్ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి చింతగుంట జోజియ్య జ్ఞాపకార్థం గ్రామంలోని 247 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు, పెన్సిళ్లు జోజియ్య సతీమణి చింతగుంట మేరీ కనక చంటి,కుటుంబ సభ్యుల చేతులు మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఫాదర్ చింతగుంట సురేష్ మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. చిన్నారులు తమ లక్ష్యసాధనకు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చిన్ననాటి నుండి బాగా చదివి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. చింతగుంట జోజియ్య విద్యపై మక్కువతో ఆయన మొదటి నుండి స్థానిక పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు పలకలు, నోటు పుస్తకాలు,పెన్నులు, పెన్సిల్లు ఉచితంగా పంపిణీ చేసేవారని, విద్యతోనే పేదల తలరాతలు మారుతాయని,నమ్మి ఆయన చేపట్టిన ఈ సామాజిక సేవా కార్యక్రమం ప్రతిఏటా నిరంతరాయంగా కొనసాగించడానికి కుటుంబ సభ్యులు సంకల్పించడం హర్షణీయం అన్నారు. విశ్రాంత ఉపాధ్యాయుడు పరసా ఇస్మాయేలు మాట్లాడుతూ ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగిగా ప్రజలకు మెరుగైన సేవలు అందించిన చింతగుంట జోజియ్య మరణానంతరం కూడా ప్రజల మనసుల్లో నిలిచి ఉండేలా వారి కుటుంబ సభ్యులు ఆయన చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో దాత చింతగుంట మేరీ కనక చంటి,కుటుంబ సభ్యులు చింతగుంట సతీష్,బోయిన సుభాష్ చెంద్ర బోస్ మట్టా సుప్రజా,కంకిపాటికీర్తి. మరియు కీర్తన.కాంధ్రు సౌజన్య.గ్రామస్తులు , విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ భ్రమరాంబమల్లేశ్వరస్వామికి రుద్రాభిషేకం మరియు గ్రామోత్సవం.

**భారతీయ వెలుగు న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 16 ద్వారకాతిరుమల .**





ప్రముఖ పుణ్యక్షత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన క్షత్రపాలకుని గా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబమల్లేశ్వర స్వామి ఆలయంలో ముందుగా ఆలయాన్ని మామిడి తోరణాలతో అరటి బోదెలు పచ్చి పూల తో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

మాస శివరాత్రి సందర్భంగా స్వామివారికి శనివారం మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయాన్నే గణపతి పూజ అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. రాత్రి ఆలయం ఆవరణలో నంది వాహనంపై స్వామి, అమ్మవార్లను ఉత్సవ మూర్తులను ఉంచి అర్చకులు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి హారతులు ఇచ్చారు. అనంతరం పురవీధుల్లో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు.

# 19న జరిగే మహాకార్మిక ప్రదర్శన, సభను విజయవంతం చేయాలి

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 17**

జీప్ జాత ద్వారా సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపు దేశవ్యాప్తంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజావ్యతిరేక చట్టాల రద్దు కోసం చేపడుతున్న ఉద్యమంలో భాగంగా ఈ నెల 19వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న మహాకార్మిక ప్రదర్శన, సభను విజయవంతం చేయాలని సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలు జీప్ జాత ద్వారా పిలుపునిచ్చాయి.

నాలుగు లేబర్ కోడ్స్, వీబీ రామ్ జి చట్టం, జాతీయ విత్తన బిల్లు, విద్యుత్ సవరణ బిల్లు వంటి కార్పొరేట్ అనుకూల చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ఉద్యమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహిస్తూ జీప్ జాతలు చేపట్టి, 19న జిల్లా కేంద్రానికి పెద్ద సంఖ్యలో కార్మికులు, రైతులు, ప్రజలు తరలిరావాలని కోరారు.

శనివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్ మాట్లాడుతూ, గత 11 ఏళ్లుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల



హక్కులను కాలరాస్తూ, రాష్ట్రాల అధికారాలను హరిస్తోందని విమర్శించారు. 1991లో దేశ సంపదలో ఒక్క శాతం వాటా ఉన్నవారు నేడు 162 కుటుంబాలుగా మారి దేశ సంపదలో 25 శాతం తమ ఆధీనంలో ఉంచుకున్నారని తెలిపారు. కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రాయితీలు ఇస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను ఆదానీ, అంబానీ వంటి బడా పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు.

నాలుగు లేబర్ కోడ్స్ అమలుతో కార్మికుల జీవన ఆదాయం తీవ్రంగా పడిపోతుందని, 29 కార్మిక చట్టాల స్థానంలో తీసుకొచ్చిన ఈ నాలుగు కోడ్స్ పూర్తిగా కార్పొరేట్ లాభాల కోసమే రూపొందించబడ్డాయని పేర్కొన్నారు. పార్లమెంటులో వీటిని ఉపసంహరించుకునే వరకు సమైక్య ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

2025 విద్యుత్ సవరణ చట్టం ద్వారా విద్యుత్ టారిఫ్‌లను కేంద్రం నియంత్రిస్తుందని, స్మార్ట్ మీటర్ల పేరుతో ముందస్తు వసూళ్లు చేస్తారని, ఉచిత విద్యుత్తు, క్రాస్ సబ్సిడీ పూర్తిగా రద్దయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాష్ట్రాల హక్కులను తొలగించి, విద్యుత్ ఉత్పత్తి--సరఫరా వ్యవస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకే ఈ చట్టం తెచ్చారని విమర్శించారు.

జాతీయ విత్తన బిల్లుపై మాట్లాడుతూ, టాటా, బిర్లా, ఐటీసీతో పాటు డూపాంట్, కార్గిల్, సింజెంటా, బేయర్ వంటి విదేశీ సంస్థలు విత్తన రంగాన్ని 80 శాతం వరకు తమ నియంత్రణలోకి తీసుకునేలా ఈ బిల్లు ఉందని తెలిపారు. ఇది రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని, వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము మాట్లాడుతూ, వామపక్షాల పోరాటాల ఫలితంగా 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. ఈ చట్టం ద్వారా దళితులు, గిరిజనులు, పేదలకు ఉపాధి లభిస్తోందని, అయితే ఇప్పుడు రాష్ట్రాలపై భారం మోపుతూ ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సమైక్య పోరాటంతో ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలని, పట్టణ ప్రాంతాలకు కూడా విస్తరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు మారెళ్ల శ్రీలత, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండేటి వాసుదేవ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయికంటి శ్రీనివాస్తో పాటు తిప్పరబోయిన శ్రీకాంత్, మల్లయ్య, రమేష్, కుమార్, సారయ్య, ఐలయ్య, ఎల్లయ్య, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ,సంక్షేమంపై బీజేపీ బిఆర్ఎస్ చర్చకు సిద్ధమా. సుడా చైర్మన్

**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 17**

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అవినీతికి కేరాఫ్ అడ్రస్ పబ్లిసిటీ తప్ప మీకు పనులు చేతకావా గంగుల,బండి కరీంనగర్ కు చేసింది తక్కువ ప్రచారం ఎక్కువ రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కనపడటం లేదా సవాల్ విసిరి, ఘాటుగా విమర్శించిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో బిజేపీ, బీఆర్ఎస్ లు చేసిన అభివృద్ధి తక్కువ ప్రచార ఆర్భాటం ప్రజా ధనం దుర్వినియోగం ఎక్కువ అని, ఆ రెండు పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. కరీంనగర్ లో బిజేపీ, బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ ఆయన సవాల్ విసిరారు. ప్రజా కోర్టులో కరీంనగర్ కు ఎవరేం చేశారో చర్చించే దమ్ముందా అని ఆయన ప్రశ్నించారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, మాజీ మంత్రి, స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లు కరీంనగర్ కు పదేళ్లలో ఏం చేశారో చెప్పాలని సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు సోషల్ మీడియాలో పబ్లిసిటీ, మీడియాలో బ్రేకింగుల కోసం సంచలన వ్యాఖ్యలు తప్ప ఏమీ చేతకావడం లేదని అన్నారు. కరీంనగర్ లో ఎంపీగా రెండు సార్లు గెలిచి కేంద్రమంత్రి గా ఉండి ఏం చేశారో చెప్పాలని అన్నారు. కేంద్రంలో బిజేపీ అధికారంలో ఉందని, అదనంగా



కరీంనగర్ కు తెచ్చింది, ఇచ్చింది ఏంటో చెప్పాలని అన్నారు. మోదీ మెచ్చుకున్నంత మాత్రాన కరీంనగర్ కు ఏం తెచ్చారని ప్రశ్నించారు.

కేంద్రం నుంచి ఒక్క ప్రాజెక్టు, యువత కోసం ఉపాధి కల్పించే విషయంలో బండి సంజయ్ విఫలం అయ్యారని అన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ పనులన్నీ నాసిరకంగా, పద్ధతి, ప్లాన్ లేకుండా చేశారని, ఐదు లక్షల జనాభాకు సరిపడా రోడ్లే లేవని, పెద్దరోడ్లను కుదించారని అన్నారు. పదేళ్లలో బిజేపీ, బీఆర్ఎస్ లు ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేయలేదని అన్నారు.కరీంనగర్ సుందరీకరణ పేరుతో ఉన్నదానికంటే పెంచి జంక్షన్లకు కోట్ల రూపాలు ఖర్చు పెట్టి ప్రజాధనం దుర్వినియోగం చేశారని అన్నారు.

మున్సిపల్ లో 20 కోట్ల సాధారణ నిధులు, సుడా ద్వారా 20 కోట్లతో అంతర్గత రోడ్లు డ్రైనేజీలు నిర్మించామని తెలిపారు. డ్రైనేజీలకు, రోడ్ల పునరుద్ధరణకు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుంటే.. కాంగ్రెస్ ఏమీ చేయలేదని ఎలా అంటారని ఆయన ప్రశ్నించారు. పదేళ్లలో కరీంనగర్ లో ఒక్క వర్షానికే రోడ్లు మునిగాయని, ప్రధాన రహదారులన్నీ బ్లాక్ అయ్యాయని అన్నారు. వర్షం నీళ్లు నిలిచే డేంజర్ స్పాట్ల దగ్గర పది కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఆర్టీసీ వర్క్ షాప్, టూటౌన్ పోలీస్ స్టేషన్, రాంనగర్ బస్ స్టాప్ వద్ద నీళ్లు నిలవకుండా కల్వర్టుల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అవినీతికి అడ్డుకట్ట వేశామని, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం లేదని అన్నారు. నగర బ్యూటిఫికేషన్ విషయంలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బ్యూటిఫికేషన్ లో కరీంనగర్ నంబర్ వన్ ఉండేలా చేస్తామన్నారు. కొత్తగా ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇలా కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తుంటే.. రూపాయి కూడా పెట్టలేదంటారా? మీలాగా పబ్లిసిటీ పిచ్చిలో మేం పడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అభివృద్ధి చేసుకుంటూ పోతున్నాం.. ప్రజలకు జవాబు దారితనంగా ఉంటామన్నారు. బీఆర్ఎస్ కథ ముగిసిందని, మాటలతో నడిపించే బీజేపీ కథ కూడా ముగుస్తుందని అన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని తెలిపారు.

ప్రజల్లోకి సంక్షేమ పథకాలు.

-కార్పోరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్

గత రెండేళ్లుగా ప్రభుత్వం అమలు పరస్తున్న రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇందిరమ్మ ఇండ్లు ఉచిత బస్సు లాంటి సంక్షేమ పథకాలను పొందుతున్న లబ్ధి దారుల వద్దకు వెళ్లి మద్దతు కోరుతామని రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఓటు అడుగుతామని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్,ఎండి తాజ్,పిట్టల రవీందర్,కుర్ర పోచయ్య,మాసూమ్ ఖాన్,కిరణ్ రెడ్డి,ముల్కల యోన, బషీర్, భారీ,ఖలీల్, సుదర్శన్,తోట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి రోల్ మోడల్ జగపతిరావు.

**- కాంగ్రెస్ కు అధికారం ఇవ్వండి.**
**- కరీంనగర్ ను అత్యద్భుతంగా తీర్చిదిద్దుతాం. వెలిచాల**

**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 17**

గత బిఆర్ఎస్ పాలకులు భ్రష్టు పట్టించారు. అవినీతిలో గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు.వందలాది మంది కాంగ్రెస్ లో చేరిక.వెలిచాల ఆధ్వర్యంలో రోజురోజుకు కాంగ్రెస్ బలోపేతం.కార్యకర్తల కోలాహలం.కళకళలాడుతున్న వెలిచాల ప్రజాభవన్.కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలంతా పట్టం కట్టాలని , కరీంనగర్ పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే అత్యద్భుతంగా తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గా ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ పట్టణాన్ని గత



బిఆర్ఎస్ పాలకులు భ్రష్టు పట్టించారని అవినీతిలో గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించారని మండిపడ్డారు. కరీంనగర్ అభివృద్ధిలో జగపతిరావు రోల్ మోడల్ గా నిలిచారని పేర్కొన్నారు. కొత్తపెల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో శనివారం సాయంత్రం బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు వందలాదిమంది వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేకుర్తికు చెందిన టిఆర్ఎస్ నాయకుడు అస్తపురం మారుతి ఆధ్వర్యంలో 200 మంది నాయకులు కార్యకర్త కార్యకర్తలు రాజేంద్ర రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. వారందరికీ రాజేందర్ రావు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. దీంతోపాటు 12వ డివిజన్ కు చెందిన తెల్ల రమేష్ ఆధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేందర్రావు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలకుల వల్ల కరీంనగర్ అన్ని రంగాల్లో భ్రష్టు పట్టిందని అవినీతిలో కేరాఫ్ అడ్రస్ గా కరీంనగర్ ను నిలిపారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలంతా పట్టం కట్టాలని అభివృద్ధి అంటే ఎలా ఉండాలో చేసి చూపిస్తామని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే జగపతిరావు కరీంనగర్ అభివృద్ధి దిక్సూచి అని వాడవాడలో ఎక్కడికి వెళ్లినా జగపతిరావు చేసిన అభివృద్ధిని ప్రజలంతా గుర్తు చేస్తున్నారని తెలిపారు. కరీంనగర్ నియోజకవర్గంలో జగపతిరావు కృషివల్లే ప్రతి అభివృద్ధి పని జరిగిందని రాజేందర్రావు పేర్కొన్నారు. కరీంనగర్ లో బిజెపి బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ కు పాల్పడుతున్నాయని ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో ఇరు పార్టీలు లోపాయికారిగా ఒప్పందం చేసుకున్నాయని మండిపడ్డారు. ప్రజలంతా బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు గట్టి బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని వార్డుల్లో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రాజేందర్ రావ్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు. రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో రోజురోజుకు కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఊపందుకు ఉన్నాయి. దీంతో వెలిచాల ప్రజాభవన్ కళకళలాడుతోంది.

# గంగపుత్రులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న

**- 80 లక్షలతో బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ**
**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ పట్టణానికి చెందిన గంగపుత్రులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నానని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తెలిపారు. శనివారం పట్టణంలోని మూలవాగులో కొలువైన శ్రీ గంగాభవాని దేవాలయానికి 80 లక్షలతో బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గంగమ్మ కళ్యాణం, జాతర సందర్భంగా గంగపుత్రులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎన్నికల సమయంలో నా దృష్టికి తీసుకురావడం జరిగిందని, ఎమ్మెల్యేగా గెలిచిన మరుక్షణమే బ్రిడ్జి నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చానని, ఆ హామీని ఇప్పుడు నిలబెట్టుకున్నానని గర్వంగా చెప్పారు. గంగమ్మ దేవాలయం చుట్టూ నిలుస్తున్న మురికి నీరు తరలింపుకు నిధులు మంజూరై పనులు కూడా ప్రారంభమయ్యాయని, మూల వాగులో మురికి నీరు కనపడకుండా చేసే బాధ్యత తనదేనని చెప్పారు. బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్ కు గంగపుత్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, చంద్రగిరి శ్రీనివాస్, సాగరం వెంకటస్వామి, గంగపుత్ర సంఘం నాయకులు పంపరి శంకర్, కూర దేవయ్య, పంపరి దేవయ్య, కూర దేవేందర్, పంపరి నాగరాజు తదితరులున్నారు.

# మెట్లకు రేలింగ్ లేక భక్తుల ఇబ్బందులు

**- వృద్ధులకు, మహిళలకు తప్పని కష్టాలు**



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి బాలాలయంగా రూపుదిద్దుకున్న శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలోని గాయత్రీ మాత ఆలయానికి వెళ్లే భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు.. గాయత్రి మాత ఆలయ మెట్లకు రైలింగ్ లేక వృద్ధులు, మహిళలు, చంటి పిల్లల తల్లులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వృద్ధులైతే ఇతరుల సహాయంతో మెట్లు ఎక్కి దిగాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఆలయ ఈవో, అధికారులు భక్తుల కష్టాలను గుర్తించి మెట్లకు ఇరువైపులా, మధ్య భాగంలో రేలింగ్ ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు...

# తమను ఇబ్బందులకు గురిచేస్తున్న లారీ అసోసియేషన్ అధ్యక్షులు

**- లారీ సీరియల్ నెంబర్ కేటాయించడం లేదు**
**- రూ.40 లక్షలు కడితేనే కేటాయిస్తా అని హుకుం**
**- అసోసియేషన్ కార్యాలయం ముందు నిరసన**

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 17:**



తమకు లారీ సీరియల్ కేటాయించకుండా అధ్యక్షులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని లారీ యజమానులు కడారి సంతోష్ రావు, కంది శ్రీధర్ తమ ఆవేదన వ్యక్తం చేశారు. రామగుండం ఏరియా లైన్ లారీ యజమానుల సంక్షేమ సంఘం కార్యాలయం ముందు బైఠాయించి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం అధ్యక్షుడు తమకు లారీ సీరియల్ కేటాయించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. సంఘం ఎన్నికలు నిర్వహించి రెండు సంవత్సరాలు దాటాయని, ఎన్నికలు నిర్వహించాలని 400 మంది సభ్యులు ఉన్న సంఘంలో, 253 మంది యజమానులతో సంతకాల సేకరణ చేశామని తెలిపారు. ఎన్నికలు నిర్వహించాలని అడిగినందుకు.. దీంతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ తమను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని తెలిపారు. నాలుగు సంవత్సరాల క్రితం వడ్ల కొనుగోలు విషయంలో లారీలు మేము కేటాయించామని ఆ సమయంలో రేట్లు పెంచాలని డిమాండ్ చేశామని తెలిపారు. దానిని దృష్టిలో ఉంచుకొని నేడు మీరు రూ.40 లక్షలు చెల్లిస్తేనే లారీల్లో సీరియల్ కేటాయిస్తామని మానసిక వేదనకు గురి చేస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మాతో ఎవరైనా మాట్లాడితే వాళ్ళ లారీలు కూడా నిలిపివేసే విధంగా పోస్టర్ అతికించారని తెలిపారు. తమను మానసికంగా దెబ్బతీస్తున్న అధ్యక్షుడీపై ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చొరవ చూపి న్యాయం చేయాలని వారు కోరారు.

# గోశాలలో గోవులకు వైద్య పరీక్షలు



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన తిప్పాపూర్ గోశాలలోని గోవులకు శనివారం కరీంనగర్ నుండి వచ్చిన వైద్య బృందం వైద్య పరీక్షలు నిర్వహించింది.ఈ సందర్భంగా గోవుల నుండి బ్లడ్ శాంపిల్స్ సేకరించి పరీక్షల నిమిత్తము ల్యాబ్ కు పంపారు. ఈ కార్యక్రమాన్ని రాజన్న ఆలయ ఈవో ఎల్. రమాదేవి స్వయంగా గోశాలకు వెళ్లి పరిశీలించారు. గోవుల ఆరోగ్య సంరక్షణపై గోశాల సిబ్బందికి తగు సూచనలు చేశారు.

# వెల్దుర్తి మండల కేంద్రంలోని కుడి చెరువు లో గ్రామ ప్రజలు చెత్త పదార్థాలు వేస్తే వెయ్యి రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపిన

**- వెల్దుర్తి గ్రామపంచాయతీ 8వ వార్డు సభ్యులు మహేందర్ గౌడ్**
**-గ్రామపంచాయతీ కార్యదర్శి బలరాం రెడ్డి**






**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 17**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోనివెల్దుర్తి గ్రామ ప్రజలు కుడి చెరువు కు వెళ్లే కోమటిపల్లి రహదారికి సమీపంలో ఉన్నటువంటి కుడి చెరుకట్ట చెరువులో వెల్దుర్తి గ్రామప్రజలువాడుకున్నటువటి వ్యర్థ పదార్థాలను చెరువులో వేయడం జరుగుతుందని అలా వేయడంతో గ్రామ సమీపంలో ఉన్నటువంటి కుడి చెరువు లో వేసినటువంటి వ్యర్థపదార్థాలకు గ్రామంలో సంచరిస్తున్నటువంటి జంతువులు పందులు కానీ పాడి పశువులు కానీ దప్పిక కోసం వచ్చినటువంటి సందర్భాలలో ప్రమాదాలకు గురి అవ్వడమే కాకుండా గ్రామ ప్రజలు కుడి చెరువు గ్రామ సమీపంలో ఉండడంతో వారు నిత్యం బట్టలను ఉతకడానికి వెళ్లడం జరుగుతుందని గ్రామ ప్రజలు ఎన్నో వ్యర్థ పదార్థాలను చెరువులో వేయడంతో అనారోగ్యాలకు గురి కావడం జరుగుతుందని కోమటిపల్లి నుండి కుడిచెరువుకు వెళ్లే దారి సమీపంలో కుడి చెరువులో ఎటువంటి వ్యర్థ పదార్థాలు గాని చెత్త చెదారం గాని వేసిన వారిపై కచ్చితంగా వెయ్యి రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని అలా వేసినటువంటి సందర్భంలో ఎటువంటి వీడియోలు కానీ ఫోటోలు కానీ తమకు అందజేస్తే వారి కూడా ఎంతో కొంత పారిశోథకం ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు వెల్దుర్తి గ్రామ అభివృద్ధి తమ అద్వేయంగా గతంలో కూడా వార్డు సభ్యునిగా పనిచేశామని తాము చేసిన అభివృద్ధి పనులను చూసి తెలంగాణ రాష్ట్రంలో జరిగినటువంటి మూడోసారి సర్పంచ్ ఎన్నికల్లో కూడా తాను వార్డు సభ్యుడిగా నిలబడితే మళ్లీ గెలిపించారాని తాను గతంలో చేసిన అభివృద్ధి పనులను నిదర్శంగా తీసుకొని మునుముందు మరింత ఎనిమిదవ వార్డును అభివృద్ధి చేసే ప్రయత్నంలోనే ఉంటానని ముఖ్యంగా తాను గెలిపించిన వార్డు ఓటర్లు తనకు సహకరించి మన వార్డు అభివృద్ధి చెందాలి అంటే తనతో సహకరిస్తే వార్డును మరింత అభివృద్ధి చెందే దిశలోనే ప్రయత్నిస్తానని అందరం కలిసి మెట్టుగా ఉంటే వార్డు ను ఎంతో అభివృద్ధి చేస్తానని వార్డు ఓటర్లకు హామీ ఇస్తున్నానని గ్రామ ప్రజలు ఆలోచించి మీ ఇంటి పరిసర ప్రాంతాలే కానీ మీకు సంబంధించినటువంటి వ్యర్థ పదార్థాలు చెత్తాచెదారాన్ని కుడి చెరువులో వేయకుండా ఉండాలని వెల్దుర్తి గ్రామ ప్రజలను కోరుతున్నానని వారు తెలియజేశారు గ్రామ అభివృద్ధి ధ్యేయంగా తాను వార్డును ఎంతో అభివృద్ధి చేసే ప్రయత్నంలోనే ఉంటానని అందరి సహకారంతో అందరం కలిసి మెలసిగ్రామపంచాయతీ అయినటువంటి వెల్దుర్తి ని అభివృద్ధి చేసుకొని ప్రయత్నం చేయాలని ఆశిస్తూ వెల్దుర్తి గ్రామపంచాయతీ వార్డులలో మన ఎనిమిదవ వాడు ఎంతో అభివృద్ధి చేస్తానని తెలిపారు నా యొక్క విన్నపాన్ని వినిపించుకొని వెల్దుర్తి గ్రామ ప్రజలు కుడి చెరువులో మాత్రం ఎటువంటి వ్యర్థ పదార్థాలను కానీ చెత్త చెదరని వేసిన ఎవరు అయినా సహించ బొమనివారు తెలియజేశారు ఇటువంటి నిబంధనలకుగ్రామపంచాయతీ సిబ్బంది అధికారులు సహకరించాలనిపత్రికాముఖంగా తెలియజేస్తున్నాను వెల్దుర్తి గ్రామప్రజలకువిన్నపించుకున్నటువంటి ఈ ప్రక్కనుఎవరైనా ఉల్లంఘించిన వారిపై కుడి చెరువులో వ్యక్త పదాలు వేస్తే వారికి విధించడం వెల్దుర్తి గ్రామ పంచాయతీ కార్య దర్శి సమక్షంలో జరిమానా విధించడం జరుగుతుందని వెల్దుర్తి గ్రామపంచాయతీ ఎన్నికవ్వ వార్డు సభ్యులు అంగడిపేట మహేందర్ గౌడ్ భారతీయ వెలుగు ప్రతినిధి పొన్నం ఆంజనేయులు గౌడ్ కు తెలియజేశారు

## మాఘ అమావాస్య జాతర ఏర్పాట్లపై ఈవో సమీక్ష

**- భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు ఉండాలి**
**-రాజన్న ఆలయ ఈవో ఎల్.రమాదేవి**



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దత్తత దేవాలయమైన మామిడిపల్లి శ్రీ సీతారాముల స్వామివారి దేవస్థానంలో ఆదివారం జరగనున్న మాఘ అమావాస్య జాతర ఏర్పాట్లపై రాజన్న ఆలయ ఈవో ఎల్.రమాదేవి సంబంధిత అధికారులతో ఈవో కార్యాలయంలో శనివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసే అవకాశం ఉన్నందున భక్తుల సౌకర్యార్థం చలువ పందిళు త్రాగునీటి ఏర్పాట్లు, క్యూలైన్స్ నిర్వహణ,పార్కింగ్ సదుపాయాలు,విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేసి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవోలు శ్రవణ్ కుమార్, బ్రహ్మన్న గారి శ్రీనివాస్, జయ కుమారి, గోవిందుల అశోక్ కుమార్, సూపరిండెంట్లు శ్రీనివాస్ శర్మ, విజయ్ కుమార్, వెల్ది సంతోష్, భాను, విశ్రాంత ఏఈ ద్వారక శేఖర్, అకౌంటింగ్ విభాగం అడ్వైజర్ ఆగమరావు ఉన్నారు.

## భీమన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్ సతీమణి అనిత




**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ అనిత దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనం గావించి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

## ముస్లింల దశాబ్దాల కళ నెరవేరేబోతుంది

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- జిల్లా కలెక్టర్ తో కలిసి షాది ఖానా నిర్మాణానికి భూమి పూజ**

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**



వేములవాడ పట్టణ ముస్లిం దశాబ్దాల కల నెరవేరబోతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. శనివారం పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అక్రమ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ తో కలిసి పట్టణంలోని షాదీఖానా నిర్మాణానికి ఆది శ్రీనివాస్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న షాదీఖానా నిర్మాణానికి రూ.80 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఒకవేళ ఈ నిధులు సరిపోకపోతే అదనపు నిధులు మంజూరు చేసే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. గత పాలకులు కేవలం ప్రొసీడింగ్స్ ఇచ్చి పనులు చేయకుండా కాలయాపన చేశారని విమర్శించారు. తమ ప్రభుత్వం మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తుందని స్పష్టం చేశారు.గత రెండు సంవత్సరాల కాలంలోనే వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి సుమారు రూ.1000 కోట్ల నిధులు తీసుకువచ్చామని, ఇది చరిత్రాత్మకమని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ అహ్మద్ పాషా, ముస్లిం కమిటీ కోశాధికారి ముషాహిద్,కాంగ్రెస్ నాయకులు పీర్ మహమ్మద్, అబ్దుల్ రజాక్, షేక్ సాబీర్, బాబూన్ మహమ్మద్ వలి, సయ్యద్ సాబీర్, ఇఫ్తాఖార్ హుస్సేన్, షేక్ ఇంతియాజ్, సోహెల్ ఖాన్, మసీదు అధ్యక్షులు నవాబ్ ఖాన్, షేక్ ఇమామ్, సర్వర్ పాషా, మహమ్మద్ బషీర్, అబ్దుల్ కరీం. ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# పసిపిల్లల వెన్నుపై పుస్తకాల బ్యాగు బరువులు

**- హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఏఎస్ శ్రీనివాస్**



**భారతీయ వెలుగు-హైదరాబాద్:**
వాస్తవానికి పిల్లల శరీర బరువులు 10 శాతం మాత్రమే పుస్తకాల బ్యాగు బరువు ఉండాలి అనే సిఫార్సు గాలికి పోయింది పరిమితికి మించి రెండింతలకు పైగా బ్యాగులు ఉండడంతో ఆన్లైన్లో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు ఆగ్రహానికి గురి అవుతున్నారని, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శి, డాక్టర్ ఏ.ఎస్. శ్రీనివాస్ అన్నారు సోమవారం నాడు పత్రికల వారితో మాట్లాడుతూ దేశమంతటా చిన్న పిల్లలు మోస్తున్న భారీ స్కూల్ బ్యాగుల మోత ఆందోళనకు కేంద్ర బిందువుగా మారింది అన్నారు. పసి వెన్నులపై మోపుతున్న పుస్తకాల భారం వలన సర్వత్ర ఆగ్రహం వ్యక్తం అవుతుందని అన్నారు. పాఠాలు మొదలుకోకముందే తరగతి గదులు కూడా తెరవకుండా విద్యార్థులకు హాని చేస్తున్నాయా ? అని అనుమానం వ్యక్తం అవుతుందని అన్నారు.

**ఒక తండ్రి సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ తో హల్చల్..**
మహారాష్ట్రలోని ఒక తండ్రి తన కుమారుడి బ్యాగు బరువు తూచి దానిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఈ చర్చ ప్రారంభమైందని ఈ ఘటనతో పిల్లల శారీరక ఆరోగ్యం పై చాలా కాలం నుంచి ఉన్న ఆందోళనలు మరొకసారి పెల్లుభికాయని అన్నారు. రాష్ట్రంలోని అర్బన్ సెమీ అర్బన్ ప్రాంతాలలో ఇప్పుడు సాధారణంగా మారిన బ్యాక్ ప్యాక్ లు తల్లిదండ్రుల కళ్ళ ముందు భారంగా కదులుతున్నాయి అన్నారు. అవసరం లేకపోయినా అనేక అంశాలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు నీటి బాటిళ్ళు లంచ్ బాక్స్ తో పాటు కొన్నిసార్లు క్రీడా సామాగ్రి కూడా ప్రతిరోజు మూసుకు వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడిందని చాలా పాఠశాలలు ఇప్పటికీ కఠినమైన షెడ్యూల్ అనుసరిస్తూ వెళుతున్నారే కానీ టైం టేబుల్ ను ఈ షెడ్యూల్ తో సమన్వయం చేయలేకపోతున్నారని కనీసం తేలికైన ప్రత్యామ్నాయలను ప్రోత్సహించడం లేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారని అన్నారు.

**పిల్లల ఎదుగుదల పై పెను మార్పులు..**
పసిపిల్లల భుజాలపై వేలాడే పుస్తకాల భారం కేవలం అసౌకర్యం మాత్రమే కాదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారని అన్నారు దీర్ఘకాలంలో ఈ పుస్తకాల బ్యాగు భారాన్ని మోయడం వల్ల శరీర భంగిమలో అసమతౌల్యత వెన్నుముకపై ఒత్తిడి వెన్ను నొప్పితో పాటు ప్రారంభ దశలోనే కండరాలు ఎముకలకు సంబంధించిన సమస్యలు తలెత్తవచ్చని పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ వైద్యులు హెచ్చరిస్తున్నారని ముఖ్యంగా ఎముకలు ఇంకా అభివృద్ధి చెందుతున్న పిల్లల్లో అలసట ఏకాగ్రత తగ్గిపోవడం పాఠశాలకు వెళ్లాలని ఆసక్తి తగ్గడం వంటి పరోక్ష ప్రభావాలు ఉంటాయని అన్నారు.

**ఎన్ సి పి సి ఆర్ రూల్స్ అమలులో లోపం..**
దేశంలో ఇప్పటికే ఈ సమస్యపై పలు మార్గదర్శకాలు అమల్లో ఉన్నాయని జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ( ఎన్ సి పి సి ఆర్ ) తో పాటు పలు రాష్ట్రాల విద్యాశాఖలు స్కూల్ బ్యాగుల బరువుపై పరిమితులు విధించాలని విడతల వారీగా టైంటేబుల్ను అమలు చేయాలని పలుమార్లు సిఫార్సు చేశాయి అయినప్పటికీ ఈ మార్గదర్శకాలు అమలు చేయడంలో లోపం కనబడుతుందని అన్నారు చాలా సందర్భాలలో ఈ బాధ్యతలు పాఠశాలలకే వదిలివేస్తున్నారని భారత విద్యా వ్యవస్థ పై శ్రీనివాస్ వ్యాఖ్యానిస్తూ వ్యవస్థ వారాన్ని తమ వెన్నుపై మోస్తున్నట్లుగా కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కువ పుస్తకాల తో మెరుగైన చదువు సాధ్యం అనే భావన మన వారిలో కలిగి ఉండడం దురదృష్టకరమని అన్నారు. ఈ పాఠ్యపుస్తకాల భారం నేరుగా శారీరక భారంగా మారుతుందని డిజిటల్ పుస్తకాలు లాకర్ సదుపాయాలు వారంలో వివిధ పాఠ్యాంశాలను రొటేషన్ గా మార్చడం పరిమితంగా హోంవర్క్ వంటి పరిష్కారాలు సూచిస్తున్నప్పటికీ అవి అమలు కావడం కాలేదని మళ్లీ మన విద్యార్థులు భారమైన బ్యాగులతో ఇబ్బంది పడుతున్నారని ఈ దృశ్యాలు కళ్ళ ముందు కనబడుతున్న వేళ విద్యాబారం కావాలా లేక తల్లిదండ్రులు భయపడుతున్నట్లుగా లేలేత భుజాలపై ఉన్న ఈ బరువు ఇక మరింత పెరగకుండా తేలిక చేయాలా అనే ప్రశ్న ఉదయిస్తుందని అన్నారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు అయ్యప్ప ప్రసాదం అందించిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్ జనవరి 17**
హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ రాజకీయంగా మరో విశేష ఘట్టానికి వేదికైంది. మాజీ శాసన సభ్యులు, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అయ్యప్ప స్వామి ప్రసాదాన్ని అందజేశారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ భేటీ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.
ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి అనంత కృపతో బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) కు సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర రాజకీయాల్లో యువ నాయకుడిగా విశేష గుర్తింపు పొందిన కేటీఆర్ అన్న నాయకత్వం మరింత బలపడాలని, పార్టీని ప్రజల మధ్య మరింత దగ్గర చేయాలని అయ్యప్ప స్వామిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.
అయ్యప్ప స్వామి దీవెనలతో కేసీఆర్--కేటీఆర్ అన్నల నేతృత్వంలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బలమైన, స్థిరమైన ప్రభుత్వం ఏర్పాటు కావాలని ఆకాంక్షించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో మేలు చేశాయని గుర్తు చేశారు. రైతులు, కార్మికులు, మహిళలు, యువత, పేద వర్గాలకు బీఆర్ఎస్ పాలనలో లభించిన భరోసాను ప్రజలు ఇప్పటికీ మరిచిపోలేదని తెలిపారు.
తెలంగాణ ఉద్యమం నుంచి రాష్ట్ర సాధన వరకు, ఆ తర్వాత అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని, ఆ ఆశయాలను కేటీఆర్ అన్న మరింత ముందుకు తీసుకెళు తున్నారని కొనియాడారు. మౌలిక సదుపాయాలు, పరిశ్రమల అభివృద్ధి, ఐటీ రంగ విస్తరణ, గ్రామీణ--పట్టణ సమగ్ర అభివృద్ధి వంటి అంశాల్లో బీఆర్ఎస్ స్పష్టమైన దృక్పథంతో ముందుకెళ్తోందని పేర్కొన్నారు.
ఈ భేటీలో పార్టీ భవిష్యత్తుపై చర్చ జరగగా, రాబోయే రాజకీయ పోరాటాలకు పార్టీని మరింత బలోపేతం చేయాలనే సంకల్పం వ్యక్తమైంది. జిల్లాల స్థాయిలో పార్టీని క్షేత్రస్థాయికి తీసుకెళ్లి ప్రజల సమస్యలపై గట్టిగా పోరాడాలని, కార్యకర్తలకు అండగా నిలవాలని కేటీఆర్ సూచించినట్లు సమాచారం. పార్టీ శ్రేణులు క్రమశిక్షణతో, ఐక్యతతో పనిచేస్తే తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయమని విశ్వాసం వ్యక్తమైంది.
ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. అయ్యప్ప స్వామి ఆశీర్వాదాలతో బీఆర్ఎస్‌కు రాజకీయంగా కొత్త శక్తి, ప్రజల ఆశీర్వాదం లభించాలని, తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ జెండా ఎగరాలని అందరూ ఏకగ్రీవంగా ఆకాంక్షించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కీలక ముందడుగు

**- రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు**
**- ఎన్నికల సంఘానికి అందనున్న రిజర్వేషన్ల జాబితా**

తెలంగాణలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియలో కీలక ముందడుగు పడింది. 10 మున్సిపల్ కార్పొరేషన్లు, 121 మున్సిపాలిటీలకు సంబంధించిన రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. శనివారం సాయంత్రానికి మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్ల రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కానుంది. రాత్రికి లేదాఆదివారం ఉదయానికి రాష్ట్ర ఎన్నికల సంఘానికి రిజర్వేషన్ల జాబితా అందజేసే అవకాశం ఉంది. ప్రభుత్వం జీవో ఇచ్చిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు ఎస్ఈసీ సిద్ధంగా ఉంది. ఒకటి, రెండు రోజుల్లోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. 10 కార్పొరేషన్లలో ఎస్సీ-1, ఎస్టీ-1, బీసీ-3(ఒకటి మహిళ)లకు కేటాయించారు. జనరల్ కేటగిరీలో ఐదు స్థానాలకు గానూ ఏకంగా నాలుగు స్థానాలను మహిళలకు కేటాయించారు. 121 మున్సిపాలిటీల్లో ఎస్సీ-17, ఎస్టీ-5, బీసీ-38, జనరల్-61 కేటాయించడం జరిగింది.కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లు... ఇలా ఉన్నాయి. కొత్తగూడెం కార్పొరేషన్ - ఎస్టీ (జనరల్),రామగుండం కార్పొరేషన్- ఎస్సీ (జనరల్),మహబూబ్‌నగర్ కార్పొరేషన్- బీసీ మహిళ, మంచిర్యాల కార్పొరేషన్- బీసీ (జనరల్), కరీంనగర్ కార్పొరేషన్ - బీసీ (జనరల్), ఖమ్మం కార్పొరేషన్- మహిళ (జనరల్), నిజామాబాద్ కార్పొరేషన్- మహిళ (జనరల్), వరంగల్ కార్పొరేషన్- జనరల్, జీహెచ్ఎంసీ - మహిళ (జనరల్) నల్లగొండ కార్పొరేషన్- మహిళ (జనరల్) కు కేటాయించారు.

# శివరాత్రి జాతరలోగా పనులు పూర్తి చేయాలి

- వీటీఏడీఏ పనుల్లో వేగం పెంచాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మహా శివరాత్రి జాతరలోగా పనులను పూర్తి చేయాలని, వీటిడిఏ పనుల్లో వేగం పెంచాలని అధికారులను రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వీటీఏడీఏ ఆద్వర్యంలో వేములవాడలో చేపట్టిన పనులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం పరిశీలించారు. ముందుగా వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ నుంచి చెక్కపల్లి చౌరస్తా మార్గంలో వీటీఏడీఏ నిధులతో ఆర్ అండ్ బీ శాఖ ఆద్వర్యంలో చేపడుతున్న పనులపై ఇంచార్జి కలెక్టర్ ఇప్పటికే ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించగా, నేడు క్షేత్ర స్థాయిలో రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంతోపాటుగా మురుగు కాలువల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు.



ప్రణాళిక ప్రకారం పనులు శివరాత్రి జాతరలోగా పూర్తి చేయాలని సూచించారు. నాణ్యత పాటిస్తూ, యుద్ధప్రాతిపదికన పనులు పూర్తయ్యేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు.

**వేములవాడ ప్రధాన రోడ్డు విస్తరణ పనుల్లో వేగం పెంచాలి**

వేములవాడ మూలవాగు బ్రిడ్జి నుంచి రాజన్న ఆలయ వరకు రోడ్డు విస్తరణ పనుల్లో వేగం



పెంచాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మూలవాగు బ్రిడ్జి నుంచి రాజన్న ఆలయ వరకు రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతుండగా, ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. రోడ్డు వెంట కాలినడకన వెళ్లి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన రోడ్డు విస్తరణ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విస్తరణ పనులు, అభివృద్ధి పనులపై ప్రతి రెండు రోజులకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. శివరాత్రి లోగా మెజార్టీ పనులు పూర్తి చేసి, భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

**గుడి చెరువు బండ్ పార్క్ ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ గుడి చెరువును ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఆలయ గుడి చెరువు వద్ద టూరిజం శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. చెరువు ప్రవేశ ద్వారం నుంచి మొదలు చివరి వరకు ఏర్పాటు చేసిన విగ్రహాలు, విద్యుత్ దీపాలు, మొక్కలు, ఫౌంటెన్ అన్నింటినీ కాలినడకన తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి పనికి సంబంధించి మ్యాప్ లు పరిశీలించి, క్షేత్రస్థాయిలో చేసిన పనులను చూసి అధికారులకు పలు సూచనలు చేశారు. తుది దశ పనులను వేగంగా పూర్తి చేసి పట్టణ ప్రజలు, భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

**నాంపల్లి గుట్ట పై ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విమానం**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి గుట్ట త్వరలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కు చెందిన విమానాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. నాంపల్లి గుట్టపై ప్రసాదం కౌంటర్ సమీపంలో పనులు కొనసాగుతుండగా, ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతి పరిశీలించి,జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్ కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఆహ్లాదం పంచేందుకు పనులు, అలాగే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కు చెందిన విమానాన్ని, ఇతర పరికరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ర్యాంప్ ఏర్పాటు చేయాలని, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, పబ్లిక్ హెల్త్ డీఈ వరుణ్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, టీపీఓ అన్సార్ ఆర్ అండ్ బీ ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు. టీపీఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాతూప్రాన్ ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టనున్న గంగా రాజు

- జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ.

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 17**
మెదక్ జిల్లా తూప్రాన్ నూతన ఎస్సైగా వి. గంగరాజును నియమిస్తూ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన శివానందం ఎస్బి ఎస్సై గా మెదక్ బదిలీ అయ్యారు.సిద్దిపేట సీసీఆర్బీ నుంచి వచ్చిన నూతన ఎస్సై గంగరాజుకు గతంలో వెల్దుర్తి,నర్సాపూర్, దుబ్బాకలో సబ్ ఇన్స్పెక్టర్ విధులు నిర్వహించారు . తూప్రాన్ సబ్ ఇన్స్పెక్టర్ బాధ్యతలు. సోమవారం నుండి తాను తూప్రాన్ ఎస్సై రా పదవి బాధ్యతలు నిర్వహించడం జరుగుతుందని నూతన తూప్రాన్ ఎస్ఐ గంగరాజు మాట్లాడుతూ తాను ఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి తాను విధి నిర్వహణలో తనదేన శైలిలో అందరికీ చట్టపరంగా తాను తన పదవి బాధ్యతలు నిర్వహించడమే కాకుండా ఎన్నో ప్రజల సమస్యలను నెరవేర్చాలని తాను చెప్పుకోవడమే కాకుండా తన పదవి బాధ్యతలు చేపట్టి తాను ఎస్ఐగా



చేసినటువంటి మండల పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా పనిచేస్తూ పలు సమస్యలను తీర్చే విధంగానే తాను పదవి బాధ్యతలను చేయడమే కాకుండా పలు కుటుంబ సమస్యలను కూడా తీర్చడానికి తాను తెలియజేశారు ప్రస్తుతం తూప్రాన్ ఎస్సైగా బద్రి అయిన నేను తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సజావుగా ఎటువంటి సమస్యలు అయినా కూడా తాను తీర్చే విధంగానే ఉంటానని తూప్రాన్ మండల పరిధిలోని గ్రామ ప్రజలు ఎలాంటి సమస్యలను పోలీస్ స్టేషన్ కు రాకుండా వారి గ్రామాల్లోని సమస్యలను గ్రామ సర్పంచ్కి చెప్పుకొని మీ సమస్యలను తీర్చుకునే విధంగానే ఉండాలని పోలీస్ స్టేషన్ వరకు రాకుండా ఉండాలని పోలీస్ స్టేషన్ వరకు వస్తే తాము చట్టరీత్య పరంగా మేము కేసులను నమోదు చేయడం జరుగుతుందని ప్రజాసేవయే మా లక్ష్యంగా పోలీస్ శాఖ సిబ్బంది ఎల్లవేళలా ప్రజల సమస్యల కోసమే మేము ఉంటామని వారు తెలియజేశారు చిన్న సమస్యను పెద్ద సమస్యగా చేయకుండా ఎటువంటి కుటుంబ కలహాలే కాకుండా భూ సమస్యల విషయంలో అన్నదమ్ముల తగాదాల్లో తగాదాలు ఉన్నటువంటి సమస్యలను మీ గ్రామంలోని గ్రామ ప్రథమ పౌరుడైనటువంటి సర్పంచ్ సమక్షంలో మీ యొక్క సమస్యలను సమీక్షించి మీరు మీ గ్రామ ప్రజల తీర్పుతోనే మీ సమస్యను పరిష్కరించే విధంగానే ఉండాలని నా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను మీరు మీ సమస్యను మీ గ్రామంలో మీ సమస్యను పరీక్షించుకోలేకపోతున్నాయి చట్టపరమైన చర్యలు తీసుకుంటే మీరు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని ఆయన తెలిపారు

# జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ ఖరారు –

- రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు,
- ఆశావహుల కదలికలు ప్రారంభం

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 17**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి కీలకమైన రిజర్వేషన్ ప్రక్రియ పూర్తయింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు, జిల్లా ఎన్నికల అధికారి అయిన కలెక్టర్ సూచనల మేరకు జమ్మికుంట మున్సిపల్ అధికారులు పట్టణ పరిధిలోని మొత్తం 30 వార్డులకు సంబంధించిన




రిజర్వేషన్ జాబితాను అధికారికంగా విడుదల చేశారు. ఈ ప్రకటనతో పట్టణంలో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.
రిజర్వేషన్ వివరాల ప్రకారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ పదవిని ఎస్సీ జనరల్ కేటగిరీకి కేటాయించారు. ఇది పట్టణ రాజకీయాల్లో కీలక మార్పులకు దారితీసే అంశంగా మారింది. ముఖ్యంగా ఎస్సీ వర్గానికి చెందిన నాయకులు చైర్మన్ పదవిపై ఆశలు పెంచుకుంటూ రాజకీయ సమీకరణాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది.
వార్డుల వారీగా చూస్తే 18వ వార్డును ఎస్టీ జనరల్‌గా కేటాయించారు. 5, 10, 24వ వార్డులు ఎస్సీ మహిళలకు రిజర్వ్ కాగా, 8, 16, 17వ వార్డులు ఎస్సీ జనరల్ కేటగిరీలోకి వచ్చాయి. దీంతో ఈ వార్డుల్లో ఇప్పటికే ఉన్న నాయకులు తమ రాజకీయ భవిష్యత్తుపై లెక్కలు వేసుకుంటున్నారు.
బీసీ వర్గానికి సంబంధించిన రిజర్వేషన్‌లో 1, 6, 12, 26వ వార్డులు బీసీ మహిళలకు కేటాయించగా, 11, 21, 28, 29వ వార్డులు బీసీ జనరల్ కేటగిరీకి ఇచ్చారు. అలాగే 2, 3, 13, 14, 15, 20, 22, 25వ వార్డులు జనరల్ మహిళలకు రిజర్వ్ అయ్యాయి. 4, 7, 9, 19, 23, 27, 30వ వార్డులను జనరల్‌గా ప్రకటించారు.
రిజర్వేషన్ ఖరారు కావడంతో అనేక వార్డుల్లో ఆశావహుల ఆశలు చిగురించగా, మరికొందరికి నిరాశ తప్పలేదు. కొన్నివార్డుల్లో గత ఎన్నికల్లో పోటీ చేసిన నేతలు ఈసారి రిజర్వేషన్ కారణంగా పోటీకి దూరమయ్యే పరిస్థితి ఏర్పడింది. దీంతో ఆయా పార్టీల్లో అంతర్గత చర్చలు, అభ్యంతరాలు కూడా వినిపిస్తున్నాయి.
మున్సిపాలిటీలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్ ప్రక్రియ పూర్తవడంతో పట్టణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆదేశాల మేరకు విడుదలైన 30 వార్డుల రిజర్వేషన్ జాబితా రాజకీయ పార్టీల వ్యూహాలను పూర్తిగా మార్చేస్తోంది. చైర్మన్ పదవిని ఎస్సీ జనరల్‌కు కేటాయించడంతో ఈ ఎన్నికలు మరింత ఆసక్తికరంగా మారాయి.

**అధికార పార్టీపై అంచనాలు**
అధికార పార్టీలో ఇప్పటికే చైర్మన్ పదవిపై ఎస్సీ వర్గానికి చెందిన పలువురు నాయకులు ఆశలు పెట్టుకున్నారు. గతంలో మున్సిపాలిటీపై పట్టు ఉన్నప్పటికీ, ఈసారి రిజర్వేషన్ కారణంగా కొత్త ముఖాలకు అవకాశం కల్పించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎస్సీ జనరల్, ఎస్సీ మహిళ, బీసీ మహిళ వార్డులు ఎక్కువగా ఉండటంతో సామాజిక సమీకరణాలపై పార్టీ ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలనే ప్రధాన ప్రచార ఆయుధంగా మలచాలని అధికార పార్టీ భావిస్తోంది.

**ప్రతిపక్ష పార్టీల వ్యూహాలు**
ప్రధాన ప్రతిపక్ష పార్టీ ఈసారి రిజర్వేషన్‌ను తమకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నంలో ఉంది. ముఖ్యంగా జనరల్, జనరల్ మహిళ వార్డుల్లో బలమైన స్థానిక నాయకులను రంగంలోకి దించేందుకు సిద్ధమవుతోంది. అధికార పార్టీపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని ప్రధాన అస్త్రంగా చేసుకుని పట్టణ సమస్యలు, మౌలిక వసతుల లోపాలను ఎన్నికల ప్రచారంలో ముందుకు తెచ్చే వ్యూహం రచిస్తోంది.

**వామపక్ష, చిన్న పార్టీల అంచనాలు**
వామపక్ష పార్టీలు, ఇతర చిన్న రాజకీయ పార్టీలకు రిజర్వేషన్ ఒక అవకాశంగా మారింది. ఎస్సీ, బీసీ వర్గాల్లో తమకు ఉన్న సంప్రదాయ ఓటు బ్యాంకును బలోపేతం చేసుకుని కొన్ని వార్డుల్లో గట్టి పోటీ ఇవ్వాలని భావిస్తున్నాయి. కార్మిక, పేద ప్రజల సమస్యలు, ధరల పెరుగుదల, ఉపాధి అంశాలను ప్రధానంగా తీసుకొచ్చే అవకాశాలు ఉన్నాయి.

**స్వతంత్ర అభ్యర్థుల కదలిక**
రిజర్వేషన్ ఖరారుతో స్వతంత్ర అభ్యర్థుల సంఖ్య కూడా ఈసారి పెరిగే అవకాశముందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ ఉన్న వార్డుల్లో స్థానికంగా గుర్తింపు ఉన్న మహిళలు స్వతంత్రంగా పోటీ చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇది ప్రధాన పార్టీలకు కొంత తలనొప్పిగా మారవచ్చని విశ్లేషకులు అంటున్నారు.

**మొత్తంగా రాజకీయ పరిస్థితి**
మొత్తంగా చూస్తే జమ్మికుంట మున్సిపాలిటీలో రిజర్వేషన్ ఖరారు కావడంతో ఎన్నికల వాతావరణం అధికారికంగా ప్రారంభమైంది. ప్రతి పార్టీ తమకు అనుకూలంగా సామాజిక వర్గాలను సమీకరించుకునే పనిలో పడింది. నామినేషన్ల దశకు ముందే అంతర్గత పోటీలు, ఆశావహుల మధ్య విభేదాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. రాబోయే రోజుల్లో జమ్మికుంట రాజకీయాలు మరింత ఉత్కంఠభరితంగా మారనున్నాయి.

# జమ్మికుంట 22వ వార్డు కౌన్సిలర్ బరిలో విద్యావంతురాలు గుల్లి అభిలాష

- దళితవాడ బిడ్డగా అభివృద్ధి కోసం పోరాటానికి సిద్ధం

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 17**
జమ్మికుంట పట్టణంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 22వ వార్డు రాజకీయంగా కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో 22వ వార్డు నుంచి కౌన్సిలర్ అభ్యర్థిగా విద్యావంతురాలైన గుల్లి అభిలాష బరిలోకి దిగుతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. కార్మిక కుటుంబంలో పుట్టి, దళితవాడలో పెరిగిన బిడ్డగా తన వార్డు అభివృద్ధే లక్ష్యంగా ప్రజల ముందుకు వస్తున్నానని ఆమె స్పష్టం చేశారు.
కార్మికుడి కడుపులో పుట్టి తాను పుట్టి పెరిగిన వాడను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతోనే రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నానని గుల్లి అభిలాష తెలిపారు. ఒక విద్యావంతురాలిగా, నిరుపేద కుటీర కుటుంబంలో జన్మించిన దళిత ఆడబిడ్డగా ప్రజల ఆశీర్వాదంతో ముందుకు వస్తున్నానని



పేర్కొన్నారు. తన దళితవాడలోని నిరుపేద కుటుంబాల జీవన పరిస్థితులు, సమస్యలు తనకు అనుభవపూర్వకంగా తెలుసునని, అందుకే సమస్యల పరిష్కారంపై పూర్తి అవగాహనతోనే బరిలో నిలుస్తున్నానని అన్నారు.
“ఒక్కసారి నాకు అవకాశం ఇస్తే జమ్మికుంట పట్టణంలోనే అంబేద్కర్ కాలనీని ఒక ఆదర్శవంతమైన, అభివృద్ధిలో ముందుండే వార్డుగా మార్చి చూపిస్తాను” అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. వార్డు అభివృద్ధి విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని, అవసరమైతే పోరాడే బిడ్డగా, ప్రశ్నించే గొంతుకగా ప్రజల పక్షాన నిలబడతానని స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా ఆమె తన అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. 22వ వార్డులో ప్రతి వర్షాకాలం ఎదురయ్యే నీటి నిల్వ, డ్రైనేజ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా నిర్మాణం పూర్తి కాకుండా ఉన్న అంబేద్కర్ భవనాన్ని పూర్తిస్థాయిలో నిర్మించి, సామాజిక కార్యక్రమాలకు కేంద్రంగా తీర్చిదిద్దుతానని అన్నారు. సిటీ కేబుల్ లైన్, నాయిని చెరువుకు వెళ్లే కూడలి వద్ద సెంట్రల్ లైటింగ్‌తో కూడిన సర్కిళు ఏర్పాటు చేసి రోడ్డు భద్రతను పెంచుతానని చెప్పారు. అలాగే పారిశుధ్య లోపాలు, చెత్త సమస్యలు పూర్తిగా తొలగించేలా ప్రత్యేక చర్యలు చేపడతానని వెల్లడించారు.
కుల, మతాలకు అతీతంగా ప్రజాసేవే తన రాజకీయ లక్ష్యమని గుల్లి అభిలాష తెలిపారు. “గెలిస్తే నాయకురాలిగా కాదు, ఒక సేవకురాలిగా పని చేస్తాను. ప్రతి అవ్వకు ఒక బిడ్డగా, అన్నలకు చెల్లెలిగా, తమ్ముళ్లకు అక్కగా మీ అందరి కళ్లముందే పెరిగిన మీ ఇంటి బిడ్డగా అందుబాటులో ఉంటాను” అని ఆమె భావోద్వేగంగా చెప్పారు.
రిజర్వేషన్ అనుకూలిస్తే తప్పకుండా బరిలో ఉంటానని, పైసల ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛమైన రాజకీయాలతో ముందుకు సాగుతానని తెలిపారు. ప్రతి నిమిషం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని, ప్రజల సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. 22వ వార్డు ప్రజల పూర్తి ఆశీర్వాదంతో ఈ ఎన్నికల్లో గెలిచి, మీ అందరి సేవ చేసుకునే భాగ్యం దక్కుతుందనే నమ్మకాన్ని ఆమె వ్యక్తం చేశారు.
ఈ ప్రకటనతో 22వ వార్డులో ఎన్నికల చర్చలు ఊపందుకున్నాయి. మహిళా అభ్యర్థిగా, దళిత వర్గానికి చెందిన విద్యావంతురాలిగా గుల్లి అభిలాష బరిలోకి రావడం రాజకీయంగా కొత్త చర్చలకు దారి తీస్తోంది. రాబోయే రోజుల్లో ఈ వార్డులో పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారనుందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# అర్వపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**కారు పల్టీలు కొట్టడంతో ఇద్దరు టీచర్ల మృతి**
**మరో ముగ్గురు టీచర్లకు తీవ్ర గాయాలు**

అర్వపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఉపాధ్యాయులు ప్రయాణిస్తున్న ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కన పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు టీచర్లు ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు ఉపాధ్యాయులు తీవ్రంగా గాయపడ్డారు. మొత్తం ఐదుగురు ఉపాధ్యాయులున్న కారు.. స్కూల్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.
సంక్రాంతి సెలవుల అనంతరం.. శనివారం స్కూళ్లు తెరుచుకోవడంతో రోజువారీ విధుల్లో భాగంగా నల్గొండ నుంచి సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలోని ప్రభుత్వ పాఠశాలకు కారులో బయలుదేరారు. అయితే.. అర్వపల్లి వద్ద వీరు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి పల్టీలు కొట్టి పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు ఉపాధ్యాయుల్లో కస్తూర్బా గాంధీ ఏఎస్‌వో కల్పన అక్కడికక్కడే మృతి చెందారు. హెడ్‌మాస్టర్ గీత పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే ఆమె ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన మిగిలిన ముగ్గురు ఉపాధ్యాయులు ప్రస్తుతం.. సూర్యాపేట జిల్లా జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే.. డ్రైవర్ అజాగ్రత్త వల్లే ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంక్రాంతి సెలవుల అనంతరం శనివారం నుంచి పాఠశాలలు ప్రారంభం కావడంతో తుంగతుర్తిలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు ఓ కారులో తుంగతుర్తికి వెళ్తున్నారు. ఈ క్రమంలో అరవపల్లి వద్ద కారు అదుపుతప్పి రోడ్డు కిందికి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో తుంగతుర్తి కస్తూర్బా విద్యాలయంలో ఎస్వోగా పనిచేస్తున్న కల్పన (40) అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ప్రయాణిస్తున్న గీతకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో తుదిశ్వాస విడిచారు. డ్రైవర్‌తో పాటు మరో ఇద్దరు ఉపాధ్యాయులకు గాయాలు కావడంతో 108లో సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలించారు.

# కొత్తపల్లి బ్రిడ్జి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**-- నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధుడికి తీవ్ర గాయాలు**
**-- పెదవులు పూర్తిగా చితికిపోవడం, పళ్లూ ఊడిపోవడం**
**-- కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం జమ్మికుంట సీఐ ఎం. రామకృష్ణ గౌడ్**



**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట :జనవరి 17**
జమ్మికుంట పట్టణ పరిధిలోని కొత్తపల్లి బ్రిడ్జి చివర శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం తీవ్ర కలకలం రేపింది. నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనం అతివేగంగా వచ్చి రోడ్డు దాటుతున్న ఓ వృద్ధుడిని ఢీకొనడంతో ఆయనకు తీవ్రమైన గాయాలు అయిన ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జమ్మికుంట పట్టణ సీఐ ఎం. రామకృష్ణ గౌడ్ తెలిపారు.
పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారరౌ
తేదీ 17-01-2026 రోజున ఇల్లంతకుంట మండలం పాతర్లపల్లి గ్రామానికి చెందిన కొడారి శ్రీను (40) తండ్రి చంద్రయ్య అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు అందజేశారు. ఫిర్యాదిదారుడు తెలిపిన వివరాల మేరకు, ఆయన తన తల్లిదండ్రులు మరియు ఇతర కుటుంబ సభ్యులతో కలిసి తేదీ 16-01-2026 రోజున వేములవాడ కొండగట్టు అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లారు. దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో 17-01-2026 ఉదయం తమ స్వగ్రామానికి వస్తున్నారు.
ఈ క్రమంలో జమ్మికుంట పట్టణ సమీపంలోని కొత్తపల్లి బ్రిడ్జి చివర తమ వాహనాన్ని కొద్దిసేపు ఆపగా, ఫిర్యాదిదారుడి తండ్రి అయిన కొడారి చంద్రయ్య (60) తండ్రి అయ్యప్ప మూత్ర విసర్జన కోసం రోడ్డు దాటేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలో ఇల్లంతకుంట నుండి జమ్మికుంట వైపుకు అతివేగంగా దూసుకొస్తున్న ద్విచక్ర వాహనం ఆయనను బలంగా ఢీకొట్టింది.
ఈ ప్రమాదంలో చంద్రయ్య రెండు పెదవులు పూర్తిగా చితికిపోవడంతో పాటు పళ్లూ ఊడిపోయి ముఖభాగానికి తీవ్రమైన గాయాలు అయ్యాయి. ప్రమాద తీవ్రతకు ఆయన రోడ్డు మీద పడిపోవడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన చంద్రయ్యను చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు సమాచారం.
ప్రమాదానికి కారణమైన ద్విచక్ర వాహనం నడిపిన వ్యక్తిని దేవులపల్లి నితిన్ (21) తండ్రి తిరుపతి, గ్రామం మేదరమెట్ల, మండలం మొగుళ్లపల్లి, జిల్లా భూపాలపల్లి గా పోలీసులు గుర్తించారు. నిందితుడు ద్విచక్ర వాహనాన్ని నెంబర్ ప్లేట్ లేకుండా, నిర్లక్ష్యంగా, అతివేగంగా నడపడం వల్లే ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పోలీసులు తెలిపారు.
ఈ ఘటనపై ఫిర్యాదిదారుడు కొడారి శ్రీను ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి, నిందితుడిపై చట్టపరమైన చర్యలు చేపడుతున్నామని సీఐ ఎం. రామకృష్ణ గౌడ్ వెల్లడించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.
అదేవిధంగా రోడ్డు ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ నిబంధనల ప్రకారం వాహనాలు నడపాలని పోలీసులు సూచించారు.

# 40 మంది ప్రాణాలు కాపాడి కన్నుమూసిన ఆర్టీసీ డ్రైవర్ జనార్ధన్






**భారతీయ వెలుగు, అందోలు (జనవరి 17)**
సంగారెడ్డి జిల్లా పల్వట్ల గ్రామ శివారు పరిధిలో శుక్రవారం హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ జనార్ధన్‌కు అకస్మాత్తుగా ఛాతీలో తీవ్రమైన నొప్పి రావడంతో అప్రమత్తమై బస్సును రోడ్డు పక్కకు చాకచక్యంగా నిలిపివేశారు. ఈ చర్యతో బస్సులో ప్రయాణిస్తున్న దాదాపు 40 మంది ప్రయాణికుల ప్రాణాలు కాపాడబడ్డాయి.
ఘటనను గమనించిన ప్రయాణికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా, వట్పల్లి 108 సిబ్బంది సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స అందించి జనార్ధన్‌ను జోగిపేట ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్య చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించగా, చికిత్స పొందుతూ సాయంత్రం జనార్ధన్ కన్నుమూశారు.
తన ప్రాణాలు ప్రమాదంలో ఉన్నా ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇచ్చి వృత్తి ధర్మాన్ని చాటుకున్న జనార్ధన్‌ను గ్రామ ప్రజలు కన్నీటి పర్యంతమయ్యేలా నివాళులు అర్పించారు. ఇలాంటి బాధ్యతాయుత డ్రైవర్లు ఆర్టీసీలో ఉండటం ప్రయాణికుల అదృష్టమని పలువురు కొనియాడారు.
ఆకస్మిక మృతితో డ్రైవఅబశ్రీశ్రీఅబశ్రీశ్రీఅబశ్రీశ్రీర్ సొంత గ్రామం బ్రాహ్మణపల్లి లో విషాదఛాయలు అలుముకున్నాయి. జనార్ధన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# వేములవాడ మున్సిపల్ చైర్మన్ బీసీ జనరల్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మున్సిపల్ చైర్మన్ బిసి జనరల్ గా కేటాయిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. అదేవిధంగా 28 వార్డులకు సంబంధించి రిజర్వేషన్లు ఖరారు చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగర్వాల్ ఉత్తర్వులు జారీ చేశారు.




ఎస్టీ జనరల్ వార్డ్

12వ వార్డు ఎస్టి జనరల్

ఎస్సీ జనరల్ స్థానాలు

17వ వార్డు ఎస్సీ జనరల్
20వ వార్డు ఎస్సీ జనరల్

**ఎస్సీ మహిళా జనరల్ స్థానాలు**

3వ వార్డు ఎస్సీ మహిళ
13వ వార్డు ఎస్సీ మహిళ

**అన్ రిజర్వ్ (జనరల్ స్థానాలు)**

4వ వార్డు జనరల్
6వ వార్డు జనరల్
7వ వార్డు జనరల్
14వ వార్డు జనరల్
18వ వార్డు జనరల్
25 వ వార్డు జనరల్

**అన్ రిజర్వ్ (జనరల్ మహిళ స్థానాలు)**

2వ వార్డ్ జనరల్ మహిళ
5వ వార్డు జనరల్ మహిళ
9వ వార్డు జనరల్ మహిళ
10వ వార్డు జనరల్ మహిళ
19వ వార్డు జనరల్ మహిళ
22వ వార్డు జనరల్ మహిళ
26వ వార్డు జనరల్ మహిళ
28వ వార్డు జనరల్ మహిళ

**బీసీ జనరల్ స్థానాలు**

8వ వార్డు బీసీ జనరల్
15వ వార్డు బీసీ జనరల్
16వ వార్డు బీసీ జనరల్
21 వ వార్డు బీసీ జనరల్
24 వ వార్డు బీసీ జనరల్

**బీసీ జనరల్ మహిళా స్థానాలు**

1వ వార్డు బీసీ మహిళ
11వ వార్డు బీసీ మహిళ
23వ వార్డు బీసీ మహిళ
27వ వార్డు బీసీ మహిళ

# ఆ ఒక్కటి అడక్కు...






**భారతీయ వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి (చాపల సత్యం):**
అనుకున్నదొక్కటి అయ్యింది.. ఒకటి బోల్తా కొట్టిందిరో..బుల్ బుల్ పిట్ట..
గత ఎన్నో రోజులుగా ఎందరో ఆశావాహులు ఎదురు చూస్తున్నా మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లను మాత్రం శనివారం ఎట్టకేలకు అధికారులు విడుదల చేశారు. ఆశించిన స్థాయిలో రిజర్వేషన్లు రాకపోవడంతో ఆశావాహులు తలలకు చేతులు పెట్టుకునే పరిస్థితి ఏర్పడిందని చెప్పక తప్పదు. ఎన్నో రోజులుగా తమ తమ వార్డులో వార్డు ప్రజలతో మమేకమౌతూ అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ పోటీలో నిలబడే ఆశావాహులు వచ్చారు. ప్రస్తుతం ఈ రిజర్వేషన్లు వారి అంచనాలను తారుమారు చేశాయి. దీంతో చివరకు ఆయా వార్డు కౌన్సిలర్ గా పోటీ చేయాలనుకున్న వారి ఆశలు ఆవిరి అయిపోయాయి. అయినప్పటికీ కొందరు నేతలుఅయినప్పటికీ కొందరు పోటిదారులు మాత్రం రిజర్వేషన్లు అనుకూలంగా వచ్చిన వార్డులపై దృష్టిసరిస్తున్నారు. కాకపోతే ఆయా వార్డుల్లో కొత్త వ్యక్తులను ఓటరు గుర్తిస్తారా లేదా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇది ఇలా ఉండగా..
సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీల వార్డుల్లో పోటీలో ఉండాలని అనుకున్న వారికి సంతృప్తిగా మరికొందరికి అసంతృప్తిగా రిజర్వేషన్ల ప్రక్రియ విడుదల కావడం ఇక్కడ ఆసక్తికరంగా మారంది. అందోలు-జోగిపేట మున్సిపాలిటీలో ప్రస్తుతం ఎన్నికల జోరు వేడెక్కిందివేడెక్కింది. గెలుపు గుర్రాల కోసం అన్వేషిస్తున్న అందోల్ అందోల్ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ కు, అలాగే మాజీ మంత్రి బాబు మోహన్ కు ఏ గుర్రానికి ఏ వార్డును కేటాయించాలని తెలియని పరిస్థితి నెలకొంది. 20 గుర్రాల కోసం కష్టపడుతున్న తీరు ఎవరికి అంతుచిక్కని తీరు.

# హుజురాబాద్‌లో యువజన కాంగ్రెస్ రివ్యూ మీటింగ్ ఘనంగా నిర్వహణ

**-- కష్టపడండౌ అవకాశాలు వాటంతట అవే వస్తాయి : వొడితల ప్రణవ్**
**-- పట్టణంలో కోలాహలంగా యువజన కాంగ్రెస్ రివ్యూ మీటింగ్**







**భారతీయ వెలుగు ప్రతినిధి హుజురాబాద్ :జనవరి 17**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం అన్ని వర్గాలకు సముచిత అవకాశాలు కల్పిస్తున్నామని, ముఖ్యంగా యువతకు యువజన కాంగ్రెస్ ద్వారా రాజకీయంగా ఎదగడానికి విస్తృత అవకాశాలు లభిస్తున్నాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన యువజన కాంగ్రెస్ నాయకులు నేడు మంచి పదవుల్లో ఉన్నారని, అదే విధంగా హుజురాబాద్‌లో కూడా పార్టీకి అంకితభావంతో కష్టపడితే పదవులు, అవకాశాలు సహజంగానే వస్తాయని ఆయన స్పష్టం చేశారు.
శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ హాల్‌లో హుజురాబాద్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లూరి రాహుల్ అధ్యక్షతన నిర్వహించిన యువజన కాంగ్రెస్ రివ్యూ మీటింగ్‌కు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివచరణ్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశం పట్టణంలో కోలాహలంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.
ఈ సందర్భంగా నాయకులకు యువజన కాంగ్రెస్ శ్రేణులు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోని రాజీవ్ గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పార్టీ సిద్ధాంతాలు, విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.
రివ్యూ మీటింగ్‌లో మాట్లాడిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివచరణ్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువత ముందుండాలని సూచించారు. రానున్న రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇంచార్జి రోషిణి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు థామస్, జిల్లా ఇంచార్జి జవహర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్‌తో పాటు ఐదు మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## జిల్లాలో పురపాలక ఎన్నికల హీట్

జిల్లాలోని ఐదు పురపాలక సంఘాల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. పురపాలక ఎన్నికలకు త్వరలో షడ్యూల్ వెలువడనుండడంతో పాటు, రిజర్వేషన్లు కూడా కొలిక్కి వచ్చాయి. దీంతో పట్టణాల్లో సందడిమొదలయ్యింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల పురపాలక సంఘాల్లో సామాజిక వర్గాల వారీగా వార్డుల సంఖ్య కోటాను ప్రకటించింది. దీంతో ఆశావాహులు ఏ వార్డులు ఏ కేటగిరికి రిజర్వు కావచ్చు అంటూ అంచనాలు వేస్తున్నారు. దీంతో పట్టణాల్లో సర్వత్రా వార్డుల రిజర్వేషన్లపై చర్చకొనసాగుతుంది. 2011 జనాభా ఆధారంగా ఎస్సీ, ఎస్టీ, సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీ రిజర్వేషన్లను నిర్ణయించనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. పురపాలక సంఘం అధికారులు కూడా వార్డుల రిజర్వేషన్ల ఖరారుకు కసరత్తులు చేసి సంబంధిత వివరాలను జిల్లా కలెక్టర్‌కు అందించినట్లు సమాచారం. సమావేశాలు.. సంప్రదింపులు వార్డు కౌన్సిలర్లు, ఛైర్మన్లు/ఛైర్‌పర్సన్‌ల రిజర్వేషన్లు ఖరారు కానప్పటికీ ఇప్పటికే ప్రధాన పార్టీల నాయకులు ఆశావాహుల నుంచి పేర్లను తీసుకోవడంతో పాటు గెలుపు గుర్రాలు ఎవరనే అంశాలపై దృష్టి సారించారు. కాంగ్రెస్, భారాస, భాజపా, సీపీఐ, సీపీఎం పార్టీలు పుర ఎన్నికలకు సై అంటూ అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాయి. అధికార పార్టీ పురపాలక సంఘాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఇటీవల మహబూబాబాద్, డోర్నకల్‌లో పర్యటించి అభివృద్ధి పనులకు శిలాఫలకాలను ఆవిష్కరించి పట్టణంలోని కార్యకర్తలతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశంచేశారు. గత నెలలో బిఆర్స్ నేత కేటీఆర్ సర్పంచుల సన్మాన కార్యక్రమానికి హాజరై పురపాలికల్లో కూడా భారాస విజయం సాధించేందుకు సమష్టి కృషి చేయాలంటూ ముఖ్యనేతలకు సూచించి ఉత్సాహాన్ని నింపారు. భాజపా నాయకులు సైతం జిల్లా, పురపాలక సంఘాలవారీగా సమావేశాలను నిర్వహిస్తున్నారు. సీపీఐ, సీపీఎం పార్టీలు కూడా పోటీకి మేము సై అంటూ వార్డుల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించారు.

# కనగర్తి గ్రామ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులు కేటాయించాలి

**-- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు వినతి పత్రం**
**-- అన్ని పార్టీల నాయకుల ఐక్య ప్రతినిధి బృందం విజ్ఞప్తి**



**భారతీయ వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట :జనవరి 17**
ఇల్లందకుంట మండల కేంద్రానికి చెందిన కనగర్తి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామానికి చెందిన అన్ని పార్టీల నాయకులు కలిసి కరీంనగర్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా కనగర్తి గ్రామంలో ప్రజలకు అత్యవసరంగా అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కేంద్ర స్థాయి నుంచి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ నాయకులు మంత్రి కి వినతి పత్రాన్ని సమర్పించారు. గ్రామంలో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, విద్యుత్ వసతులు, ఆరోగ్య సౌకర్యాలు, గ్రామ పంచాయతీ భవనాలు, కమ్యూనిటీ హాల్, శ్మశాన వాటిక, అంతర్గత రోడ్ల అభివృద్ధి వంటి కీలక అంశాలను ఈ ప్రతినిధి బృందం మంత్రి దృష్టికి తీసుకువెళ్లింది.
అదేవిధంగా గ్రామ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కేంద్ర ప్రభుత్వ పథకాలు కనగర్తి గ్రామానికి మంజూరు చేయాలని, మహిళలు, రైతులు, పేద కుటుంబాలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని నాయకులు కోరారు. గ్రామ అభివృద్ధి జరిగితేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, అందుకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారు వివరించారు.
వినతి పత్రాన్ని స్వీకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించారు. కనగర్తి గ్రామ అభివృద్ధికి అవసరమైన మేరకు కేంద్ర ప్రభుత్వ సహకారం అందించే దిశగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి సంబంధిత శాఖల ద్వారా నిధులు మంజూరు చేసే ప్రయత్నం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కనగర్తి గ్రామానికి చెందిన అన్ని పార్టీల నాయకులు మట్ట పవన్ రెడ్డి, మట్ట గోపాల్ రెడ్డి, రాజిరెడ్డి, రామిడి రాజుతో పాటు ఇతర గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామాభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా ఐక్యతతో ముందుకు సాగుతామని, అవసరమైతే మరిన్ని దశల్లో ప్రజాప్రతినిధులను కలిసి తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రయత్నిస్తామని నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/26/A0320
ఆదివారం జనవరి 18, 2026

# బాల్య వివాహాలు నిరోధించటంలో సర్పంచ్ లు కీలక పాత్ర పోషించాలి

### జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

**భారతీయ వెలుగు న్యూస్ జనవరి 17**




మహబూబాబాద్ జిల్లా లో
బాల్య వివాహాలని నిరోధించటంలో గ్రామ ప్రథమ పౌరుడైన సర్పంచ్ కీలక పాత్ర పోషించి బాలల భవిష్యత్తుకు బాటలు వేయాలని మహబూబాబాద్ జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. "బాల్ వివాహ్ ముక్త్ భారతు 100 రోజుల ప్రచారంలో భాగంగా న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మహబూబాబాద్ సర్పంచ్ లకు అవగాహన కార్యక్రమం శనివారం ఉదయం జిల్లా కోర్టులో నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ బాలలు మంచి వాతావరణంలో ఎదిగినప్పుడు మాత్రమే పటిష్ట భారతం నిర్మితమవుతుందని, అటువంటి బాల్యాన్ని బాల్యవివాహాల పేరుతో పాడు చేయవద్దని అన్నారు. ప్రతి గ్రామంలో బాలల సమగ్ర అభివృద్ధికి గాను సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయవలసి ఉంటుందని ఆయన అన్నారు. గ్రామంలో ఎక్కడైనా బాల్య వివాహం తలపెట్టినట్లు సమాచారం అందినట్లయితే వారితో ఘర్షణ పడకుండా బాల్యవివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వారికి వివరించి నచ్చ చెప్పాలని న్యాయమూర్తి సర్పంచ్ లకు సూచించారు. మనిషి పుట్టుకనుంచి మరణించేదాకా వివిధ చట్టాలకు లోబడి జీవనం సాగిస్తాడని కాబట్టి చట్టాల పట్ల అందరికీ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శాలిని షాకెల్లి మాట్లాడుతూ గ్రామ పెద్దగా వ్యవహరించే సర్పంచ్ లు లోక్ అదాలత్ ప్రయోజనాల పట్ల అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ఏదైనా గ్రామ సమస్య మొదటిగా సర్పంచ్ వద్దకే వస్తుంది కాబట్టి అటువంటి సమస్య గ్రామస్థాయిలో పరిష్కారమైనట్లయితే దానిని ప్రీ లిటిగేషన్ విధానంలో న్యాయసేవాధికార సంస్థ ద్వారా లోక్ అదాలత్ అవార్డును పొందినట్లయితే దానికి చట్టబద్ధత ఉంటుందన్నారు. ఉదాహరణకు తల్లిదండ్రులను పిల్లలు పోషించని సందర్భంలో వారితో మాట్లాడి గ్రామ సర్పంచ్ వివాదాన్ని పరిష్కరించినట్లయితే అటువంటి కేసుని న్యాయ సేవా సంస్థ ద్వారా లోక్ అదాలత్ అవార్డు పొందినట్లయితే భవిష్యత్తులో ఆ ఒప్పందం కుమారులు ఉల్లంఘిస్తే కోర్టు ద్వారా అమలు చేయించవచ్చు అన్నారు. కేసుల పరిష్కారంలో మధ్యవర్తిత్వ ప్రాముఖ్యతను ఆమె సర్పంచ్ లకు వివరించారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బాల్యవివాహలపై రూపొందించిన లఘు చిత్రాన్ని జిల్లా న్యాయమూర్తి ఆవిష్కరించి ప్రదర్శించారు. కేసుల పరిష్కారంలో మధ్యవర్తిత్వ ప్రాధాన్యతను వివరిస్తూ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన లఘు చిత్రాన్ని కూడా ప్రదర్శించారు కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు.

# ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన బకాయిల గూర్చి డిపో మేనేజర్ కు వినతి పత్రం





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ జనవరి 17**

మహబూబాబాద్ ఆర్టీసీ డిపో లో టీజీఎస్ఆర్టిసి విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర సారథ్య కమిటీ ఆదేశానుసారం విశ్రాంతి ఉద్యోగుల బకాయిల చెల్లింపుకొరకై అన్ని బస్ డిపోల వద్ద సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేసుకొని విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన బకాయిల గూర్చి విజ్ఞాపన పత్రం డిపో మేనేజర్ కు మరియు సెక్యూరిటీ విజిలెన్స్ కు ఇచ్చు కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ డిపో లో ఆర్ పి ఎస్ 2017 ఏరియర్స్, గ్రాజిటీ, లీవ్ ఎన్కాష్మెంట్, డిఫరెన్స్ డబ్బులు వెంటనే ఇవ్వాలని, పిఎఫ్ పెన్షన్ విషయంలోనీ ఇబ్బందులను తొలగించాలని కోరుచూ డిపో సెక్యూరిటీ విజిలెన్స్ కు మరియు డిపో మేనేజర్ కి విజ్ఞాపన పత్రం సమర్పించడం జరిగింది.
ఇంటి కార్యక్రమంలో రీజియన్ ప్రతినిధులు గూడెల్లి బిక్షపతి ముత్తయ్య, డిపో అధ్యక్షులు ఎం సుధాకర్, డిపో కార్యదర్శి బి రవీందర్ రెడ్డి ట్రెజరర్ ఎండి రంజాన్, హరి కుమార్, సాదిక్ , బొమ్మిశెట్టి వెంకన్న, గురుమూర్తి,కె ఎన్. రావు,టి. ఎస్ . రావు, సాంబయ్య, బ్రహ్మయ్య, అజీమ్, జగన్, ఉపేంద్ర చారి, శ్రీనివాస్ రెడ్డి, రాధాకృష్ణ, సింగ రెడ్డి, వెంకటేశ్వర్లు, సురేంద్ర చారి, పుల్లారెడ్డి, కనకయ్య, జీ., రాజమల్లు,డి ఎస్ నారాయణ పిచ్చయ్య.ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

# నా భారత్ - నా ఓటు,

### మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 17, 2026:**



ఈ నెల 25వ తేదీన 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లాలో ఓటరు దినోత్సవ వేడుకలను అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవంలో "నా భారత్ - నా ఓటు" అనే నినాదంతో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. ఓటరు దినోత్సవ సంబంధిత పోస్టర్లు, బ్యానర్లు, ప్రసార మాధ్యమాలు, ప్రచార కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటరు దినోత్సవ నినాదాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్లను ఓటు వేసేలా ప్రోత్సహిస్తూ వారిని స్ఫూర్తిదాయంగా చూపించడం జరుగుతుందని, బ్యాంకులు, పోస్టాఫీసులు, రైల్వే, పంచాయతీరాజ్ ఇతర శాఖల సమన్వయంతో, కార్పొరేట్ సంస్థలు, సొసైటీల ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాసం, వెబినార్, సెమినార్ల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా ఓటు ఆవశ్యకతను వివరించడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా నమోదు కాబడిన ఓటర్లను గుర్తించి వారికి ఓటరు గుర్తింపు కార్డులను అందించడం జరుగుతుందని, ప్రాంతీయ భాషలో ఈ.వి.ఎం., వి.వి. ప్యాట్, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు, హెల్ప్ లైన్ యాప్, ఓటు విలువ తదితర అంశాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో వీడియోలు రూపొందించి ప్రదర్శించడం జరుగుతుందని, దినపత్రికలు, ఛానళ్ళు, హోర్డింగుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, ఓటరు ప్రతిజ్ఞ వాట్సాప్ గ్రూపుల ద్వారా అందరికీ చేరే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న జాతీయ ఓటరు దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అందరు కలిసి రావాలని అన్నారు.

# ప్రత్యేక పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన వార్డు ఇంచార్జీ

**కోరుట్ల నియోజకవర్గం**

**భారతీయ వెలుగు న్యూస్ జనవరి 17 :**



మెట్ పల్లి పట్టణంలోని 15వ వార్డులో జరిగిన ప్రత్యేక పారిశుద్ధ్య పనులను శనివారం వార్డు బీజేపీ ఇంచార్జీ అరిగెల రాకేష్ పర్యవేక్షించారు. గత కొన్ని రోజులుగా 15వ వార్డులో పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరగడం లేదని గుర్తించిన వార్డు బీజేపీ ఇంచార్జీ అరిగెల రాకేష్ సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది వచ్చి ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులను చేపట్టారు. మురికి కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించారు. వార్డులో పలు కాలనీల్లో రోడ్డుపై పడి ఉన్న బండరాళ్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. కాగా పారిశుద్ధ్య పనుల నిర్వహణకు సహకరించి సమస్య పరిష్కారానికి కృషిచేసిన వార్డు బీజేపీ ఇంచార్జీ అరిగెల రాకేష్, మున్సిపల్ సిబ్బందికి వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నాగుల రంజిత్, కురుమశెట్టి జనార్దన్, దడివె నితిన్, ప్రజలు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో బద్రి హరీష్,,

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి17:**



జైపూర్ మండలంలోని బెజ్జాల గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త బద్రి హరీష్ , తోట మనోజ్ ఇద్దరు కలిసి స్వచ్ఛందంగా తొమ్మిదవ సారి మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో బ్లడ్ డొనేషన్ చేయడం జరిగింది, సామాజిక కార్యకర్త బద్రి హరీష్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం చాలా గొప్పదని, ప్రమాదాలలో గాయపడిన వారు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి రక్తం అవసరం అవుతుందని దానిని దృష్టిలో పెట్టుకొని రక్తదానం చేస్తున్నట్టు, ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు వచ్చి సమాజానికి తమ వంతుగా సహకారం అందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, సాయికిరణ్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు

# కొత్తపేట గంగంపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీ లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

**భారతీయ వెలుగు న్యూస్ జనవరి 17**



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గంధంపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీలో ఎఫ్ వై సి సి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా పూర్ణయ్య గ్రౌండ్ లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది.
రెండు రోజులపాటు ఉత్కంఠగా సాగిన ఆటలలో గెలుపొందిన వారు మొదటి బహుమతి: ఎఫ్ వై సి సి టీమ్ గంధంపల్లి ,రెండోవబహుమతి: సింగారం టీమ్ ,మూడోవ బహుమతి: రావికుంట నామాలపాడు టీమ్. ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేయడం జరిగినది ఎఫ్ వై సి సి కమిటీ వారు మాట్లాడుతూ ఉమ్మడి గ్రామపంచాయతీ క్రీడాకారులు అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు, యువత పెడదారి పట్టకుండా క్రీడలు నిర్వహించామని అన్నారు. గంజాయి వద్దు క్రీడలు ముద్దు అని యువత క్రీడలలో పాల్గొని ఉత్సాహంగా ఉండాలని అన్నారు వచ్చిన క్రీడాకారులందరూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రోత్సహించినందుకుగాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు మా వెన్నంటి ఉంటూ మమ్మలను నడిపిస్తున్నటువంటి దాతలు:మొదటి బహుమతి: తాత గణేష్ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు 5016 రూపాయలు.
రెండవ బహుమతి: తమ్మిశెట్టి శ్రీనివాస్ 3000 రూపాయలు. మూడవ బహుమతి: బోడ లాలు జ్ఞాపకార్ధంగా వారి కుమారుడు వెంకన్న 1000 రూపాయలు.షీల్డ్స్ దాత:దొండేటి శ్రీకాంత్ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ నెంబర్ భూక్య సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ క్రీడలు పండగ సందర్భంగా ఏర్పాటు చేయడం చాలా సంతోషం అని ఎఫ్ వై సి సి కమిటీ వారికి నావంతు ఆర్థిక సహాయాన్ని క్రీడాకారులకు అందించానూ మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా: బానోత్ శ్రీను సింగారం టిఆర్ఎస్ నాయకులు, గూగులోత్ మోహన్ టీచర్, వర్స దీపప్రకాష్ నామాలపాడు సర్పంచ్,బానోత్ లింగన్న 13వార్డు నెంబర్, ముత్తంశెట్టి యాకయ్య 2వార్డు నెంబర్,కొల్లిపాక రవి,వడ్లమూడి లక్ష్మణ్, క్రీడాకారులు క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.....

# అర్వపల్లి మండల కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం.....






### ప్రధానోపాధ్యాయురాలు జిహెచ్ఎం గీత మరియు కేజీబీవీ ఎస్ఓ కల్పన మృతి....

### మరో నలుగురికి తీవ్ర గాయాలు

**జనవరి 17 భారతీయ వెలుగు న్యూస్ తుంగతుర్తి**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం అర్వపల్లి మండల పరిధిలో సంక్రాంతి పండగ సెలవులు ముగియడంతో పాఠశాలలు ప్రారంభించుటకు ఐదుగురు ప్రధానోపాధ్యాయుల బృందం నల్గొండ జిల్లా కేంద్రం నుండి తుంగతుర్తి మండలానికి కారులో వస్తుండగా
శనివారం ఉదయం 8 గంటల సమయాన అర్వపల్లి మండల కేంద్రంలో 365 బి ప్రధాన రహదారిపై కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గుంతలో పడిపోవడంతో ఘోర ప్రమాదం జరిగింది రావులపల్లి జిహెచ్ఎం ప్రధానోపాధ్యాయురాలు గీత మరియు తుంగతుర్తి కేజీబీవీ ఎస్ఓ కల్పన మృతి చెందారు మరో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయని తెలిసింది. అందరు కూడా తుంగతుర్తి మండలశీ లో వివిధ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు క్షతగాత్రులను సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# సింగరాయ జాతరకు ఏర్పాట్లు పూర్తి

### దర్శనానికి వెళ్తున్నట్లు వెల్లడి మంత్రి పొన్నం ప్రభాకర్

**భారతీయ వెలుగు న్యూస్ కోహెడ జనవరి 17 :**



సింగరాయ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ శాసనసభ నియోజకవర్గం కోహెడ మండలంలో గల సింగరాయకొండపై గల సింగరాయ ప్రతాపరుద్ర లక్ష్మనరసింహస్వామి జాతర ఈనెల 18వ తేదీన ఆదివారం నాడు వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని ఆయన వెల్లడించారు. ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు తాను సహితం వెళ్లి ప్రతాపరుద్ర సింగరాయ స్వామిని దర్శించుకోనున్నట్లు వెల్లడించారు. ప్రకృతి ప్రసాదించిన అందమైన కొండల మధ్య కొలువై భక్తుల కొంగుబంగారంగా పిలవబడే లక్ష్మ నరసింహ స్వామిని ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి మెదక్, హైదరాబాద్ జిల్లాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు, మహారాష్ట్ర నుండి లక్షలాదిగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు సౌకర్యం, భక్తులు స్వామివారిని ప్రశాంత వాతావరణంలో స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూలైన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని అన్నారు. తూర్పు నుండి పడమరకు ప్రవహించే నదులలో మాఘమాస స్నానాలు చేయడం వల్ల కలిగే ఆధ్యాత్మిక ప్రయోజనాలతో పాటు అడవులు, కొండల నుండి ప్రవహించే మోయతుమ్మెద వాగులో ఔషధ గుణాలు గల నీటిలో స్నానం చేయడం మరియు ఆ నీటితో పండగ సందర్భంగా వండే ప్రత్యేకమైన శాఖాహార వంటకం చిక్కుడుకాయ, టమాట, వంకాయ కూరను భుజించడం వలన ఆరోగ్యకరమైన అనేక ప్రయోజనాలు కలుగుతాయని ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మంత్రివర్యులు తెలిపారు.

# కారాగారాలు పరివర్తనాలయాలుగా ఉండాలి

### జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

**భారతీయ వెలుగు న్యూస్ జనవరి 17**



మహబూబాబాద్ జిల్లాలో
ఒకసారి నేరారోపణ ఎదుర్కొంటూ జైలుకు వచ్చినవారు మళ్లీ అటువంటి నేరాలకు పాల్పడవద్దని సత్ప్రవర్తనతో బుద్ధిగా జీవించాలని జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు శనివారం సాయంత్రం న్యాయమూర్తి మహబూబాబాద్ సబ్ జైలుని త్రైమాసిక తనిఖీలలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విచారణ ముద్దాయిలతో మాట్లాడుతూ సామాజిక ఆర్థిక మరియు ఇతర కారణాలతోనైనా న్యాయవాదిని పెట్టుకునే స్తోమత లేని వారికి న్యాయసేవాధికార సంస్థ నుండి ఉచిత న్యాయ సహాయం అందుతుందన్నారు. నేరారోపణ ఎదుర్కొంటూ జైలులో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ స్పృహ అనే పథకాన్ని తీసుకువచ్చిందని వివరించారు. ఈ పథకం ప్రకారం విచారణ ముద్దాయిల కుటుంబ సభ్యులకి ఏదైనా న్యాయపరమైన సహాయం అవసరమైనట్లయితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందుతుందన్నారు. కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. రాజ్ కృష్ణ, పారా లీగల్ వాలంటీర్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థినికి ఆర్థిక సహాయం

### గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షలు గుగులోతు కిషన్ నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,**
**భారతీయ వెలుగు న్యూస్ జనవరి 17,**



మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్, అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థినీ కళ్యాణి కడు పేదరికంలో ఇబ్బంది పడుతుండగా ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యం అందచేశారు.శనివారం అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్య నేర్పించిన ప్రధానోపాధ్యాయలు గూగులోతు కిషన్ నాయక్ ఆర్థిక సాయం చేయడం జరిగింది.

Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131